ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి




# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY


అక్రిడేషన్ లు కలవు
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

శుక్రవారం 20 ఫిబ్రవరి 2026 | సంపుటి: 27 సంచిక: 289 | Friday 20 February 2026 | Vol.No 27 Issue No .289 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA | www.visionandhra.in

## ప్రజల తెలంగాణ లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణ

- సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, ప్రతి పౌరుడికి న్యాయం
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంపై సిఎం, మంత్రులకు అభినందన
- తెలంగాణ కాంగ్రెస్ నేతల సమావేశంపై ఎక్స్ వేదికగా ఖర్గే వెల్లడి
- కాంగ్రెస్ అగ్రనేతలతో రెండుగంటలపాటు సిఎం, మంత్రుల భేటీ
- మేడారం జాతర నిర్వహించినందుకు మంత్రి సీతక్కకు ప్రత్యేక అభినందనలు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి19: సమానత్వంతో కూడిన తెలంగాణ నిర్మాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, 'ప్రజల తెలంగాణ' లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణను రూపొందించినట్లు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, ప్రతి పౌరుడికి న్యాయం అందించడం తమ ప్రధాన సంకల్పమని ఆయన వెల్లడించారు. ఢిల్లీలోని మల్లికార్జున ఖర్గే నివాసంలో తెలంగాణ కాంగ్రెస్‌కు సంబంధించిన కీలక సమీక్ష సమావేశం జరిగింది. పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ కూడా పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు పలువురు మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, దామోదర రాజనర్సింహా, అడ్లూరి లక్ష్మణ్, అజహరుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండా సురేఖ, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ మిగతా2లో..

## డిజిటల్ రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు

- కొత్త ఆవిష్కరణలు ఆర్థిక వ్యవస్థ వృద్ధికి తోడ్పాటు
- ఇండియా ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో టెక్ దిగ్గజాల వెల్లడి
- విశాఖ మీదుగా ఐఐటి ఖరగ్‌పూర్‌కు వెళ్లేవాడిని
- అదే విశాకలో ఇప్పుడు గూగుల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం
- ఎఐ సదస్సులో గూగుల్ సిఇవో సుందర్ పిచాయ్



న్యూఢిల్లీ,ఫిబ్రవరి19 : డిజిటల్ రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు సాధిస్తోందని, ఏఐ కేంద్రంగా మారుతోందని పలుదేశాల ప్రతినిధులు ప్రశంసించారు. ప్రపంచంలోనే అతిపెద్ద కృత్రిమ మేధ సదస్సుకు భారత్ వేదికైంది. దిల్లీలోని భారత మండపంలో జరుగుతోన్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్'లో 118 దేశాలు పాల్గొన్నాయి. గురువారం జరిగిన సదస్సు అధికారిక ప్రారంభ కార్యక్రమంలో పలువురు దేశాధినేతలు, టెక్ దిగ్గజాలు పాల్గొని కీలక ప్రసంగం చేశారు. కొత్త ఆవిష్కరణలు ఆర్థిక వ్యవస్థను వృద్ధి మిగతా2లో..

## మన ఆలోచనలకు అందనంతగా ఎఐ

- మానవ అభివృద్ధిలో ఎఐది కీలక భూమిక
- భారత్‌లో ఎఐ పురోభివృద్ధి చరిత్రగా నిలుస్తుంది
- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు లో ప్రధాని మోడీ



న్యూఢిల్లీ,ఫిబ్రవరి19 : ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యం మన ఆలోచనలకు అందనంత దూరంలో ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఏఐ వినియోగం చట్టబద్ధంగా, పునఃసమీక్షించేలా ఉండాలని చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు' లో గురువారం ప్రధాని ప్రసంగించారు. మానవ అభివృద్ధిలో ఏఐ కీలక భూమిక పోషిస్తోందని ప్రధాని తెలిపారు. మేకిన్ ఇండియా, భారత మిగతా2లో..

## ఉచిత పథకాలపై మరోమారు సుప్రీం సీరియస్

- ప్రజల సొమ్మును దుబారా చేయడంపై ఆగ్రహం
- పేదలకు విద్య తదితర కనీస అవసరాలు కల్పించాల్సిందే
- చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం వ్యాఖ్యలు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 19 : దేశంలో రాజకీయ పార్టీలు అందిస్తున్న ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు మరోసారి తీవ్రస్థాయిలో స్పందించింది. తమిళనాడు విద్యుత్ పంపిణీ సంస్థకు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ మిగతా2లో..

## 26 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు

- తొలిరోజు వర్నర్ ప్రసంగంతో ప్రారంభం
- 28న బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి



హైదరాబాద్,ఫిబ్రవరి 19 : తెలంగాణ అసెంబ్లీ బ్జడెట్ సమావేశాల తేదీ ఖరారైంది. ఈనెల 26 నుంచి శాసనసభ సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి రోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించనున్నారు. మరుసటి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగనుంది. ఫిబ్రవరి 28న అసెంబ్లీలో 2026-27 ఆర్థిక మిగతా2లో..

## కృత్రిమ మేధ ఆవిష్కరణలకు వేదికగా తెలంగాణ

- ఏఐ యూనివర్సిటీ, ఏఐ హబ్‌ల ఏర్పాటుకు బడ్జెట్ కేటాయింపులు
- ఇంపాక్ట్ సమ్మిట్ రౌండ్ టేబుల్ సమావేశంలో శ్రీధర్ బాబు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి19 :కృత్రిమ మేధకు సంబంధించిన నూతన ఆవిష్కరణల వేదికగా నిలుస్తున్న తెలంగాణా రాష్ట్రం అమెరికా పెట్టుబడిదారులకు అనేక అవకాశాలను కల్పిస్తోందని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ప్రతిష్టాత్మక 'ఇండియా ఏఐ మిగతా2లో..

## వచ్చే మేలో పార్టీని ప్రకటిస్తా

- ప్రధాన ప్రతిపక్షంగా ఎదుగుతాం
- అధికారంలోకి రావడం ఖాయం
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



హైదరాబాద్,ఫిబ్రవరి 19 : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన కొత్త రాజకీయ పార్టీ ప్రకటనకు ముహూర్తం ఖరారు చేశారు. మే నెల మొదటి వారంలో మంచి రోజు చూసుకుని పార్టీని అధికారికంగా ప్రకటిస్తామని ఆమె వెల్లడించారు. పార్టీ పేరులో 'తెలంగాణ' అనే మిగతా2లో..

## ఆరు గ్యారెంటీలు సహా హామీలపై స్పష్టత ఇవ్వాలి

- ఇచ్చిన హామీ మేరకు కేటాయింపులు చేపట్టాలి
- ఈ బడ్జెట్‌లో కేటాయింపులతో నిజాయితీ చాటాలి
- సిఎం రేవంత్‌కు కెటిఆర్ లేఖ

బడ్జెట్లో నిధులు కేటాయించాలని కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగలేఖ రాశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి దాదాపు సగం కాలం పూర్తవుతున్నా ,ఇప్పటికీ హామీల్లో 95 శాతం పెండింగ్‌లోనే మిగతా2లో..

హైదరాబాద్,ఫిబ్రవరి19 : ఆరు గ్యారెంటీల పేర్లు చెప్పి అధికారంలోకి వచ్చి వాటి అమలను పక్కన పెట్టారని, ఇప్పటి వరకు ప్రవేశపెట్టిన రెండు బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఆరు గ్యారెంటీలో హామీ ఇచ్చిన మహిళలు, వృద్ధులు, విద్యార్థి, యువత, రైతన్నల కోసం భారీగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. డిక్లరేషన్ల పేరుతో హామీలు ఇచ్చిన మేరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఈ



## ఉప్పాడతీర ప్రాంత అభివృద్ధి లక్ష్యం

- అన్నిశాఖల సమన్వయంతో ప్రణాళికలు
- ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



అమరావతి,ఫిబ్రవరి19 :ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకార సోదరుల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా సమగ్ర ప్రణాళికను రూపొందించినట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో ఈ ప్రణాళికలకు రూపొందించినట్లు చెప్పారు. 'గతేడాది అక్టోబర్ 9వ తేదీన కాకినాడ కలెక్టరేట్‌లో మిగతా2లో..

## అప్పుల లెక్కలోనూ బాబు అసత్యాల ప్రచారం

- నా హయాంలో రాష్ట్ర అప్పు రూ.7లక్షల 21 వేల 918 కోట్లు
- రూ.9లక్షల 74 వేల కోట్లు అని చంద్రబాబు తప్పడు ప్రచారం
- వైకాపా అధినేత, మాజీ సిఎం జగన్ మండిపాటు



అమరావతి,ఫిబ్రవరి19 : అప్పుల లెక్కల్లో కూడా చంద్రబాబు అబద్దాలు ప్రచారం చేస్తున్నారని వైకాపా అధినేత, మాజీ సిఎం జగన్ మండిపడ్డారు. 2014 కల్లా అప్పులు రూ.లక్షా 47 వేల 717 కోట్లని.. బాబు దిగిపోయే నాటికి రూ.3లక్షల 90 వేల 247 కోట్ల అప్పులు చేశారని మాజీ సీఎం జగన్ అన్నారు. తాము దిగిపోయే నాటికి రాష్ట్ర అప్పు రూ.7లక్షల 21 వేల 918 కోట్లని.. కానీ.. రూ.9లక్షల 74 వేల కోట్లు అని చంద్రబాబు తప్పుడు ప్రచారం చేస్తున్నారని వెల్లడించారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉంటూ ఇలా తప్పుడు ప్రచారాలు చేయవచ్చా అని ప్రశ్నించారు. తాజాగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ సీఎం జగన్ మాట్లాడుతూ.. 50 ఏళ్లకే పెన్షన్ అని మరొక హామీ ఇచ్చారని.. రాష్ట్రంలో 50 నుంచి 59 ఏళ్ల లోపు ఎస్సీ, మిగతా2లో..

## అధికవడ్డీ రుణాలపై వడ్డీ తగ్గింపు

- టా 2వేల కోట్లు ఆదా అయ్యేలా చర్యలు
- మైనింగ్ శాఖలో 33 శాతం ఆదాయం మెరుగు
- ఎక్సైజ్ శాఖలో 24 శాతం ఆదాయం పెరుగుదల
- ఒక్క ఓటుతో ఎన్నో అభివృద్ధి, సంక్షేమాలను చేపట్టాం
- వైసీపీ నెవర్ ఎగైన్.. కూటమి వన్స్ ఎగైన్'
- జగన్ రాష్ట్రానికి అతి ప్రమాదకరమని ప్రచారం జరగాలి
- అసెంబ్లీలో బడ్జెట్ సమాధానంలో మంత్రి పయ్యావుల కేశవ్



అమరావతి,ఫిబ్రవరి19 : అధిక వడ్డీలతో తెచ్చిన రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించేలా సంప్రదింపులు జరుపుతున్నామని ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. సుమారు రూ.2 వేల కోట్ల మేర వడ్డీలు తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఏడాదికి రూ.2 వేల కోట్లు ఆదా అయితే.. చాలా పథకాలు సమర్థవంతంగా అమలు చేయవచ్చన్నారు. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే మైనింగ్ శాఖలో 33 శాతం, ఎక్సైజ్ శాఖలో 24 శాతం ఆదాయం పెరిగిందని వివరించారు. గత ప్రభుత్వంలో గనులు, ఎక్సైజ్ ఆదాయం తాడేపల్లి ప్యాలెస్‌కు వెళ్లిందని వైసీపీపై పయ్యావుల విమర్శలు గుప్పించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌పై జరిగిన చర్చలో భాగంగా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో సమాధానం ఇచ్చారు. ప్రభుత్వ పథకాలను వివరిస్తూనే.. వైసీపీ గత పాలనపై మంత్రి మండిపడ్డారు. 'వైసీపీ నెవర్ ఎగైన్.. కూటమి వన్స్ ఎగైన్' అంటూ పయ్యావుల వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి వైసీపీ హానికరం అనే స్టాట్యూటరీ వార్నింగ్ నిరంతరం ఇస్తూనే ఉండాలని స్పష్టం చేశారు. ఇజ్రాయిల్ దేశస్థుల తరహాలో ప్రజలు కూడా మన రాష్ట్రం అనే భావనను పెంపొందించుకోవాలని సూచించారు. కూటమి జరిపిన భూ కేటాయింపుల వల్ల కలిగిన లాభాలను.. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిపిన భూ కేటాయింపుల వల్ల కలిగిన నష్టాలను మంత్రి సభలో ఏకరువు పెట్టారు. సీఎం చంద్రబాబు హయాంలో భూములు కేటాయిస్తే... కియా, హెచ్‌సీఎల్, అశోక్ లేలాండ్, హీరో కంపెనీ, మిగతా2లో..

# ప్రజల తెలంగాణ లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణ

సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రోగ్రెస్ రిపోర్ట్, పార్టీ ప్రస్తుత పరిస్థితులు, ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలు, భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై సమగ్రంగా చర్చ జరిగింది.సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అభినందించారు. ముఖ్యంగా తెలంగాణ మున్సిపల్ ,స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన ఘనవిజయం నేపథ్యంలో ఈ సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకున్నామని, ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ కచ్చితంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను మల్లికార్జున ఖర్గే తన అధికారిక ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించిందని, రాష్ట్ర నాయకులు, మంత్రులతో కలిసి సమగ్ర సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా తదుపరి కార్యాచరణపై చర్చించామని, సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, అందరికీ న్యాయం అనే లక్ష్యాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రతి పౌరుడి ఆకాంక్షలను సాకారం చేస్తూ సమగ్ర తెలంగాణ నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. సుమారు 2 గంటలపాటు భేటీ కొనసాగింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. సీఎం, మంత్రులు, నాయకులతో సమగ్ర సమీక్ష నిర్వహించాం. సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, అందరికీ న్యాయం చేయడంతో పాటు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నాం. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం అని ఖర్గే పేర్కొన్నారు. ఈ సమావేశంలో మేడారం జాతరను ఘనంగా నిర్వహించినందుకు మంత్రి సీతక్కను కాంగ్రెస్ అగ్రనేతలు అభినందించారు. ఆదివాసీల అతిపెద్ద జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతరపై సుమారు పది నిమిషాల పాటు చర్చ జరిగింది. సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ.. మేడారం జాతర చరిత్ర, ప్రాశస్త్యం గురించి మంత్రి సీతక్కను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమ్మక్క-సారలమ్మల పోరాట గాథను ఖర్గే, రాహుల్ ఆసక్తిగా విన్నారు. సమ్మక్క ? సారలమ్మల చరిత్రను దేశవ్యాప్తంగా చాటేందుకు సినిమా తీయాలని రాహుల్ గాంధీ సూచించారు. పార్టీ సమావేశంలో మంత్రి సీతక్క, రాహుల్ గాంధీ మధ్య సరదా సంభాషణ జరిగింది. మేడారం జాతరకు ఆహ్వానిస్తే తాము తప్పకుండా హాజరయ్యేవారమని రాహుల్ గాంధీ అన్నారు. 'ఆహ్వానిస్తే తాను కూడా తల్లుల దర్శనానికి వచ్చే వాడిని' అని మల్లికార్జున్ ఖర్గే తెలిపారు. అయితే సమయాభావం వల్ల వ్యక్తిగతంగా ఆహ్వానించలేకపోయినట్లు మంత్రి సీతక్క వివరించారు. వచ్చే జాతరకు తప్పకుండా అధికారిక ఆహ్వానం అందిస్తామని సీతక్క అన్నారు. 'ఆహ్వానం అందితే తప్పకుండా వస్తాము' అని రాహుల్ గాంధీ, ఖర్గే హామీ ఇచ్చారు.

# ఉచిత పథకాలపై మరోమారు సుప్రీం సీరియస్

ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశ మయ్యాయి. ఉచిత పథకాల వల్ల దేశ ఆర్థికాభివృద్ధి కుంటుపడుతుందని కోర్టు హెచ్చరించింది. తమిళనాడులో ఉచిత విద్యుత్ సరఫరా, ఆర్థిక స్థితిగతులపై విచారణ చేపట్టిన కోర్టు, విద్యుత్ పంపిణీ సంస్థకు నిధులు ఎక్కడి నుండి వస్తున్నాయో వివరించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. దీనిపై పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని కోరింది. పేదలకు విద్య, కనీస అవసరాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని కోర్టు అంగీకరించింది. అయితే, పెద్ద పెద్ద భూస్వాములకు కూడా ఉచిత విద్యుత్ అందించడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. 'సౌకర్యం కావాలనుకున్నప్పుడు డబ్బులు చెల్లించాలి కదా! పెద్ద భూస్వాములు ఉచితం అని అనవసరంగా లైట్లు, మెషీన్లు వాడుతున్నారు' అని జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. ఎన్నికలకు ముందే ఉచిత పథకాలను ప్రకటించే సంస్కృతిపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాజకీయ పార్టీలు, సామాజికవేత్తలు తమ సిద్ధాంతాలను పునరాలోచించుకోవాల్సిన అవసరం ఉందని హితవు పలికింది. ప్రభుత్వం ఇచ్చే ఉచితాల వెనుక ఉన్నది ప్రజల కష్టార్జితమైన పన్నుల సొమ్ము అని కోర్టు గుర్తు చేసింది. రాష్ట్రాలు అప్పుల్లో ఉన్నప్పటికీ ఉచిత పథకాలు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించింది. రాష్ట్రాలు వసూలు చేసే ఆదాయంలో కనీసం 25 శాతాన్ని రాష్ట్ర అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు ఎందుకు ఉపయోగించకూడదని ధర్మాసనం సూటిగా ప్రశ్నించింది. అంతేకాదు, 'ఉచితాలు ఎన్నాళ్లు కొనసాగుతాయి?' అన్న సుప్రీంకోర్టు ప్రశ్న ఇప్పుడు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సవాలుగా మారింది. సంక్షేమం పేరుతో ఆర్థిక క్రమశిక్షణను విస్మరిస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు తప్పవని అత్యున్నత న్యాయస్థానం పరోక్షంగా హెచ్చరించింది.

# 26 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు

సంవత్సరానికి గాను బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. సారి సభను 10 నుంచి 15 రోజులపాటు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ రూపకల్పనపై సర్కార్ కసరత్తు ముమ్మరం చేసింది. ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో శాఖల వారీగా ప్రీ బ్జడెట్ సమావేశాలను పూర్తి చేశారు. అన్ని శాఖల మంత్రులు, అధికారులతో మంత్రి భట్టి విక్రమార్క సమీక్షలు నిర్వహించారు. ఈసారి బ్జడెట్‌లో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది. రైతు సంక్షేమం, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి వంటి ఆరు గ్యారంటీల అమలుకు భారీగా నిధులు కేటాయించే అవకాశం ఉంది. కొత్త సంక్షేమ పథకాలు, నీటిపారుదల, మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధి వంటి అంశాలపైనా ప్రభుత్వం దృష్టి సారించనుంది. ఈసారి అసెంబ్లీ సమావేశాల్లో పెన్షన్ల విషయంలో కీలక నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. ఇక, ఈనెల 23న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరుగనుంది. ఈ కేబినెట్‌లో బ్జడెట్ సమావేశాలపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# వచ్చే మేలో పార్టీని ప్రకటిస్తా

పదం తప్పనిసరిగా ఉంటుందని కవిత స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఎక్కడి నుంచైనా పోటీ చేయవచ్చని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తన మొదటి ఛాయిస్ సిద్దిపేట అని, రెండో ఛాయిస్ బోధన్ అని పేర్కొన్నారు. భవిష్యత్తులో తెలంగాణలో బీజేపీ ఉండదని, ప్రధాన ప్రతిపక్షంగా తామే అవుతామని కవిత ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి తామే వస్తామని, ప్రజల సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలతో పాటు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా పోటీ చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ దారిలోనే వెళ్తోందని, కొత్త తరహా రాజకీయం చేయడం లేదని విమర్శించారు. తన పార్టీ వ్యక్తుల మీద కాకుండా వ్యవస్థల మీద నడవాలన్నారు. ప్రాంతీయ పార్టీలు లీడర్ సెంట్రిక్‌గా ఉంటాయని.. కానీ వ్యవస్థ నిర్మాణం జరగాలని,సైద్ధాంతిక పునాది ఉండాలని అన్నారు. మహిళలను అవమానించవద్దన్నారు కవిత. వైఎస్ షర్మిలా రెడ్డి నేడు ఏపీలో ఒక జాతీయ పార్టీకి అధ్యక్షురాలిగా ఉన్నారని.. కానీ, షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టడం ప్రజలకు నచ్చలేదని తెలిపారు. చిరంజీవి పార్టీ పెట్టి మూసివేయలేదా అని ప్రశ్నించారు. 'నా లైన్‌లో నేను వెళ్తున్నా.. నా ప్రయత్నం నాది' అని అన్నారు. తెలంగాణ వాదమే తమ పార్టీ మొదటి లైన్ అని తేల్చిచెప్పారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు కింది స్థాయి నుంచి వచ్చినవారు కేంద్ర మంత్రులు అయ్యారని చెప్పుకొచ్చారు. కొత్త తరానికి తాను పెట్టబోయే పార్టీలో అవకాశాలు ఉంటాయని కవిత పేర్కొన్నారు.

# డిజిటల్ రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు

పథంలో నడిపిస్తాయి. ఏఐ నిర్మాణం అందరికీ చాలా ఉపయోగంగా ఉంటుంది. భారత్‌ను సందర్శించిన ప్రతిసారీ మార్పుల వేగం చూసి ఆశ్చర్యపోతున్నా. విద్యార్థిగా ఉన్నప్పుడు ఐఐటీ ఖరగ్‌పూర్‌కు విశాఖ మీదుగా వెళ్లేవాడిని. అదే విశాఖ తీరంలో ఇప్పుడు గూగుల్ ఫుల్ స్టాక్ ఏఐ హబ్ ఏర్పాటవుతోంది' అని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ తెలిపారు. డిజిటల్ రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు సాధిస్తోంది. గతంలో భారత్‌లో బ్యాంకు ఖాతా తెరవాలంటే సమస్యగా ఉండేది. ప్రస్తుతం ఎలాంటి పత్రాలు లేకుండానే బ్యాంకు ఖాతా తెరవగలుగుతున్నారు. ఫోన్‌లోనే బ్యాంకు ఖాతా తెరిచే సౌలభ్యం వచ్చింది. 140 కోట్ల మంది ప్రజలకు భారత్ డిజిటల్ ఐడెంటిటీ తీసుకొచ్చింది. ఆవిష్కరణల పథంలో అందరూ కలిసి ముందుకు సాగాలి. ప్రతినెలా 20 బిలియన్ల డిజిటల్ లావాదేవీలు జరుగుతున్నాయి. 500 మిలియన్ల మందికి డిజిటల్ హెల్త్ ఐడీలు ఇచ్చారని ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ ప్రశంసించారు. ఏఐ కృత్రిమమైనది కాదు.. వాస్తవమైనదని టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్ వ్యాఖ్యానించారు. ఏఐ సదస్సులో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నట్లు వెల్లడించారు. డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్యక్రమాలకు భారత్ సాక్షిగా నిలుస్తోంది. 140 కోట్ల మంది ప్రజలతో అతిపెద్ద డిజిటల్ ఐడెంటిటీ వ్యవస్థ కలిగిఉంది. ప్రపంచంలో జరిగే వాటిలో భారత్ నుంచే సగం డిజిటల్ లావాదేవీలు ఉన్నాయి. భారత్‌ను ఏఐ కేంద్రంగా ప్రధాని తీర్చిదిద్దుతున్నారు. సెమీకాన్ ఇండియా, ఇండియా ఏఐ మిషన్‌లో భాగంగా సాంకేతికత అభివృద్ధి జరుగుతోంది. ఏఐ నైపుణ్య శిక్షణలో భారత్ పురోభివృద్ధి సాధిస్తోందన్నారు. గత దశాబ్దకాలంగా ఏఐ వేగంగా ముందుకెళ్తోంది. అతి త్వరలోనే మనుషులు చేసే అత్యంత క్లిష్టమైన పనులను ఏఐ మోడళ్లు సులువుగా పూర్తి చేసే రోజులు రానున్నాయి. ఏఐతో అవకాశాలతో పాటు సవాళ్లూ ఉన్నాయి. ఆ సవాళ్లను పరిష్కరించడంలో భారత్ కీలక పాత్ర పోషించనుందని ఆంథ్రోపిక్ సీఈఓ డారియో అమోడెయ్ పేర్కొన్నారు.

# మన ఆలోచనలకు అందనంతగా ఎఐ

ఆవిష్కరణ సామర్థ్యాన్ని ఈ సదస్సు చాటుతోందని పేర్కొన్నారు. ప్రపంచంలో ఆరోవంతు జనాభా భారత్‌లోనే ఉందని, కొత్త సాంకేతికతను అందిపుచ్చుకుంటోందని చెప్పారు. కృత్రిమ మేథను ఉపయోగించుకోవడంలో దేశ యువత ఆసక్తి కనబరుస్తోందని తెలిపారు. భారత్‌లో ఏఐ పురోభివృద్ధి ఒక చరిత్రగా నిలుస్తుందన్నారు. కృత్రిమ మేథకు పరివర్తన శక్తి ఉందని ప్రధాని చెప్పారు. దాన్ని దుర్వినియోగం చేస్తే విధ్వంసానికి దారితీస్తుందని, అదే సద్వినియోగం చేసుకుంటే పరిష్కారాలు చూపుతుందని అన్నారు. మనుషులు, సాంకేతికత కలిసి అభివృద్ధి పయనం సాగించే శకంలో మనం ఉన్నామని తెలిపారు. భవిష్యత్తులో ఏఐ ఏం చేయగలదో కాదు.. ప్రస్తుతం కృత్రిమ మేథను ఉపయోగించి మనం ఏం చేయగలమనేదే అసలు ప్రశ్న అని అన్నారు. ప్రజా సంక్షేమం, శ్రేయస్సే ఏఐకి మన బెంచ్‌మార్క్‌లు అని, మానవ కేంద్రీకృత ఏఐ నిర్మాణం మన లక్ష్యం అవ్వాలని ప్రధాని అన్నారు. కృత్రిమ మేథ మనలను శాసించకూడదని, మనమే ఏఐని శాసించాలని మోదీ చెప్పారు. కృత్రిమ మేథ వినియోగంలో 'మానవ్ విజన్' ఉండాలని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ విజన్ అర్థం, ఫ్రేమ్‌వర్క్ అని ఆయన వివరించారు.

# కృత్రిమ మేధ ఆవిష్కరణలకు వేదికగా తెలంగాణ

ఇంపాక్ట్ సమిట్-2026' లో భాగంగా దేశ రాజధానిలో అమెరికా- ఇండియా వాణిజ్య మండలి ప్రతినిధులతో జరిగిన రౌండ్ టేబుల్ సదస్సులో ఆయన కీలకోపన్యాసం చేసారు.ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అత్యున్నత టెక్నాలిజి ఎకోసిస్టం రాష్ట్రంలో నూతన అవకాశాలను సృష్టించిందని శ్రీధర్ బాబు తెలిపారు. అమెరికా టెక్ దిగ్గజాలతో పబ్లిక్ ప్రేవేట్ భాగస్వామ్యాన్ని ఇప్పటికే తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని చెప్పారు. ముందు చూపుతో కూడిన స్థిరమైన విధానాలు ఏఐ పరిశోధనలకు ఆలంబనగా మారాయని శ్రీధర్ బాబు వివరించారు. ప్రజా సేవలపై రియల్ టైం పర్యవేక్షణతో కృత్రిమ మేథ వినియోగాన్ని పెంచిన విషయాన్ని ఆయన వెల్లడించారు. ఆరోగ్యం, వ్యవసాయం, విద్య, పట్టణాభివృద్ధి వంటి రంగాలపై దృష్టి సారించిన ఇన్నోవేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణను ఌఎ రంగంలో అగ్రగామిగా నిలబెట్టింది.కృత్రమ మేథ ఆవిష్కరణలకు ప్రపంచంలోనే ఒక ముఖ్య కేంద్రంగా నిలబడేలా తెలంగాణాను తీర్చుదిద్దు తున్నామని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రధర్ బాబు వెల్లడించారు. వేగంగా దూసుకుపోతున్న టెక్నాలజి ప్రపంచంతో పోటీ పడాలన్నదే తమ సంకల్పం అని ఆయన అన్నారు. ఏఐ యూనివర్సిటీ, ఏఐ హబ్ ల ఏర్పాటు, ప్రతిభావంతులతో కూడిన స్కిల్ ఫోర్స్ ను అందుబాటులోకి తెచ్చేందుకు త్వరలో ప్రవేశ పెట్టనున్న రాష్ట్ర బడ్జెట్ లో అత్యంత ప్రాధాన్యతనిస్తాం అని వెల్లడించారు.

# అధికవడ్డీ రుణాలపై వడ్డీ తగ్గింపు

టీసీఎస్, కాగ్నిజెంట్, గూగుల్ ఏఐ డేటా సెంటర్ వంటి సంస్థలు వచ్చాయని తెలిపారు. వైసీపీ హయాంలో ఇచ్చిన భూముల్లో ఒక్క కంపెనీ కూడా రాలేదని గుర్తుచేశారు. లేపాక్షి నాలెడ్జ్ హబ్, వ్యాన్ పిక్, బ్రాహ్మణి స్టీల్స్‌కు భూములిచ్చినా.. ఒక్క ఎంఎస్ఎంఈ కూడా రాలేదని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు. రాయలసీమ హార్టికల్చర్ హబ్ అంశంపై సభలో పయ్యావుల ఆసక్తికర కామెంట్లు చేశారు. సీఎం చంద్రబాబు తీసుకున్న చొరవతో పరిశ్రమల్లోనే కాదు.. పొలాల్లో కూడా పెట్టుబడులు పెడుతున్నారని తెలిపారు. ఢిల్లీ నుంచి వచ్చి కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని పొలాలను కొంటున్నారని, దానిమ్మ పండిస్తున్నారని వెల్లడించారు. చంద్రబాబు చొరవతో రాయలసీమ ఉత్పత్తులకు అరకు తరహాలో అంతర్జాతీయ బ్రాండింగ్ రాబోతోందం టూ సంతోషం వ్యక్తం చేశారు. అలాగే, రాయలసీమ ప్రాజెక్టులకు మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన ద్రోహాన్ని మంత్రి పయ్యావుల వివరించారు. 102 రాయలసీమ ప్రాజెక్టులను ఒక్క సంతకంతో రద్దు చేశారని జగన్‌పై ÷ర్ అయ్యారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మించడం లేదని నాడు కేంద్రానికి అప్పటి ఇరిగేషన్ స్పెషల్ సీఎస్‌గా ఉన్న ఆదిత్యనాథ్ దాస్ స్పష్టం చేశారంటూ డాక్యుమెంట్లను మంత్రి పయ్యావుల కేశవ్ సభలో ప్రవేశపెట్టారు. తన బడ్జెట్ రిప్లైలో 'ఒక్క ఓటు.. వంద లాభాలు' అంటూ కూటమి ప్రభుత్వం చేసిన పనులను మంత్రి పయ్యావుల ప్రస్తావించారు. అమరావతికి రూ.12 వేల కోట్లు, పోలవరానికి రూ.15 వేల కోట్లు, విశాఖ స్టీల్ ప్లాంట్ పునరద్ధరణకు రూ.11 వేల కోట్లు,విశాఖకు గూగుల్ డేటా సెంటర్, విశాఖకు రైల్వే జోన్,పూర్వోదయ స్కీం,రాయలసీమ హార్టికల్చర్ హబ్,అమరావతికి క్వాంటమ్ వ్యాలీ,విద్యుత్ ఛార్జీల తగ్గింపు, వేలాది కోట్ల నేషనల్ హైవే ప్రాజెక్టులు, రైల్వే లైన్లు ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ఎ÷-లాంట్,ఒక్క ఓటు టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థలు, కేవలం మూడు రోజుల్లో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులకు 610 ఎంఓయూలు, ఆడబిడ్డలకు భద్రత, రాయలసీమకు హంద్రీ - నీవా కాల్వల ద్వారా కృష్ణా జలాలు,అమరావతికి రాజధానిగా చట్టబద్ధత,రాజముద్రతో పట్టాదార్ పాస్ పుస్తకాలు.. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు, టీచర్ రిక్రూట్‌మెంట్, పోలీస్ కానిస్టేబుళ్ల నియామకం లక్షల కోట్ల సంక్షేమం,20 లక్షల ఉద్యోగాల కల్పనకు రోడ్ మ్యాప్, లక్షల కోట్ల అభివృద్ధి,పోర్టులు, ఎయిర్ పోర్టులు,ఇంటింటికి తాగు నీటి కనెక్షన్లు,గుంతల్లేని రోడ్లు వంటివన్నీ చేయగలిగామని వివరించారు. పయ్యావుల సమాధానం ఇస్తుండగా అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు.

# ఆరు గ్యారెంటీలు సహ హామీలపై స్పష్టత ఇవ్వాలి

ఉన్నాయని ఆరోపించారు. ఈ సారైన బ్జడెట్ లో కేటాయింపులు చేయాలని లేనిపక్షంలో తెలంగాణ సమాజం ఇంకా ఓపికపట్టే ప్రసక్తే లేదని గుర్తుచేశారు. ఆయా వర్గాలకు రెండు సంవత్సరాలుగా ఎగ్గొట్టిన హామీలను, కాంగ్రెస్ ఇస్తామని చెప్పిన నిధుల బకాయిలకు ఈ బడ్జెట్లో కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత తీసుకువస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం దాని నిలబెట్టుకోవాలన్నారు. ఈసారి కూడా హామీల అమలకు నిధులు కేటాయించకుంటే ప్రజల తరఫున ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొస్తామని , మోసకారి కాంగ్రెస్‌ను ప్రజలపక్షాన నిలదీస్తామని హెచ్చరించారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెడుతున్న ఈ తరుణంలో 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మీరిచ్చిన హామీల గురించి తెలంగాణ ప్రజల పక్షాన గుర్తుచేసేందుకే ఈ లేఖ రాస్తున్నానని వెల్లడించారు. తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారెంటీలు, 420 హామీల పేరిట మభ్యపెట్టి రెండేళ్లు గడిచినా ఇప్పటికీ అమలుకు నోచుకోని నేపథ్యంలో, కనీసం ఈ సారి బ్జడెట్ లోనైనా అవసరమైన నిధులు కేటాయించాలని కోరుతూ నాలుగు కోట్ల ప్రజల పక్షాన మిమ్మల్ని కోరుతున్నానని అన్నారు. వృద్ధులు, వితంతువులకు అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్‌ను నాలుగు వేలకు పెంచడానికి ఎన్ని నిధులు కావాలో లెక్కగట్టి ప్రతి పైసాను ఈ సారి బడ్జెట్‌లో కేటాయించాల్సిన బాధ్యత మీపై ఉంది. అలాగే రాష్ట్ర జనాభాలో సగభాగంగా ఉన్న ప్రతి ఒక్క మహిళకు మహాలక్ష్మి కింద నెలకు రూ. 2500లు అందజేస్తామని హామీ ఇచ్చి 25 నెలలు గడిచినా ఇప్పటికీ ఒక్క లబ్దిదారుకు ఒక్క పైసా దక్కలేదు. అందుకే ఈసారి బ్జడెట్ కేటాయింపుల్లో ఈ గ్యారెంటీ అమలుకు అడుగులు పడకపోతే ఆడబిడ్డలు ఊరుకునే ప్రసక్తే లేదనే విషయాన్ని గుర్తుచేస్తున్నాను. అలాగే కేసీఆర్ గారి హయాంలో తెలంగాణను పంజాబ్ నే తలదన్నేలా, దేశానికే ధాన్యాగారంగా తీర్చిదిద్దిన రైతులకు అందిన రైతుబంధును 15 వేలకు పెంచుతామని మాటిచ్చి మోసం చేసినందుకు ముందు క్షమాపణలు చెప్పి, ఆ మొత్తాన్ని బ్జడెట్ లో కేటాయించాలని అన్నదాతల పక్షాన కోరుతున్నాను. అలాగే ఇప్పటికే మూడుసార్లు పెండింగ్‌లో పెట్టిన రైతుబంధు పాత బకాయిలను కూడా చెల్లించాలన్న రైతుల డిమాండ్‌ను మీ ముందు ఉంచుతున్నాను. అలాగే కౌలు రైతులకు, రైతు కూలీలకు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వారి ఖాతాల్లో నిధులు జమ చేయాలని కోరుతున్నాను. కేవలం రైతులు, మహిళలకే కాదు, నిరుద్యోగులకిచ్చిన ప్రతి హామీ కూడా రెండేళ్ల నుంచి పెండింగ్ లోనే ఉంది. తొలి ఏడాదే రెండులక్షల ఉద్యోగాల భర్తీతోపాటు, జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి వంటి హామీల అమలుకు కూడా బ్జడెట్ లో కేటాయింపులు చేయాలని తెలంగాణ యువతీ యువకుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. అలాగే ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డ ఆటో డ్రైవర్లకు ఇస్తానన్న ఆర్థిక సహాయం అందజేయడానికి 2026-2027 బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని కోరుతూ బీఆర్ఎస్ పక్షాన కోరుతున్నాను.ప్రజాపాలన పేరిట మరొక్కసారి ప్రజలను మభ్యపెట్టడానికి, నిట్టనిలువునా మోసగించడానికే సన్నాహాలు చేస్తున్నట్లు కనబడుతోంది. అలాగే పనికిరాని అంశాలను తెరపైకి తెచ్చి ప్రతిసారి అటెన్షన్ డైవర్ట్ చేయాలని మీరు చేస్తున్న కుట్రలు తెలంగాణ సమాజానికి అర్థమైపోయాయన్నారు. మొదటి క్యాబినెట్ లోనే 6 గ్యారంటీలకు చట్టబద్ధత తీసుకువస్తామని నాడు పీసీసీ అధ్యక్షుడిగా మీరు హామీ ఇచ్చిన విషయాన్ని మీరు మరిచిపోయినట్టు నటించినా, ప్రజలకు మాత్రం అన్నీ గుర్తున్నాయనే విషయాన్ని స్పష్టంచేస్తున్నాను.నాటి గ్యారంటీ కార్డులే ఇవాళ బాకీ కార్డులై మీ పాపాలను ప్రజాక్షేత్రంలో ప్రశ్నిస్తున్నాయి.. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కింద ఈ రెండేళ్లలో పెళ్లి చేసుకున్న ఆడిబిడ్డల తల్లులందరికీ తులం బంగారం బాకీ పడ్డారు. యువ వికాసం కింద రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు ఇవ్వనే లేదు. విద్యార్థినులకు స్కూటీలు రానేలేదు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా వేల కోట్లు బాకీ పేరుకుపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడే ప్రమాదం పొంచి ఉంది. ఇలా చెప్పుకుంటూ పోతే 42 పేజీల అభయహస్తం మేనిఫెస్టోలోని 420 హామీల్లో 5 శాతం కూడా అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను దగా చేసిన ఘనచరిత్ర కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న హామీని మాట మార్చి ఐదేళ్లలో భర్తీ చేస్తామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొనడం నిరుద్యోగ యువత గొంతుకోయడమే . అంతేకాదు నిరుద్యోగులకు ప్రతి నెలా రూ. 4 వేల నిరుద్యోగ భృతి చెల్లిస్తామన్న వాగ్దానాన్ని పూర్తిగా గంగలో కలిపి ఇప్పటివరకు నయా పైసా కూడా చెల్లించకుండా యువతను మోసగించారు. అభయహస్తంలో పొందుపరిచిన గ్యారెంటీలు, 420 హామీల అమలుకు ఎన్ని నిధులు అవసరమో ప్రకటించి బడ్జెట్‌లో ప్రతి పైసాకు లెక్క కట్టాలని తెలంగాణలోని సకల జనుల తరఫున డిమాండ్ చేస్తున్నాను. అని లేఖలో కేటీఆర్ పేర్కొన్నారు.

# అప్పుల లెక్కలోనూ బాబు అసత్యాల ప్రచారం

ఎస్టీ, బీసీ, మైనార్టీలు 20 లక్షల మంది ఉన్నారన్నారు.. ఈ మూడు బ్జడెట్లలో మూడు ప్రధాన హామీలకు అతీగతీ లేదన్నారు.. సూపర్ ఎ÷-లాప్ అయిన సినిమా చూపించి సూపర్ హిట్ అని ఎలా అంటారని ప్రశ్నించారు.. ప్రతీ నెల పబ్లిక్ మీటింగ్ పెట్టి ప్రతీ మీటింగ్‌కి 25 వేల పెన్షన్లు కట్ చేస్తున్నారు.. 2024 మార్చి నాటికి రాష్ట్రంలో పెన్షన్లు 66,34,372.. ఈనెల చంద్రబాబు ఇచ్చిన పెన్షన్లు 60, 96,108.. ఐదు లక్షలకు పైగా పెన్షన్లు కట్ చేశారు.. ఈనెల ఇచ్చిన మొత్తం 2,632 కోట్లు.. ఏడాదికి కావాల్సింది 31,584 కోట్లు.. ఈ ఏడాది బ్జడెట్ పెన్షన్ కోసం చేస్తున్న ఖర్చు 27, 719 కోట్లు.. ఈ డబ్బు మొత్తం 53, 50, 115 పెన్షన్లకు మాత్రమే సరిపోతుంది.. మరి మిగతావాళ్ళవి ఏం చేస్తారు.. దాదాపు ఏడు లక్షల పెన్షన్లకు కేటాయింపులు ఎలా చేస్తారు.. తల్లికి వందనం పేరిట మరో మోసం.. రాష్ట్రంలో జఆఎ÷ూఇ డేటా ప్రకారం మా హయాంలో బడికి పోయే పిల్లలు 87, 41,885 పిల్లలు.. ఒక్కొక్కరికీ 15 వేల చొప్పున ఇస్తే 13, 112 కోట్లు ఖర్చు అవుతుంది.. ఇప్పటివరకు ఇచ్చింది కేవలం 8,456 కోట్లు.. దాదాపు 20 లక్షల మంది పిల్లలకు ఎగగొట్టారు.. ఉచిత బస్సు పథకం ద్వారా రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడకు అయినా వెళ్లవచ్చు అని చెప్పారు.. ఏపీఎస్ఆర్టీసీలో 16 రకాల సర్వీసులు ఉంటే 5 సర్వీసులకు పరిమితం చేశారు.. ఉచిత గ్యాస్ అని మరో మోసం.. రాష్ట్రంలో మొత్తం గ్యాస్ కనెక్షన్స్ 1.59 కోట్లు.. ఒక్కొక్కరికి మూడు సిలిండర్లు ఇస్తామన్నారు.. ఏడాదికి మొత్తం నాలుగు వేల కోట్లు ఇవ్వాల్సి ఉండగా బ్జడెట్‌లో కేటాయించింది 2600 కోట్లు.. గ్యాస్‌లో కూడా బాకీ పెట్టారు.. వ్యవసాయ రంగానికి అన్నదాత సుఖీభవ అన్నారు.. మా హయాంలో చెప్పిన దాని కన్నా పెంచి ఇచ్చాం.. కేంద్రం ఇచ్చేది కాకుండా మేము 20 వేలు ఇస్తామని చెప్పారు.. 10,717 కోట్లు ఏడాదికి రైతులకు అన్నదాత సుఖీభవ పథకానికి ఇవ్వాలి.. మొత్తం రెండేళ్లకు ఒక్కొక్కరికీ 40 వేలు ఇవ్వాల్సి ఉండగా కేవలం 10 వేలు ఇచ్చారు.. చాలా మందికి పథకం ఎగరగొట్టారు.. వ్యవసాయ మంత్రి 6300 కోట్లు ఇచ్చామని అబద్దాలు చెప్తున్నారు.. 21 వేలు ఇవ్వాల్సి ఉంటే నాలుగు వేల కోట్లు ఇచ్చారు..

వరుసగా మూడవ బడ్జెట్ లో కూడా కౌలు రైతుకు సున్నా.. చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక 17 సార్లు విపత్తులు సంభవించాయి.. చంద్రబాబు పంటలకు క్రాప్ ఇన్సూరెన్స్ పథకం అందుబాటులో లేకపోవటంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు.. వైసీపీ హయంలో క్రమం తప్పకుండా ప్రీమియం చెల్లించడం వల్ల 54.55 లక్షల మంది రైతులకు జరిగిన మేలు 7802 కోట్లు.. గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.. ఏ పంటకు ధర లేకపోయినా ప్రభుత్వం చేసింది శూన్యం.. మా హయంలో 3000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి తెచ్చాం.. ప్రతీ పంటకు గిట్టుబాటు ధర నిర్ణయించాం..'అని మాజీ సీఎం జగన్ అన్నారు.

# ఉప్పాడతీర ప్రాంత అభివృద్ధి లక్ష్యం




మత్స్యకారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు అన్వేషించాం. తీర కాలుష్య నివారణ, కోత నివారణ, మత్స్య సంపద వృద్ధి, అధునాతన పద్ధతుల్లో వేట, మార్కెటింగ్ సదుపాయాలు, ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణ, ఇలా మత్స్యకారుల జీవితాలకు భద్రత, భరోసా కల్పించేందుకు అవసరమైన ప్రతి అంశాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ ప్రణాళికలో పొందుపర్చాం. గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపర్చడంతోపాటు వ్యవసాయ అభివృద్ధి, ప్రత్యామ్నాయ ఉపాధి కల్పన తదితర అంశాలను కూడా పరిగణలోకి తీసుకున్నాం అని ఆయన అన్నారు. వివిధ శాఖల ఉన్నతాధికారులు, మెరైన్ ఫిషరీస్ నిపుణులు, జిల్లా అధికారుల సహకారంతో రూపొందించిన ఈ ప్రణాళికను త్వరలో పిఠాపురం పర్యటనలో ప్రకటించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నిర్దిష్ట లక్ష్యంతో రూపొందించిన ప్రణాళిక - ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారుల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని పవన్ అన్నారు.

# సంపాదకీయం

## దూసుకు వస్తున్న ఎఐ..అప్రమత్తతే ముఖ్యం !

ఎఐ దుష్ఫలితాలను చర్చించడం ద్వారా యువత భవిష్యత్ గురించి ఇప్పుడు ప్రపంచం ఆలోచించాలి. ఎఐతో పెనుముప్పు తప్పదని ప్రఖ్యాత కంపెనీలు, నిపుణులు హెచ్చరిస్తున్న వేళ దీనిపై ప్రధానంగా చర్చించాలి. ఎందుకంటే నిరుద్యోగాన్ఇన ఇది పెంచి పోషించడం ఖాయమని అంటున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా–ఎ.ఐ ఇంపాక్ట్ సమ్మిట్–2026' సందర్భంగా ప్రధానంగా దుష్ఫలితాలను చర్చించాలి. ఉద్యోగావకాశాలు పోతాయని అంటున్నప్పుడు దాని ప్రభావంతో జరిగే నష్టాన్ని చర్చించి, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. ప్రాథమిక స్థాయి వ్యవస్థను పూర్తి స్థాయిలో స్వదేశీ పునాదిమీద ఏర్పాటు చేసుకోవడం భవిష్యత్తులో అన్ని విధాల మేలు చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. అయితే, ఎలాంటి ముప్పు ఏర్పడబోతుందో అన్నది ప్రధానంగా ఎఐ సమ్మిట్‌లో చర్చిస్తే మంచిది. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం ఆ దిశలో నిపుణులతో కమిటీ వేసి చర్చించి, ఉపద్రవానికి ముందే చర్యలకు పూనుకోవాలి. ఢిల్లీ వేదికగా అట్టహాసంగా నిర్వహిస్తున్న ఎఐ సదస్సులో ఈ మేరకు ప్రకటన రావాల్సి ఉంది. భారత్‌ను గ్లోబల్ సౌత్‌కు సాంకేతిక కేంద్రంగా నిలబెట్టాలన్న లక్ష్యంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు. అయితే, ఆ దిశలో తీసుకుంటున్న చర్యలేంటన్నది చర్చకు రావాలి. అంతర్జాతీయ స్థాయిలో నాయకత్వం వహించే సంగతి అలా ఉంచితే ప్రపంచ స్థాయికి సరితూగే లేదా దగ్గరగా ఉన్న పునాది స్థాయి వ్యవస్థ కూడా మన దగ్గర లేదు. ఈ రంగంలో ఇప్పటికే నాయకత్వం వహిస్తూ ప్రపంచానికి దిశా నిర్దేశర చేస్తున్న అమెరికా, చైనాలు పెద్ద ఎత్తున నైపుణ్యాలను, పరిశోధనలను విస్తృతం చేస్తుండగా, మనం ఏం చేయాలి, ఎలా చేయాలి అన్న దాని దగ్గరే ఉన్నాం. అనేకమంది మేధావులు మనచెంత ఉన్నారు. ఎఐ కి సంబంధించిన అనేక విషయాలను అంతర్జాతీయంగా గుర్తించిన నిపుణులు మనవాళ్లలో ఉన్నారు. ఫౌండేషన్ మోడల్ సంగతి అలా ఉంచితే, లార్జి మోడల్స్ ట్రైనింగ్‌కు అవసరమైన హైపర్ స్కేల్ డేటా సెంటర్లు కూడా అందుబాటులో లేవు. ఇవేవీ లేకుండా గ్లోబల్ లీడర్‌షిప్ గురించి, అప్పుడు వెల్లువెత్తే అవకాశాల గురించి మాట్లాడటం ఆకాశానికి నిచ్చెనలు వేయడమే అవుతుంది. సవాళ్లను గుర్తించి, అందుకు సమాధానాలను వెతుక్కునే సమయమిది. ఇంపాక్ట్ సమ్మిట్ కోసం నీతి ఆయోగ్ రూపొందించిన నివేదిక ప్రకారం ఎఐ రంగంలో మన దేశం పూర్తిస్థాయిలో సన్నద్ధం కావడానికి మరో పది నుండి ఇరవై ఏళ్లు పడుతుందని అంటున్నారు. 2047 నాటికి ఎఐ రంగంలో భారత్‌ను సూపర్ పవర్‌గా నిలపనున్నట్లు ప్రధాని నరేంద్రమోడీ చెప్పారు. 'కేవలం ఎఐ వినియోగదారునిగా కాకుండా ఎఐ సృష్టికర్తగా, ఎఐ విప్లవంలో భాగస్వామి దశ నుండి దానిని శాసించే స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దుతున్నాం' అని మోడీ అన్నారు. ఎఐ సదస్సులో ఇదే విషయం చెప్పారు. కొత్త సాంకేతికతను భారత్ ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటోంది. ప్రతిభావంతులకు స్వర్గధామంగా భారత్ ఉంది. ఏఐ కేంద్రంగా ఇండియా మారుతోంది. ఏఐ అనేది ఓ పరివర్తన శక్తి. దాన్ని దుర్వినియోగం చేస్తే విధ్వంసానికి దారితీస్తుంది. ఏఐ అనేది యువత, భారత్‌కు కొత్త విశ్వాసం, ఆస్తిగా ఉంది. తొలినాళ్లలో ఏఐపై అనేక సందేహాలు వచ్చాయి. కానీ ఇప్పుడు ఏఐని యువత ప్రయోజనకరంగా ఉపయోగిస్తోంది. వివిధ రంగాల సమస్యలకు ఏఐ పరిష్కారం చూపుతోందని మోదీ తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో శరవేగంగా మార్పులు చోటుచేసుకుంటున్న ప్రస్తుత తరుణంలో అప్పటికి పరిస్థితులు ఎలా ఉంటాయో, ఏ కొత్త సాంకేతికత ఉనికిలోకి వస్తుందో తెలియదు! మరోవైపు ప్రపంచంలో ఎఐ అభివృద్ధి విస్ఫోటనం చెందుతోంది. శక్తివంతమైన నమూనాలకు శిక్షణ ఇచ్చే కంప్యూటింగ్ శరవేగంగా పెరుగుతోంది. ప్రత్యేకమైన చిప్‌ల తయారీ కోసం పెద్దఎత్తున పోటీ జరుగుతోంది, భారీ టెక్ సంస్థలు ఎఐలోకి పెద్ద మొత్తాలను కుమ్మరిస్తున్నాయి. 2024 నుండి అమెరికా, చైనాలు ఈ రంగంపై దృష్టి సారించి భారీ మొత్తంలో ఖర్చు చేస్తున్నాయి. మన దేశంలో ఈ రంగ అభివృద్ధి కోసం ఇప్పుడిప్పుడే పరిశోధనలు మొదలయ్యాయి. మరోవైపు ఎఐ వద్ధి పేరుతో వ్యక్తిగత గోప్యతకు ముప్పు తలెత్తే ప్రమాదం ఉంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ప్రభావం పడనుంది. న్యాయవ్యవస్థలో కూడా ఎఐ వినియోగంపై జాగ్రత్త అవసరమని ఇటీవల సుప్రీంకోర్టు సూచించింది. ఆరోగ్య రంగంలోనూ ఇటువంటి ఆందోళనలే వ్యక్తమవుతున్నాయి. మీడియా, రాజకీయ రంగాల్లో డీప్‌ఫేక్‌ల భయాలు ఇప్పటికే ప్రారంభమైనాయి. పెద్ద టెక్ సంస్థల ఆధిపత్యం పెరిగితే డేటా, మౌలిక వసతులు వారి చేతుల్లోనే కేంద్రీకృతమయ్యే ప్రమాదం ఉంది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని బలమైన పారదర్శక చట్టాలు, డేటా రక్షణ, నైతిక నియంత్రణ, సమగ్ర శిక్షణ విధానాలను రూపొందించాల్సి ఉంది. దేశంలో ఉన్న యువశక్తిని సమర్ధవంతంగా వినియోగిం చుకోవడంతో పాటు, డేటా సెంటర్లు, ఫౌండేషన్ మోడల్స్, చిప్ తయారీ వంటి అంశాలపై దృష్టి సారించాలి. ఢిల్లీ ఎఐ సదస్సులో చోటుచేసుకున్న సాంకేతిక లోపాలతో పాటు, మేడ్ ఇన్ చైనా రోబోడాగ్‌ను తమ సొంత ఆవిష్కరణగా ప్రకటించుకుని నగుబాటైన గల్గోటియాస్ యూనివర్శిటీ నిర్వాకం అంతర్జాతీయ వేదికపై దేశ ప్రతిష్టను మసకబార్చాయి. భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చూడాలి. అన్నింటికి మించి నిరుద్యోగానికి సవాల్‌గా మారిన ఐఎని ఎలా అధిగమించాలన్న దానిపై ప్రయత్నాలు జరగాలి.

## ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య



వనపర్తి, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా, ఎలాంటి కాపీయింగ్, మాల్‌ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా ప్రశాంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య ఆదేశించారు. గురువారం ఐడి ఓసీలోని సమావేశం మందిరంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య ఇంటర్ పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరింటెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా, ఎలాంటి కాపీయింగ్, మాల్‌ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా ప్రశాంతంగా నిర్వహించాలని ఆదేశించారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులను తప్పనిసరిగా తనిఖీలు చేసి పరీక్ష హాల్లోకి అనుమతించాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్ లు పరీక్షల నిర్వహణలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్నారు. సెల్ ఫోన్ లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు ఎట్టి పరిస్థితిలో పరీక్ష కేంద్రంలోకి అనుమతి లేదని, ఎవరూ తీసుకురాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో సీ సీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు వాచ్ లు అనుమతించకపోవడం వలన ప్రతీ పరీక్ష హాలులో గోడ గడియారాలు అమర్చాలని తెలిపారు. పరీక్షలు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించనున్న నేపథ్యంలో పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు సకాలంలో చేరుకునేలా సూచనలు చేయాలని తెలిపారు. జిల్లాలో ఇంటర్ పరీక్షల కోసం 25 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 25 పరీక్షా కేంద్రాల ద్వారా 6,216 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 6,437 మంది రెండవ సంవత్సరం విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, 10 ప్రశ్న పత్రాల స్టోరేజ్ పాయింట్లు ఉంటాయని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో ఎటువంటి తప్పిదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. పరీక్షా కేంద్రాలలో అవసరమైన మంచినీరు, ఫాన్స్, టాయిలెట్స్ ఏర్పాట్లు మౌలిక సదుపాయాలు సరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి అంజయ్య, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కళాకారుడు పోరిక శ్యామల్ నాయక్ బర్త్ డే వేడుకల్లో పాల్గొన్న మంత్రి సీతక్క



ములుగు ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆనంద్ ఆర్ట్ క్రియేషన్స్ నిర్వహణలో భాగంగా ములుగు మున్సిపాలిటీ ఎదురుగా గత ఆదివారం 15 వ తేదీ న రాత్రి నిర్వహించిన 20వ వార్షిక మహాశివరాత్రి వేడుకలలో పోరిక శ్యామల్ నాయక్ తన మిత్ర బృందంచే ప్రదర్శించిన "శివపార్వతుల కళ్యాణం "అనే నాటక ప్రదర్శనలో శివునిగా శ్యామల నాయక్ పార్వతిగా బోసి వనమాల నటించిన తీరు పలువురిని ఆకర్షించింది. ఈ ప్రదర్శనలో భాగంగా అధిక సంఖ్యలో భక్త జనం హాజరవగా ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి సీతక్క పాల్గొని పోరిక శ్యామల్ నాయక్ 74 వ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి బర్తే వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ శ్యామల్ నాయక్ తన కళల ద్వారా ఎంతో మందిలో మార్పుకు నాంది వేశారని పాటలో జూనియర్ ఘంట సాలగా, నటనలో సీనియర్ ఎన్టీఆర్ లా ఏ పాత్ర పోషించినా అందులో పాదరసం లా ఇమిడిపోయే స్వభావం కలదన్నారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో వార్డెన్ గా కొనసాగి మా ఆదివాసి విద్యార్థిని, విద్యార్థులకు సేవలందించారనీ , మరిన్ని సేవలు సమాజానికి అవసరమని వారు ఇలాగే నిండు నూరేళ్లు చల్లగా వర్ధిల్లాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు కొత్తగట్టు ఆనంద్, రాణా ప్రతాప్, డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, ములుగు మున్సిపల్ నాయకులు చింత నిప్పుల బిక్షపతి, రియాజ్ మీర్జా, వంగ రవి యాదవ్, వేల్పూరి సత్యనారాయణ, జక్కుల రేవంత్ ములుగు మార్కెట్ కమిటీ మెంబర్ సమ్మయ్య, మహిళా మండల నాయకురాలు రాధిక, ఉమర్ తదితర కాంగ్రెస్ నాయకులతో అధిక సంఖ్యలో భక్తజనం పాల్గొన్నారు.

## డోలారోహణ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే



వనపర్తి, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ పోలికమ్మ, భారతీయల మనవడు నిహాన్ డోలారోహణ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. పిల్లల జీవితాల్లో కొన్ని ముఖ్యమైన రోజులు ఉంటాయని అలాంటి రోజులను తల్లిదండ్రులు ఈ విధంగా వేడుక చేసుకోవడం ద్వారా అవి భవిష్యత్తులో మధుర జ్ఞాపకాలుగా మిగిలిపోతాయని చిన్నారి నిహాన్ డోలారోహణ కార్యక్రమాన్ని నిర్వహించిన తల్లిదండ్రులు దినేష్, సుమలతలను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శారద, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శేఖర్ రెడ్డి కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్షలు



ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి 19 (విజన్ఆంధ్ర): ముస్లిం సోదర సోదరీమణులు 'చాంద్ ముబారక్' అంటూ సంబరాలు చేసుకుంటున్నారు ఫిబ్రవరి 19 నుంచి ఉపవాసాలు ప్రారంభమయ్యాయి.ఇస్లామిక్ చంద్ర క్యాలెండర్‌లో 9వ నెలను రంజాన్‌గా చెబుతారు. ఈ మాసంలోనే పవిత్ర ఖురాన్.. భూమి మీద మానవాళి కోసం అవతరించింది. ఉపవాసం అనే దాన్ని రోజా లేదా సౌమ్ అని కూడా అంటారు. ఇది ఇస్లాం ఐదు స్తంభాల్లో ఒకటి. ఇది ఆత్మను శుద్ధి చేస్తుంది. స్వీయ నియంత్రణ ఉండేలా చేస్తుంది. దాతృత్వం, భక్తిని పెంపొందిస్తుంది. అందుకే ఈ నెలలో ముస్లింలు దాన ధర్మాలు ఎక్కువగా చేస్తారు. అల్లాహ్ సంతోషం కోసం ఆకలి, దప్పికను సహిస్తారు. కఠిన ఉపవాస దీక్ష చేస్తారు. మిగతా నెలల్లో కంటే.. ఈ నెలలో పాపాల నుంచి మరింత ఎక్కువ దూరంగా ఉంటారు. ఈ నెలలో చేసే ఏ చిన్న మంచి పని అయినా వేల రెట్లు పుణ్యం తెస్తుందని విశ్వాసం. ముఖ్యంగా లైలతుల్ ఖదర్ అనే అదృష్ట రాత్రి ఈ నెలలోనే వస్తుంది. ఇది ఒక్క రాత్రి ఇబాదత్.. వేల నెలలకు సమానంగా భావిస్తారు. ఉపవాస సమయంలో ఏమీ తినరు, తాగరు. కనీసం నీరుబి కూడా తాగరు. ధూమపానం,మద్యపానం, సంభోగాన్నిబి పూర్తిగా నిషేధిస్తారు. అబద్ధాలు,చెడు మాటలు చెప్పరు. కోపాన్ని పూర్తిగా నియంత్రించుకుంటారు. తరావీహ్ నమాజు: రాత్రి ప్రత్యేక ప్రార్థనలు ఉంటాయి. ఖురాన్ పూర్తి పఠనం జరుగుతుంది.

పేదలకు సహారి భోజనాలు, ఇఫ్తార్ విందులు, హలీం, ఖుబూబ్, ఖజూర్ వంటి వంటకాలు ప్రత్యేకంగా వండుతారు. హైదరాబాద్ పాతబస్తీలో షాపింగ్ రష్ ఉంటుంది. దుకాణాలు రాత్రి తెరచి ఉంటాయి. ఉదయం 5 వరకు తెరిచి ఉంటాయి.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ సదుపాయాలు:తెలంగాణ సర్కారు.. ముస్లిం ప్రభుత్వ ఉద్యోగులకు రంజాన్ మాసం పూర్తి గంట ముందు ఇంటికి వెళ్లే అనుమతి ఇచ్చింది. అంటే ఫిబ్రవరి 19 నుంచి మార్చి 20 వరకు సాయంత్రం 4 గంటలకే వెళ్లిపోవచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా సమానమైన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. రైల్వేస్టేషన్లు, హాస్టళ్లలో ఉచిత ఇఫ్తార్–సహారి సౌకర్యాలు ఉన్నాయి. జకాత్, దానధర్మాలు: రంజాన్ సందర్భంగా ముస్లింలు తమ సంపాదనలో 2.5 శాతాన్ని జకాత్ ఇస్తారు. ఈ నెలలో దానాలు వేల రెట్లు పుణ్యందా భావిస్తారు. పేదలు, అనాథలు, విద్యార్థులకు సహాయం చేయడం ఈ నెలలో ప్రత్యేకం.

ఎవరికి ఉపవాసం నిషేధం?


గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, రోగులు, ప్రయాణికులు, పిల్లలకు ఉపవాసం సాధారణంగా నిషేధంగా ఉంటుంది.

## మరాఠా యోధుడు, పరిపాలనదక్షుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19(విజన్ ఆంధ్ర): కామారెడ్డి జిల్లా కేంద్రంలోని డిగ్రీ కాలేజ్ వద్దగల శివాజీ మహారాజ్ విగ్రహానికి పూల మాలవేసి ఘన నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు చెలిమెల భాను ప్రసాద్ నేత నేటి తరం యువత ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. హాజరైన బిఆర్ఎస్ పట్టణ యువజన విభాగం ఉపాధ్యక్షులు గడికింది చంద్రకాంత్ పట్టణ యూత్ నాయకులు నరేష్ పరశురాం గౌడ్ బాబా గౌడ్ రాజ్ కుమార్ సాయి శ్రీను నవీన్ సాయి ఇర్ఫాన్ ఆశు ఆమీర్ షారుక్ షోయబ్ కిరణ్ లడ్డు రాకేష్ హరీష్ రెడ్డి ప్రణయ్ పాల్గొన్నారు

## ఫిబ్రవరిలోనే సెగలు పుట్టిస్తున్న ఎండలు



హైదరాబాద్ బ్యూరో చీఫ్, ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర ): పలుచోట్ల 35 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు హైదరాబాద్, భానుడు అప్పుడే తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఫిబ్రవరి మూడో వారానికే ఎండలు మండుతుండటంతో జనం బెంబేలెత్తుతున్నారు. పలు జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రతలు 35 డిగ్రీలు దాటేశాయని, గురువారం నుంచి ఎండ తీవ్రత మరింత పెరగనున్నట్లు వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ముఖ్యంగా నిజామాబా ద్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జగిత్యాల, ఖమ్మం, జయశంకర్ భూపాలపల్లి, మంచిర్యాల, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎండల ప్రభావం ఎక్కువగా ఉం టుందని, ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ యెల్లో అలెర్ట్ జారీ చేసింది.

## ములుగు మున్సిపాలిటీలో కొలువుదీరిన నూతన పాలకవర్గం



ములుగు ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ములుగు మున్సిపాలిటీ నూతన పాలకవర్గ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవి చందర్ హాజరై మున్సిపాలిటీ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి వైస్ చైర్మన్ ఆసియా షాహిన్ రియాజ్ మీర్జాను ,కౌన్సిలర్లను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ చింత నిప్పుల చంద్రకళ బిక్షపతి మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొంది నేడు బాధ్యతలు చేపడుతున్న అందరికీ శుభాకాంక్షలు తెలిపి నూతనంగా ఏర్పడ్డ ములుగు మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులను పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసే విధంగా అందరూ కలిసి ములుగును వెలిగిం చాలని మంత్రి సీతక్క ఇప్పటికే ములుగు పట్టణంలో పలు అభివృద్ధి పనులు చేశారని మరింత అభివృద్ధి చేసుకునే విధంగా సహకరించి పనులను చేసుకోవాలని మరొకసారి వారందరికీ శుభాకాంక్షలు తెలిపారూ. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అమృత వాక్కులుగా ప్రకాశిస్తున్న వేమన పద్యాలు



ఖమ్మం, ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర ): సుప్రసిద్ధ తెలుగు కవి యోగివేమన 17వ శతాబ్దంలో రచించిన పద్యాలు నేటికీ అమృత వాక్కులుగా ప్రకాశిస్తూ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయాయని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక 'విజ్ఞాన్' విద్యా సంస్థలో యోగి వేమన జయంతిని ఘనంగా నిర్వహించిన సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సూర్యనారాయణ మాట్లాడుతూ యోగివేమన 'విశ్వదాభిరామ వినురవేమ' అనే మకుటంతో, ఆటవెలది ఛందస్సులో సామాన్యులకు సైతం అర్థమయ్యేలా ఎన్నో సాంఘిక, ఆధ్యాత్మిక పద్యాలను రచించారన్నారు. కడప జిల్లాలో జన్మించిన వేమన అచలయోగ సిద్ధాంతాన్ని బోధిస్తూ పద్యాల ద్వారా సమాజంలో చైతన్యం కలిగించారన్నారు. బాల్యంలో ఒక నిర్దిష్ట సంఘటన తర్వాత ఆయనలో తీవ్ర పరివర్తన వచ్చి ఆధ్యాత్మిక మార్గం వైపు మళ్లారని స్పష్టం చేశారు. యోగి వేమన పద్యాలు అత్యంత సరళమైన తెలుగు భాషలో ఉంటాయని, ఆయన రాసిన వేలాది పద్యాలు ఆ కాలంలోని సామాజిక అసమానతలు, నిత్య జీవిత సత్యాలను ప్రతిబింబిస్తాయని అన్నారు. వేమన కులమత భేదాలను, మూఢాచారాలను ఖండించారని మానవత్వమే ముఖ్యమని, ఆత్మజ్ఞానమే అసలైన యోగమని బోధించారని, ఆయన పద్యాలు నేటికీ నిత్యజీవితంలో నీతి వాక్యాలుగా నిలిచిపోయాయని వివరించారు. 19వ శతాబ్దంలో సిపి. బ్రౌన్ వేమన పద్యాలను సేకరించి వాటిని ఆంగ్లంలోకి అనువదించి, ముద్రించి ప్రపంచానికి పరిచయం చేశారని తెలిపారు.వేమన రాసిన అద్భుతమైన పద్యమైన 'అల్పుడెపుడు పలుకు ఆడంబరముగాను సజ్జనుండు పలుకు చల్లగాను కంచు మ్రోగినట్లు కనకంబుమ్రోగునా విశ్వదాభిరామ వినురవేమ' భావాన్ని తెలియజేస్తూ పలుకు నేర్చిన ప్రతి పిల్లవాడూను నేర్వదగిన మొదటి పద్యమని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో విద్యాసంస్థ కరెస్పాండెంట్ జి వి .నర్సయ్య మాట్లాడుతూ వేమన రాసిన నీతి పద్యాలు కాలాతీతమైనవని, వాటిని నిత్యజీవితానికి అన్వయింపజేసుకుని పిల్లలు సత్ప్రవర్త పరాయణులుగా నైతిక విలువలతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పేర్కొంటూ తమ విద్యార్థులచే యోగివేమన రాసిన పద్యాలను చదివించి అందులోని భావాలను గ్రహింపజేశారు.

## జీహెచ్ఎంసీ విభజనపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం



హైదరాబాద్ బ్యూరో చీఫ్, ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర ): 2027 జనగణన నేపథ్యంలో సరిహద్దుల మార్పుపై కేంద్ర ప్రభుత్వం ఫ్రీజ్ విధించినా, రాష్ట్ర ప్రభుత్వం ఆ నిబంధనలకు విరుద్ధంగా జీహెచ్ఎంసీని విభజించారని పిటిషన్ దాఖలు చేసిన గురువారెడ్డి అనే వ్యాపారి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన విభజనపై స్టే విధించాలని కోరిన పిటిషనర్ దీంతో మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసిన హైకోర్టు

## కొత్త కొత్త ఎత్తులతో సైబర్ మోసాలు

హైదరాబాద్, : క్రిస్మస్ గిఫ్ట్, న్యూఇయర్ గిఫ్ట్ అంటూ సైబర్ నేరగాళ్లు చేసే మోసాల బారిన పడవద్దని పోలీసులు హెచ్చరించారు. ఎప్పటికప్పుడు మారుతున్న సమాజంలోని పరిస్థితులకు అనుగుణంగా సైబర్ నేరగాళ్లు వారి నేర విధానాన్ని మార్చుకుంటూ ప్రజలను మోసం చేయడానికి కొత్త కొత్త మార్గాలను ఎంచుకుంటున్నారని ప్రజలను హెచ్చరించారు. పండుగ సీజన్ ప్రారంభమైన వెంటనే ఆన్‌లైన్ షాపింగ్ ప్లాట్ ఫారమ్‌లలో విపరీతమైన విక్రయాలు ప్రారంభమవుతాయని కొంత మందికి క్రిస్మస్ గిఫ్ట్ అంటూ, న్యూఇయర్ గిఫ్ట్ అంటూ వాట్సాప్ లేదా ఇమెయిల్‌లో సందేశాలతో లింక్ లు వస్తుంటాయని, ఆ లింక్ లను క్లిక్ చేసి మోసపోవద్దని, చిన్నగా 500 డాలర్లు గిఫ్ట్ కార్డ్‌ను గెలుచుకోండి అని మెసేజ్‌లు వస్తుంటాయని, ఆ లింక్ లపై క్లిక్ చేసిన తర్వాత దానితో ఓ లింక్ కూడా ఉంటుందని, దీనికి ఇచ్చే కాప్షన్ కూడా మిమ్ములను ఆ లింక్ క్లిక్ చేసే విధంగా పురిగొల్పుతుందన్నారు. కాబట్టి ఎలాంటి పరిస్థితిలలోను అపరిచితుల నుంచి వచ్చిన లింక్ లపై క్లిక్ చేయవద్దని, మీ వ్యక్తిగత సమాచారం పాన్‌కార్డు నంబర్, పాన్‌కార్డ్ ఫోటోలు అపరిచిత లింక్ లలో పంచుకోవద్దు అని సూచించారు.

# అపోలో ఫార్మసీలో ఉద్యోగ అవకాశాలు


**-ఐటిఐ క్యాంపస్ వికారాబాద్**

**-'2026 ఫిబ్రవరి 21 శనివారం జాబ్ మేళా**

**- జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుస్ సుభాన్**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 ( విజన్ ఆంధ్ర ): అపోలో ఫార్మసీ నందు ఉద్యోగాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుస్ సుభాన్ ఒక ప్రకటన తెలిపారు. జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయము, ఐటిఐ క్యాంపస్ వికారాబాదు నందు ఫిబ్రవరి 21 శనివారం ఉదయము 10:30 గంటలకు " జాబ్ మేళా " ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అపోలో ఫార్మసీ లో సుమారు 100+ పోస్టులు ఫార్మసిస్ట్ ,ఫార్మసీ అసిస్టెంట్, రిటైల్ ట్రైనీ అసోసియేట్ పోస్టులు వికారాబాద్, హైదరాబాద్ లో ఉన్నాయని వీటికి నిరుద్యోగ యువతీ, యువకులు అందరూ అర్హులని తెలిపారు. ఇట్టి ఉద్యోగానికి పదవ తరగతి, ఇంటర్ డిగ్రీ, బి -ఫార్మా,డి-ఫార్మ్ ,ఎం -ఫార్మసీ విద్యా అర్హత కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఇట్టి ఉద్యోగాలు వికారాబాద్, హైదరాబాద్‌లో ఉన్నాయని ఈ జాబ్ మేళ ద్వారా ఎంపిక అయినా వారికీ నేరుగా ఉద్యోగం కల్పించబడును అని ఆయన అన్నారు. ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అన్నారు. ఇతర వివరములకు జాబ్ మేళా నిర్వాహకుడు మియా సాబ్ 9676047444 ద్వారా సంప్రదించవచ్చునని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## ఆరోగ్య కార్యక్రమాల సేవలపై రికార్డులను పరిశీలించిన జిల్లా వైద్య అధికారి డాక్టర్ బి సాంబశివరావు



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 ( విజన్ ఆంధ్ర ): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు నేడు ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేట, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ వర్ధన్నపేట 2 లలో పర్యటించి జాతీయ ఆరోగ్య కార్యక్రమాల సేవలపై రికార్డులపై పరిశీలన చేసి తగు సూచనలు చేయడం జరిగినది. ఈమధ్య సంక్రమిత వ్యాధులు జ్వరము,టైఫాయిడ్,మలేరియా,డెంగ్యూ మొదలగు వ్యాధులు వస్తున్నాయని తెలుసుకొని వాటిని నివారించడానికి తగిన సూచనలు చేసి సిబ్బందిని అప్రమత్తత చేయడం జరిగినది. ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేట డి సి హెచ్ స్ డాక్టర్ రామ్మూర్తి ద్వారా వ్యాధిగ్రస్తుల వివరాలను తెలుసుకొని తగిన సూచనలు చేయడం జరిగినది. వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న సిబ్బంది ఇంటింటి సర్వే ద్వారా ఎవరైనా ఎలాంటి వ్యాధులకు గురి అయిన వెంటనే వారి పేరును నమోదు చేసుకొని వైద్యాధికారి వద్దకు తీసుకు వెళ్లి పరీక్షలు చికిత్సలు సరైన సమయానికి అందించి ప్రజలకు అనారోగ్య సమస్యలు రాకుండా చూడాలని తెలిపినారు ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు అందరూ వారి వారి యొక్క ఉద్యోగ ధర్మమును సమయ భావన పాటించి సేవలందించాలని కోరినారు . ఎవరైనా నిర్లక్ష్యంగా వివరించినట్లయితే వారి పైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జాతీ ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజలకు ఆరోగ్య విద్య బోధించాలని వ్యాధులకు గురికాకుండా ఉండాలని సిబ్బందిని కోరినారు. ప్రజలు కూడా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది వివరించిన ఆరోగ్య సూత్రాలను పాటించిన వ్యాధులకు గురికాకుండా ఉండాలని కోరినారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ రామ్మూర్తి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాయపర్తి వైద్యాధికారి డాక్టర్ అరుణ్ చంద్ర సిసి నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారులకు పండ్లు పంపిణీ

కమాన్ పూం ఫిబ్రవరి 19.: కమాన్ పూర్ మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్లలో శివసేన సమితి అధ్యక్షుడు గన్నెవరపు రవి ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు.కమాన్ పూర్ శివసేన సేవాసమితి అధ్యక్షులు గన్నెవరపు రవి ఆధ్వర్యంలో గురువారం ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. కమాన్ పూర్ మండలంలోని సిద్ధిపల్లెలో గల ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు ఛత్రపతి శివాజీ పోరాటం.. ఆయన విశిష్టత గురించి వివరించారు. అనంతరం కమాన్ పూర్ మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గజ్జెల శేఖర్ ఆర్ఎస్ఎస్ జిల్లా శారీరక ప్రముఖ హాజరైనారు. అలాగే ఈ కార్యక్రమంలో శివసేన సేవా సమితి అధ్యక్షులు గన్నవరపు రవి ఉపాధ్యక్షులు బిల్లా వెంకటేశ్వర్లు సుద్దాల కృష్ణమూర్తి దేవుని ఉరి చంద్రమౌళి గర్రెపల్లి సత్యం మానుక ఓదెలు జమాల్పూర్ శ్యామలాల్ ఏరువా సత్య రామ్ రాసకొండ సమ్మయ్య తడగొండ శ్రీను మట్ట మల్లేష్ పొరగంటి పోశాలు చెరుకు చందు తాటికొండ హరీష్ మేకల శ్రీనివాస్ కుందారపు మహేష్ కాస రవి మడ్డి సాయి తాటికొండ శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

కమాన్‌పూర్, ఫిబ్రవరి 19:కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో గురువారం దేశభక్తి నినాదాలతో మార్మోగింది. మహానేత చత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి వేడుకలను ఛత్రపతి శివాజీ యువసేన అధ్యక్షుడు మల్యాల శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ హాజరై మహానేత చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.అయితే ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది పారిశుద్ధ్య కార్మికుల సత్కారం. సమాజ ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న కమాన్‌పూర్ గ్రామ పంచాయతీ పారిశుద్ధ కార్మికులను యువసేన ఘనంగా సన్మానించింది. వారి సేవలకు కృతజ్ఞతగా తాజా కూరగాయలను అందజేసి అభినందనలు తెలిపింది. శివాజీ మహారాజ్ చూపిన సమానత్వ భావనను ఆచరణలో పెట్టిన ఈ చర్యకు హాజరైన వారందరూ ప్రశంసలు కురిపించారు.

# ధీశాలి, రాజనీతిజ్ఞుడు ఛత్రపతి శివాజీ

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్**

**షాద్ నగర్ మున్సిపాలిటీ శివాజీ చౌక్ వద్ద ఆరె కటిక సంఘం ఆధ్వర్యంలో వేడుకలు**

**మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, తదితర కౌన్సిలర్ల హాజరు**

**వేడుకల్లో బీజేపీ నేతలు శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, విష్ణు వర్ధన్ రెడ్డిలు**

**శివాజీ జయంతి సందర్భంగా అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



రంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 19(విజన్ ఆంధ్ర): తన మతాన్ని కాపాడుకుంటూ, పరమత సహనంతో రాజ్యాన్ని పాలించిన లౌకిక పాలకుడు, ధీశాలి, రాజనీతిజ్ఞుడు, పటిష్ట మరాఠా సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన ధీరుడు ఛత్రపతి శివాజీ అని.. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ అన్నారు. గురువారం షాద్ నగర్ మున్సిపాలిటీ శివాజీ చౌక్ వద్ద ఆరె కటిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే శంకర్ తో పాటు మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్, కౌన్సిలర్లు సంతోషి బాయ్ చందు, కలంకార్ దిలీప్, బచ్చలి నరేష్, గోపాల్, అదేవిధంగా బిజెపి నేతలు అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, ఆరెకటిక సంఘం అధ్యక్షులు నర్సింగ్, నవీన్, ప్రసాద్, అరుణ్, దుర్గేశ్, ప్రకాష్ తదితరులు హాజరయ్యారు. హాజరై, విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులు నివాళులర్పించారు. అనశీతరం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాని అందరూ కలిసి ఆయన ప్రారంభించారు. అదేవిధంగా పలువురు నాయకులు హాజరై కార్యక్రమాన్నీ ఉదేశించి మాట్లాడుతూ.. భారత చరిత్రలో అత్యంత ప్రసిద్ధమైన యోధుడు, రణనీతి నిపుణుడు, న్యాయవంతమైన పరిపాలకుడు. ఆయన జీవితం ధైర్యం, త్యాగం, స్వాతంత్ర్య ఆకాంక్షలకు ప్రతీక అని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బస్వశీ, వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్, బీజేపీ నేతలు శ్రీవర్ధన్ రెడ్డి, అంధే బాబయ్య, విష్ణు వర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు సంతోషి బాయి చందూలాల్, గోపాల్, కలంకార్ దిలీప్, బచ్చలి నరేష్, స్వరర్ పాషా, శంకర్, మనీష్, సుదర్శన్ గౌడ్, శ్రీశైలం గౌడ్, ఆరె కటిక సంఘం అధ్యక్షులు నర్సింగ్, నవీన్, ప్రసాద్, సభ్యులు చందులాల్, ప్రకాష్ అరుణ్ కుమార్ దుర్గేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

## గొట్టిముక్కల గ్రామంలో నిర్వహణ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 ( విజన్ ఆంధ్ర ) : హిందూ స్వరాజ్య స్థాపకుడు, ధైర్యసాహసాల ప్రతీక అయిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను గొట్టిముక్కల గ్రామంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి మాజీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సధానంద రెడ్డి, పెద్దింటి నవీన్ కుమార్ పార్లమెంటరీ ఇన్‌చార్జ్ అమరేందర్ రెడ్డి పెద్దింటి శ్రీకాంత్ ఛత్రపతి శివాజీ యువత నాయకులు నరేష్, యాదయ్య, సాయి బాబా, హరి గౌడ్, మోహన్, రాజు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సధానంద రెడ్డి మాట్లాడుతూ, శివాజీ మహారాజ్ చూపిన ధైర్యం, స్వాభిమానం, దేశభక్తి మార్గం ప్రతి భారతీయుడికి ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన ఆలోచనలు, పరిపాలనా విధానం హిందూ స్వరాజ్య స్థాపనలో చూపిన త్యాగస్ఫూర్తి యువతకు ప్రేరణగా నిలుస్తాయని తెలిపారు. శివాజీ మహారాజ్ ఆశయాల సాధన కోసం మనమందరం సంకల్పంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలు, శివాజీ యువత సభ్యులు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు

**కేక్ కట్ చేసిన మద్దినేని స్వర్ణకుమారి, తుంబూరు దయాకర్ రెడ్డి, తుమ్మల యుగేందర్ తదితరులు**

**వంద మంది ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాల పంపిణీ**




ఖమ్మం, ఫిబ్రవరి 19 ( విజన్ ఆంధ్ర ): పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి జన్మదినోత్సవ వేడుకలను గురువారం ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ఏర్పాటు చేసిన భారీ కేక్ ను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుమ్మల యుగేందర్, ఎదులాపురం మున్సిపల్ చైర్పర్సన్ పీ. అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ తదితరులు కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాటల్లో నిబద్ధత, చేతల్లో పారదర్శకత కలిగిన గొప్ప నాయకుడు రఘురాం రెడ్డి గారని అన్నారు. ఎంపీ పదవిని ఒక బాధ్యతగా భావించి తన సమర్ధ నాయకత్వంతో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో చెరగని ముద్ర వేసుకుంటున్నారని తెలిపారు. ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివిధ అడ్డాలకు చెందిన 100 మంది ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ యార్లగడ్డ హనుమంతరావు, మాజీ మార్కెట్ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, మాజీ డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, కాంగ్రెస్ నగర అధ్యక్షులు దీపక్ చౌదరి, ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్ కుమార్, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఇమామ్ భాయ్, రంజిత్ నాయక్, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, ఓబిసి సెల్ వైస్ చైర్ పర్సన్ హారికా నాయుడు, నాయకులు లింగాల రవికుమార్, వడ్డేబోయిన నరసింహారావు, చల్లా రామకృష్ణారెడ్డి, శ్రీకళా రెడ్డి, మొగిలిచర్ల సైదులు, చింతమల్ల గురుమూర్తి, కరాటే వేణు, విప్లవ్ కుమార్, పలువురు కార్పొరేటర్లు, సర్పంచ్ లు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్ రోడ్ విస్తరణ పనులు వెంటనే పూర్తి చేయాలి




ఖమ్మం, ఫిబ్రవరి 19 ( విజన్ ఆంధ్ర ): ఖమ్మం రైల్వే స్టేషన్ రహదారి వెడల్పు విస్తరణ పనులు ఇరువైపులా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని జూపీ పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ డిమాండ్ చేశారు. పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం రైల్వే స్టేషన్ రోడ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ దాదాపు సంవత్సరం నుంచి రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి అని, ఇంతవరకు రెండు వైపులా రోడ్ విస్తరణ పనులు పూర్తి చేయకపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు.నగరం అంతా విస్తరణ పెరగటం ఫలితంగా రైల్వే స్టేషన్ కు వచ్చే ప్రయాణికులు సంఖ్య రోజూ వేలాది మంది ఈ రోడ్ పై ప్రయాణం చేస్తున్నారు అని, ప్రధానంగా ట్రాఫిక్ సమస్య కూడా తలెత్తే పరిస్థితి ఏర్పడింది అని తెలిపారు. రోడ్ విస్తరణ చేయాలని గత కొన్ని సంవత్సరాలుగా తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేశామని, నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత రైల్వే స్టేషన్ రోడ్ కు మార్కింగ్ పెట్టి సంవత్సరం అవుతున్నా ఒకవైపు మాత్రమే షాపింగ్ కాంప్లెక్స్ కూల్చారు అని, రెండు వైపు రోడ్ విస్తరణ పనులు శ్రీనివాస్ థియేటర్ దగ్గరకు వచ్చిన తర్వాత పనులు నిలిచిపోయాయి అని ఆరోపించారు. ఎటువంటి రాజకీయ ఒత్తిళ్ల కు లొంగకుండా రెండు వైపులా రోడ్ విస్తరణ చేయాలని డిమాండ్ చేశారు. సగం పనులు మాత్రమే చేయడం ఫలితంగా రైల్వే స్టేషన్ రోడ్ ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడుతుంది అని ఆరోపించారు. తక్షణం కార్పొరేషన్ కమిషనర్, మేయర్, మంత్రి జోక్యం చేసుకుని రోడ్ విస్తరణ పనులు వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు.

# జై భవాని వీర శివాజీ సేన ఆధ్వర్యంలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు...



కరీంనగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో రవీందర్ ( విజన్ ఆంధ్ర19):గురువారం...తిమ్మాపూర్ మండల జై భవాని వీర శివాజీ సేన ఆధ్వర్యంలో గురువారం రోజున హిందూ హృదయ సామ్రాట్, భరతమాత ముద్దుబిడ్డ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తిమ్మాపూర్ మండలం అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల జెండా గద్దె ప్రాంగణం వద్ద ఈ వేడుకలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శివాజీ సేన నేతలు మాట్లాడుతూ హైందవ ధర్మ స్థాపన కోసం అవిశ్రాంతంగా పోరాటం చేసిన యోధుడు , హిందుత్వమే నినాదంగా , స్వధర్మమే ప్రధానంగా భారతజాతిలో స్వాభిమానాన్ని నింపిన వీరుడు , భవాని మాత ఆజ్ఞతో భారత జాతిని ముష్కరుల నుండి రక్షించిన ధీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. చత్రపతి శివరాజ్ మహారాజ్ జయంతి సందర్భంగా హిందూ బంధువులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమానంతరం తిమ్మాపూర్ మండల జై భవాని వీర శివాజీ సేన, ఫ్రీడమ్ ఫైటర్స్ స్ఫూర్తి స్థల్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా చిందం నరసయ్య, అధ్యక్షులుగా కొత్తూరి శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శిగా కన్నం సాయి కృష్ణ , ఉపాధ్యక్షులుగా కొట్టాల శ్రీనివాస్, కాదర్ల శ్రీనివాస్ , కురుక్కల స్వామి, కార్యదర్శులుగా చిందం అంజి, జంగపల్లి వినయ్, బుట్టి వెంకటేష్, ఎలుక మురళి , కోశాధికారిగా వంగల మధు , సంయుక్త కార్యదర్శులుగా వకులభరణం శ్రీధర్, దామోదరాచారి , దురిశెట్టి మురళి , నేదునూరప్రదీప్ , ప్రచార కార్యదర్శిగా గర్షకుర్తి ప్రదీప్ లతోపాటు ముఖ్య సలహాదారులుగా బొంతల కళ్యాణ్ చంద్ర , దురిశెట్టి సంపత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శివాజీ సేన అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు కొత్తూరి శ్రీనివాస్, కన్నం సాయి కృష్ణలు మాట్లాడుతూ తిమ్మాపూర్ మండలంలోనే ప్రప్రదమంగా ఏర్పాటు చేసిన శివాజీ సేన లో బాధ్యతలు నిర్వర్తించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. శ్రీ వెంకటేశ్వర కాలనీలోని జెండా గద్దె వద్ద ఆకర్షణీయమైన చత్రపతి శివాజీ విగ్రహాన్ని వీలైనంత తొందరలో ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామన్నారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలు భావితరాలకు గుర్తుండిపోయేలా ఇక్కడి ప్రాంతంలో ఫ్రీడమ్ ఫైటర్స్ స్ఫూర్తి స్థల్ పేరిట మహనీయుల విగ్రహాలను ఇక్కడ ప్రాంతంలో ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర కాలనీ, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు చిందం నరసయ్య , శివాజీ సేన బాధ్యులు కొత్తూరి శ్రీనివాస్ , కన్నం సాయి కృష్ణ , కొట్టాల శ్రీనివాస్, కాదర్ల శ్రీనివాస్ , కురుక్కల స్వామి, వంగల మధు , దామోదరాచారి , బూట్ల కర్ణాకర్, వెంకటరమణ బొంతల కళ్యాణ్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు విలువలు సంస్కారం ముఖ్యం

**-ప్రతి విద్యార్థి పుట్టినరోజు వేడుకను మేము జరుపుతాము**

**- బోయిన్ పేట్ 6వ వార్డ్ కౌన్సిలర్ పోతరవేని శ్రీలతక్రాంతి**




మంథని , ఫిబ్రవరి 19: విద్యార్థులు చదువుతో పాటు సంస్కారం విలువలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని బోయిన్ పేట్ 6వ వార్డ్ కౌన్సిలర్ పోతరవేని శ్రీలతక్రాంతి సూచించారు. గురువారం బోయిని పేటలోని ప్రాథమికపాఠశాల హెడ్మాస్టర్ బహుత్ కిషోర్, ఉపాధ్యాయుడు లోకే రాజ్ పవన్, పేరెంట్స్ కమిటీ చైర్ పర్సన్ అట్టెం సుధా ఆధ్వర్యంలో నూతనంగా కౌన్సిలర్ గా గెలుపొం దిన పోతరవేని శ్రీలతక్రాంతిని విద్యార్థుల సమక్షంలో ఘనంగా సన్మాని ంచారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీలతక్రాంతి మాట్లాడు తూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి భవిష్యత్తు కలిగి వుండాల న్నారు. ఈ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి పుట్టిన రోజు ను తమ స్వంత ఖర్చులతో జరుపుతామని హామీ ఇచ్చారు. పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేస్తామని భరోసా అందించారు.

# ప్రపంచానికే ఆదర్శం అంబేద్కర్

**-అన్ని వర్గాలకు గొప్పవరం భారత రాజ్యాంగం**

**-లండన్ లోని అంబేద్కర్ ఇంటి సందర్శన నా అదృష్టం**

**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**




మంథని , ఫిబ్రవరి 19: దేశంలోని బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం గొప్పగా ఆలోచన చేసి రాజ్యాంగం అందించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రపంచానికే ఆదర్శమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. గురువారం లండన్‌లోని ప్రపంచ మేధావి అంబేద్కర్ ఇంటిని ఆయన సందర్శించారు. ముందుగా ఆయన విగ్రహానికి నివాళులు అర్పించారు. 76ఏండ్ల క్రితం అన్ని వర్గాల కోసం అందించిన భారత రాజ్యాంగం మనకు వరంలాంటిందన్నారు. ఆనాడే భవిష్యత్ తరాల కోసం గొప్పగా ఆలోచన చేసిన గొప్ప మహనీయుడని ఆయన కొనియాడారు. ఎన్ని జన్మలెత్తినా అంబేద్కర్ రుణం తీర్చుకోలేమని ఆయన అన్నారు. అంబేద్కర్ ఇంటిని సందర్శించడం అదృష్టంగా బావిస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు. నేటి యువత అంబేద్కర్ ఆలోచన విధానా లతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# నీటి వృథా అరికట్టడమే లక్ష్యం

**కార్పొరేటర్ గుమ్మడి రాజ్‌కుమార్**

**సూర్యనగర్‌లో నాలుగు చోట్ల లీకేజీలకు మరమ్మతులు**

కరీంనగర్ ఫిబ్రవరి 18 : నగరంలోని సీతారాంపూర్ 23వ డివిజన్ సూర్యనగర్‌లో గత కొంతకాలంగా జరుగుతున్న తాగునీటి వృథాకు కార్పొరేటర్ గుమ్మడి రాజ్‌కుమార్ అడ్డుకట్ట వేశారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, డివిజన్ పరిధిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా సూర్యనగర్ ప్రాంతంలో నీరు లీక్ అవుతున్న నాలుగు పాయింట్లను గుర్తించి, యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయించారు. పైపులైన్ల లీకేజీలను అరికట్టడం ద్వారా నీటి సరఫరాను పునరుద్ధరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా నిరంతరం

# బత్తాయి సాగులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాము : రాష్ట్ర ఉద్యాన శాఖ డైరెక్టర్ యాస్మిన్ భాష



నల్లగొండ ఆర్ సి , ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర) : బత్తాయి సాగులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర ఉద్యాన శాఖ డైరెక్టర్ యాస్మిన్ భాష అన్నారు. బత్తాయి సాగులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర ఉద్యాన శాఖ డైరెక్టర్ యాస్మిన్ భాష అన్నారు.బత్తాయి రైతుల తో రైతు ఉత్పాదక సంస్థ ఏర్పాటు ద్వారా వారికి లాభం చేకూర్చేందుకు ఉద్దేశించి గురువారం కొండమల్లేపల్లి ఉద్యాన పరిశోధన కేంద్రంలో బత్తాయి రైతులతో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో పాల్గొనే నిమిత్తం జిల్లాకు వచ్చిన ఆమె గుర్రంపోడు మండలం, బ్రాహ్మణగూడెం లో బత్తాయి రైతు శ్రీనివాస యాదవ్ జీవ ఎరువులను వినియోగించి అధిక దిగుబడులను సాధిస్తున్నారని తెలుసుకొని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ తో కలిసి రైతు శ్రీనివాస యాదవ్ బత్తాయి తోటను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ,నల్గొండ జిల్లా బత్తాయి సాగుకు ప్రసిద్ధి అని, అయితే వివిధ కారణాల వల్ల ఇటీవల కాలంలో జిల్లాలో బత్తాయి సాగు పూర్తిగా తగ్గిపోయిందని, రైతులు పడుతున్న ఇబ్బందులను క్షేత్రస్థాయిలో తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరించేందుకు, అలాగే నాబార్డు సహకారంతో రైతు ఉత్పాదక సంస్థల ను ఏర్పాటు చేసి రైతులకు మేలు చేసేందుకు , అధిక లాభాలు పొందేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బత్తాయిలో జీవ ఎరువులు వాడడం వల్ల లాభాలు పెరిగే అవకాశం ఉందని శ్రీనివాస్ యాదవ్ బత్తాయి క్షేత్రాన్ని పరిశీలించిన తర్వాత అర్థమైందని, అందువల్ల రైతులు బత్తాయి సాగులో సేంద్రియ ఎరువులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.

కాగా రైతు శ్రీనివాస యాదవ్ తన 8 ఎకరాల పొలంలో జీవ ఎరువులను ఉపయోగించి బత్తాయి సాగు చేస్తు లాభాలు ఆర్జిస్తున్నారు. ఈ సందర్భంగా వర్మి కంపోస్టు, జీవ ఎరువులు, పురుగులను నియంత్రించే మందులను వీరు పరిశీలించారు.ప్రొఫెసర్ ఆరిఫ్ ఖాన్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సుభాషిని, ఉద్యాన అధికారి అనంతరెడ్డి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఉద్యాన రైతులు ఉద్యాన శాఖ సంచాలకులు యాస్మిన్ భాష, జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ లకు బత్తాయి ,జామ, వాటర్ ఆపిల్ వంటి ఉద్యాన ఫలాలను బహూకరించారు.

# పిల్లలు, గర్భిణీలకు కీలక సేవలు అందిస్తున్న అంగన్వాడీలు మేయర్ కొలగని శ్రీనివాస్.



కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర): కరీంనగర్ జిల్లాలో అంగన్వాడి సేవలు నేడు సమాజానికి కీలకంగా మారాయని , బాల బాలికలకు , గర్భవతులకు పుష్టికరమైన ఆహారము అందించాలనే ఉద్దేశంతో భారత ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల వ్యవస్థను ప్రవేశపెట్టిందని కరీంనగర్ మేయర్ కొలగని శ్రీనివాస్ అన్నారు. గురువారం రోజున కోతి రాంపూర్ పరిధిలో గల అంగన్వాడీల కేంద్రాల ఐసిడిఎస్ కరీంనగర్ అర్బన్ ప్రాజెక్ట్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆరు సంవత్సరాల లోపు పిల్లలు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, పౌష్టికాహారం, ముందస్తు విద్య, ఆరోగ్య తనిఖీలు , టీకాలు వంటి ఎన్నో ముఖ్యమైన సేవలు అంగన్వాడీల ద్వారానే అందుతున్నాయన్నారు. ఈ సేవలు అందించడంలో అంగన్వాడి టీచర్లు కీలక భూమిక పోషిస్తున్నారని తెలిపారు. గర్భిణీలు బాలింతలకు అవసరమైన పోషకాహారం తో పాటు పిల్లల పెరుగుదల, ఆరోగ్య పటిష్టత కోసం అందించే బాలామృతం, కోడిగుడ్లు ను సక్రమంగా అందించాల్సిన బాధ్యత అంగన్వాడీ టీచర్లపై ఉందన్నారు. ఎందుకంటే పిల్లల తల్లుల అభివృద్ధి ఎదుగుదల అంగన్వాడి టీచర్ల పనితీరుపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా పేదవారి పిల్లలు, పేద మహిళలకు అంగన్వాడీ పరిధిలో మెరుగైన సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మాసం గణేష్, పడిశెట్టి వసంత లక్ష్మి భూమయ్య, డి డబ్ల్యు ఆఫీసర్ సరస్వతి, సిడిపిఓ ఆఫీసర్ సబితలతో పాటు ఐసిడిసిఎస్ సూపర్వైజర్స్, స్టాఫ్, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో అంతర్గత నియామకాలకు వ్రాత, ప్రాక్టికల్ పరీక్షలు



కొత్తగూడెం టౌన్ : కొత్తగూడెం ఏరియాలో ఖాళీగా ఉన్న శాంప్లింగ్ మజ్దూర్, డంప్ మెన్/ట్రిప్ మెన్ మరియు జనరల్ అసిస్టెంట్ (హెమ్–) పోస్టుల భర్తీ నిమిత్తం వ్రాత పరీక్షలు, ప్రాక్టికల్ టెస్టులు నిర్వహించబడ్డాయి. శాంప్లింగ్ మజ్దూర్ రెండు పోస్టుల ఇంటర్నల్ భర్తీ కోసం 104 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 92 మంది వ్రాత పరీక్షకు హాజరయ్యారు. డంప్ మెన్/ట్రిప్ మెన్ మూడు పోస్టులకు 10 మంది దరఖాస్తు చేసుకోగా, 9 మంది పరీక్ష రాశారు. జనరల్ అసిస్టెంట్ (హెమ్–) తొమ్మిది పోస్టులకు 10 మంది దరఖాస్తు చేసుకోగా, ముగ్గురు ప్రాక్టికల్ టెస్ట్‌కు హాజరయ్యారు. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఆదేశాల మేరకు, ఎస్ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి పర్యవేక్షణలో, ఏజిఎం (పర్సనల్) జీవి. మోహన్ రావు ఆధ్వర్యంలో రుద్రంపూర్‌లోని జివిటిసి కేంద్రంలో పరీక్షలు నిర్వహించారు. ఎస్ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి పరీక్షా పత్రాలను అభ్యర్థుల సమక్షంలో ఓపెన్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలు పూర్తిగా పారదర్శకంగా జరుగుతాయని, ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా నిజాయితీగా పరీక్ష రాయాలని సూచించారు. జనరల్ అసిస్టెంట్ (హెమ్) అభ్యర్థులకు వెంకటేష్ గని కోల్ మైన్స్ బేస్ వర్క్‌షాప్‌లో డంపర్ వాహనాలు, హెవీ ఎర్త్ మూవింగ్ మెషినరీ పనితీరు, భద్రతా ప్రమాణాలపై ప్రాక్టికల్ పరీక్ష నిర్వహించారు. పనికి తగిన నైపుణ్యం, ప్రావీణ్యం కలిగిన వారిని ఎంపిక చేస్తామని అధికారులు తెలిపారు. పరీక్షలను సక్రమంగా నిర్వహించిన నిర్వాహకులకు ఏరియా జనరల్ మేనేజర్ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, డిజిఎం (ఐఈడి) ఎన్. యోహాన్, డివై ఎస్ఈ ఉపేందర్ బాబు, జివిటిసి మేనేజర్ జి. లక్ష్మణ్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ వేడుకలు

## పెద్ద శంకరంపేటలో భారీ బైక్ ర్యాలీ



విజన్ ఆంధ్ర,పెద్ద శంకరంపేట్:హిందూ సామ్రాట్ చత్రపతి శివాజీ 396 వ జయంతి సందర్భంగా పెద్ద శంకరంపేట కేంద్రంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున బైక్ ర్యాలీ చేపట్టి పురవీధుల గుండా దేశభక్తి నినాదాలతో మార్మోగింది.ఈ ర్యాలీలో పెద్ద శంకరంపేట ప్రాంతానికి చెందిన హిందూ కుల సంఘాల ప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శివాజీ మహారాజ్ ఆశయాలను స్మరించుకుంటూ ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు.అదేవిధంగా, కీర్తిశేషులు అసూరి శేషాచారి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు స్వంత వ్యయంతో పెద్ద శంకరంపేట చెరువు కట్ట సమీపంలో హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపనకు పూనుకున్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా ధ్వజారోహణ చేసి, అనంతరం భూమి పూజ కార్యక్రమాన్ని వేద బ్రాహ్మణ మంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వి హె చ్ పి బాధ్యులు రామ్ రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పెద్ద సంఖ్యలో హిందూ బంధువులు , గ్రామ పెద్దలు, .పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ

## శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన బసవలింగ అవధూత మహారాజ్



విజన్ ఆంధ్ర,పెద్ద శంకరంపేట్:ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి సందర్భంగా పెద్ద శంకరంపేట మండలం మద్దెట్‌పల్లి గ్రామంలో హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని బసవలింగ అవధూత మహారాజ్ ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముందు బసవలింగ అవధూతను బైక్ ర్యాలీ రూపంలో గ్రామ వీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లగా, ప్రజలు భారీగా పాల్గొని ఉత్సాహంగా నినాదాలు చేశారు.మొదటగా శివాజీ మహారాజ్ చిత్రపటానికి పుష్పార్చనలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పలువురు నాయకులు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలు, పరిపాలనా నైపుణ్యం యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన చూపిన ధర్మపాలన, స్వాభిమానం, సంస్కృతి పరిరక్షణను ప్రతి ఒక్కరూ అనుసరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, వివిధ సంఘాల ప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.విగ్రహ ఆవిష్కరణ అనంతరం గ్రామంలో శోభాయాత్ర నిర్వహించగా దేశభక్తి నినాదాలతో గ్రామం మార్మోగింది. ప్రతి సంవత్సరం శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు

# ఆరోగ్యమే ..మహాభాగ్యం



ముధోల్:19ఫిబ్రవరి:విజన్ ఆంధ్ర)ఆరోగ్యమే మహాభాగ్యం" అనేది వోల్టేస్ (ఇంటర్నేషనల్) తోనే సాధ్యమని టాప్ 30 ఇంటర్నేషనల్ లీడర్ తులసి అన్నారు. గురువారం మండల కేంద్రమైన ముధోల్ లో బ్లాక్ జీన్నర్ క్యాంపెరియా పారీ ఫ్లోరియా (నల్ల అల్లం ) తో ఔషధాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆహారం ఔషధమని నమ్మిన వోల్టాస్ ఇంటర్నేషనల్ వారి గొప్ప ఔషధం నల్ల అల్లం అని అన్నారు. దీర్ఘకాలిక సమస్యల నుండి ప్రతి ఒక్కరికి సంపూర్ణమైన ఆరోగ్యం అందించేందుకు మలేషియా నుండి భారతదేశానికి వచ్చిందన్నారు. దీంతో మానవ శరీరంలో అన్ని రకాల విషపదార్థాలు బయటకి పంపిస్తుందన్నారు. వాపులు, నొప్పులు , శరీరంలో కణాల పెరుగుదలను పెంపొందిస్తుందని తెలియజేశారు. ఈ దుంపల నుండి నల్ల అల్లం సుమారు 34 రకాల వ్యాధులకు సహజ సిద్ధంగా పనిచేస్తుందన్నారు. అదే విధంగా విటమిన్ సి, కె, బి, జింక్,ఐరన్, కాల్షియం, మెగ్నీషియం పోషకాలు బ్లాక్ జంజీర్ (నల్ల అల్లం) తో సమకూర్తుందన్నారు. వీ ఆర్ ఇంటర్నేషనల్ స్పీకర్ తులసిని స్థానిక సర్పంచ్ ఎజాజుద్దీన్,నాయ కులు, వైద్యులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.పి పిఎంపి వైద్యుల జిల్లా ఉపాధ్యక్షులు చాతరాజు దుర్గాప్రసాద్, మండల ఆర్ఎంపీల సంఘం అధ్యక్షులు నర్సయ్య, వైద్యులు సిద్దిక్,నాయకులు పోతన్న యాదవ్, అఫ్రోజ్ ఖాన్,విశ్వంబర్,తాటివార్ రమేష్,తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఎ.ఐ అవకాశాలు.. ఆందోళనలు..





దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా–ఎ.ఐ ఇంపాక్ట్ సమ్మిట్–2026' సందర్భంగా అనేక కీలకాంశాలు తెరమీదకు వచ్చాయి. భారత్‌ను గ్లోబల్ సౌత్‌కు సాంకేతిక కేంద్రంగా నిలబెట్టాలన్న లక్ష్యంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు. అయితే, ఆ దిశలో తీసుకుంటున్న చర్యలే ప్రశ్నార్థకంగా మారాయి. అంతర్జాతీయ స్థాయిలో నాయకత్వం వహించే సంగతి అలా ఉంచితే ప్రపంచ స్థాయికి సరితూగే లేదా దగ్గరగా ఉన్న పునాది స్థాయి వ్యవస్థ (ఫౌండేషన్ మోడల్) కూడా మన దగ్గర లేదు. ఈ రంగంలో ఇప్పటికే నాయకత్వం వహిస్తూ ప్రపంచానికి దిశా నిర్దేశం చేస్తున్న అమెరికా, చైనాలు పెద్ద ఎత్తున నైపుణ్యాలను, పరిశోధనలను విస్తృతం చేస్తుండగా, మనం ఏం చేయాలి, ఎలా చేయాలి అన్న దాని దగ్గరే నిలబడిపోయాం. ప్రాథమిక స్థాయి వ్యవస్థను పూర్తి స్థాయిలో స్వదేశీ పునాదిమీద ఏర్పాటు చేసుకోవడం భవిష్యత్తులో అన్ని విధాల మేలు చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. అయితే, అన్ని అంశాలకు అమెరికా వైపు చూసే నరేంద్రమోడీ ప్రభుత్వం ఆ దిశలో చర్యలు తీసుకోవడం అనుమానమే! అట్టహాసంగా నిర్వహిస్తున్న ఎఐ సదస్సులో ఇప్పటి వరకు అటువంటి ప్రకటన ఏదీ కేంద్ర ప్రభుత్వం నుండి వెలువడకపోవడమే ఈ అనుమానానికి కారణం. ఫౌండేషన్ మోడల్ సంగతి అలా ఉంచితే, లార్జి మోడల్స్ ట్రైనింగ్‌కు అవసరమైన హైపర్ స్కేల్ డేటా సెంటర్లు కూడా అందుబాటులో లేవు. ఇవేవీ లేకుండా గ్లోబల్ లీడర్‌షిప్ గురించి, అప్పుడు వెల్లువెత్తే అవకాశాల గురించి మాట్లాడటం ఆకాశానికి నిచ్చెనలు వేయడమే! ఇంపాక్ట్ సమ్మిట్ కోసం నీతి ఆయోగ్ రూపొందించిన నివేదిక ప్రకారం ఎఐ రంగంలో మన దేశం పూర్తిస్థాయిలో సన్నద్ధం కావడానికి మరో పది నుండి ఇరవై ఏళ్లు పడతాయట! ఒక వార్తా సంస్థకు ఇచ్చిన 'ప్రత్యేక' ఇంటర్వ్యూలో 2047 నాటికి ఎఐ రంగంలో భారత్‌ను సూపర్ పవర్‌గా నిలపనున్నట్లు ప్రధాని నరేంద్రమోడీ చెప్పారు. 'కేవలం ఎఐ వినియోగదారునిగా కాకుండా ఎఐ సృష్టికర్తగా, ఎఐ విప్లవంలో భాగస్వామి దశ నుండి దానిని శాసించే స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దుతున్నాం' అని మోడీ అన్నారు. ఈ మాటలు ఎలా ఉన్నప్పటికీ శాస్త్ర సాంకేతిక రంగాల్లో శరవేగంగా మార్పులు చోటుచేసుకుంటున్న ప్రస్తుత తరుణంలో అప్పటికి పరిస్థితులు ఎలా ఉంటాయో, ఏ కొత్త సాంకేతికత ఉనికిలోకి వస్తుందో తెలియదు! మరోవైపు ప్రపంచంలో ఎఐ అభివృద్ధి విస్ఫోటనం చెందుతోంది. శక్తివంతమైన నమూనాలకు శిక్షణ ఇచ్చే కంప్యూటింగ్ శరవేగంగా పెరుగుతోంది. ప్రత్యేకమైన చిప్‌ల తయారీ కోసం పెద్దఎత్తున పోటీ జరుగుతోంది, భారీ టెక్ సంస్థలు ఎఐలోకి పెద్ద మొత్తాలను కుమ్మరిస్తున్నాయి. 2024 నుండి అమెరికా,చైనాలు ఈ రంగంపై దృష్టి సారించి భారీ మొత్తంలో ఖర్చు చేస్తుండగా, మన దేశంలో మోడీ సర్కారు ఈ రంగ అభివృద్ధి కోసం ఎంత ఖర్చు చేయనుందన్న విషయంలో ఇప్పటి వరకు స్పష్టత లేదు.

మరోవైపు ఎఐ వద్ధి పేరుతో వ్యక్తిగత గోప్యతకు ముప్పు తలెత్తే ప్రమాదం ఉంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ప్రభావం పడనుంది. న్యాయవ్యవస్థలో కూడా ఎఐ వినియోగంపై జాగ్రత్త అవసరమని ఇటీవల సుప్రీంకోర్టు సూచించింది. ఆరోగ్య రంగంలోనూ ఇటువంటి ఆందోళనలే వ్యక్తమవుతున్నాయి. మీడియా, రాజకీయ రంగాల్లో డీప్‌ఫేక్‌ల భయాలు ఇప్పటికే ప్రారంభమైనాయి. పెద్ద టెక్ సంస్థల ఆధిపత్యం పెరిగితే డేటా, మౌలిక వసతులు వారి చేతుల్లోనే కేంద్రీకృతమయ్యే ప్రమాదం ఉంది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని బలమైన పారదర్శక చట్టాలు, డేటా రక్షణ, నైతిక నియంత్రణ, సమగ్ర శిక్షణ విధానాలను అందరితో చర్చించి పారదర్శకంగా రూపొందించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే. అదే విధంగా దేశంలో ఉన్న యువశక్తిని సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు, డేటా సెంటర్లు, ఫౌండేషన్ మోడల్స్, చిప్ తయారీ వంటి అంశాలపై దృష్టి సారించాలి. ఢిల్లీ ఎఐ సదస్సులో చోటుచేసుకున్న సాంకేతిక లోపాలతో పాటు, మేడ్ ఇన్ చైనా రోబోడాగ్‌ను తమ సొంత ఆవిష్కరణగా ప్రకటించుకుని నగుబాటైన గల్గోటియాస్ యూనివర్శిటీ నిర్వాకం అంతర్జాతీయ వేదికపై దేశ ప్రతిష్టను మసకబార్చాయి. భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చూడాలి.

# రెండుగా పాకిస్తాన్

లాహోరం, : మన పొరుగు దేశం పాకిస్తాన్ మళ్లీ రెండు ముక్కలు కాబోతోందా అంటే అవుననే అంటున్నారు పరిశీలకులు. దశాబ్దాలుగా పాకిస్తాన్ నుంచి విభజన పోరాటం చేస్తున్న బలూచిస్తాన్.. పాకిస్తాన్ నుంచి విడిపోవడం దాదాపు ఖాయం అయినట్లు తెలుస్తోంది. ఇటీవల పాకిస్తాన్ మంత్రి చట్టసభలో మనము.. వాళ్లు అని చెప్పడం 1971 బంగ్లాదేశ్ విడిపోయినప్పుడు వాడిన పదాలను గుర్తు చేస్తోంది. ఈ పరిణామాలు బలూచ్ స్వాతంత్ర్య ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయి.బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) 1 నిమిషం 10 సెకన్ల వీడియోలో పాకిస్తాన్ సైనికులు జీమిల్, షమ్మబ్రేజ్‌లను చూపించింది. వీరిని 7 రోజుల్లో విడుదల చేయకపోతే చంపేస్తామని హెచ్చరించారు. 5 వేల అత్యాధునిక డ్రోన్లతో ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్‌పై దాడులు చేస్తున్నారు. ఇప్పటివరకు 1,184 మంది పాక్ సైనికులు మరణించారు.బలూచిస్తాన్ సీఎం అక్తర్ మెంగల్ 15 రోజుల క్రితం రాజీనామా చేసి, 'ఇక పాకిస్తాన్‌లో ఉండదు' అని ప్రకటించారు. 1947లో ఖాన్ ఆఫ్ కలాట్‌తో ఒప్పందం ఉల్లంఘించి, 1950లో బలూచిస్తాన్‌ను బలవంతంగా కలిపారు. 1958లో నవాబ్ నవరోజ్ ఖాన్ తిరుగుబాటు చేసి అరెస్టు చేయబడ్డాడు. 2006లో నవాబ్ అక్బర్ బుగ్తి హత్యకు దారి తీసింది. ఇలా పాకిస్తాన్ బలూచిస్తాన్‌ను మోసంచేసింది. దీంతో బలూచ్ ప్రజలు పాకిస్తాన్‌ను విశ్వసించడం లేదు. 2002లో చైనా?పాక్ ఆర్థిక మార్గం (సీపీఈసీ) ప్రకటించడం బలూచ్‌లలో కోపాన్ని మేల్కొలిపింది. ఇప్పుడు బీఎల్ఏ ఆపరేషన్ హెరాఫ్ 2.0లో భారత సరిహద్దు యాంటీ?డ్రోన్ టెక్నాలజీతో దాడి చేస్తోంది. భవిష్యత్‌లో పాకిస్తాన్‌కు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉంది.బలూచ్ నాయకులు 'పాకిస్తాన్ ఆక్రమణ' అని పిలుస్తున్నారు. మెంగల్ 'ప్రభుత్వ అధికారం ఏ ఇంచ్ లేకుండా పోయింది' అన్నారు. ఈ ఘటనలు 1971 బంగ్లాదేశ్ సారాంశాన్ని పునరావృతం చేస్తూ, పాక్‌కు కీలక సవాలుగా మారాయి.

# 26న మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికలు

ఏలూరు, : ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు, ఏలూరు నగరపాలక సంస్థల్లో ఖాళీగా ఉన్న మేయర్, డిప్యూటీ మేయర్ పదవుల భర్తీకి ముహూర్తం ఖరారైంది. ఈ నెల 26వ తేదీన ఈ కీలక స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఈ మేరకు ఏపీ ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని ఈ మేరకు కీలక ఆదేశాలు జారీ చేశారు.ఎన్నికల నిర్వహణలో భాగంగా పారదర్శకతను పాటించాలని, సంబంధిత పాలకవర్గ సభ్యులకు, ఎక్స్ అఫీషియో సభ్యులకు ఈ నెల 20వ తేదీలోగా సమాచారం అందజేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ ప్రక్రియకు సంబంధించి నెల్లూరు, ఏలూరు జిల్లాల కలెక్టర్లకు, ఆయా నగరపాలక సంస్థల కమిషనర్లకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇప్పటికే స్పష్టమైన మార్గదర్శకాలను పంపిందినిర్ణీత షెడ్యూల్ ప్రకారం, ఈ నెల 26వ తేదీ ఉదయం 11 గంటలకు కౌన్సిల్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఒకవేళ అనివార్య కారణాల వల్ల లేదా ఏమైనా ఇతర ఇబ్బందుల వల్ల ఆ రోజు సమావేశం నిర్వహించలేని పరిస్థితి తలెత్తితే, మరుసటి రోజు అంటే 27వ తేదీన తప్పనిసరిగా సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు

# పీఎం శ్రీ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

## కేంద్ర బయో టెక్నాలజీ శాఖ జాయింట్ సెక్రటరీ ఏక్తా విష్ణోయి అధికారులతో సమీక్షించిన కేంద్ర జాయింట్ సెక్రటరీ



ఖమ్మం, ఫిబ్రవరి –19 ( విజన్ ఆంధ్ర ): మన పిల్లలను ఎటువంటి పాఠశాలలకు పంపాలనుకుంటామో ఆ స్థాయిలో పీఎం శ్రీ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చి దిద్దాలని కేంద్ర బయో టెక్నాలజీ శాఖ జాయింట్ సెక్రటరీ ఏక్తా విష్ణోయి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం కేంద్ర బయో టెక్నాలజీ శాఖ జాయింట్ సెక్రటరీ, పీఎం శ్రీ పాఠశాలలపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు. కేంద్ర బయో టెక్నాలజీ శాఖ జాయింట్ సెక్రటరీ ఏక్తా విష్ణోయి మాట్లాడుతూలి తల్లిదండ్రులు సంతోషంగా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలనే ఉద్దేశ్యంతో పిఎం శ్రీ పాఠశాలల కాన్సెప్ట్ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. పిల్లల తల్లిదండ్రులకు గర్వకారణంగా ఉండే విధంగా పీఎం శ్రీ పాఠశాలలను ఆదర్శ వంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. పిల్లలలో పఠన సామర్థ్యాలు పెంచేందుకు ఖమ్మం జిల్లాలో చేపట్టిన ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అద్భుతంగా ఉందని, ఎఫ్.ఆర్.ఎస్. అమలులో కూడా మంచి పని తీరు చూపించారని అధికారులను జాయింట్ సెక్రటరీ అభినందించారు. మన పిల్లలను కూడా పీఎం శ్రీ పాఠశాలలకు పంపే విధంగా ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని అన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన పీఎం శ్రీ పాఠశాలలో 2 పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిందని, దీని పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జాయింట్ సెక్రటరీ సూచించారు. ప్రైవేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ప్రభుత్వం పీఎం శ్రీ పాఠశాల కాన్సెప్ట్ తీసుకొని వచ్చిందని, ఈ అంశాన్ని అధికారులు దృష్టిలో పెట్టుకోవాలని అన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన 28 పీఎం శ్రీ పాఠశాలలను ప్రైవేట్ కంటే మెరుగ్గా అభివృద్ధి చేస్తూ ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని, పీఎం శ్రీ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గడం అనే సమస్య దేశ వ్యాప్తంగా ఉందని, దీనికి ఒక పరిష్కారం కనిపెట్టాలని, పీఎం శ్రీ పాఠశాలల అభివృద్ధి, నిర్వహణ పట్ల జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఉండాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి పీఎం శ్రీ క్రింద ఖమ్మం జిల్లా పరిధిలో 28 పాఠశాలలను ఎంపిక చేసి అక్కడ విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించడంతో మెరుగైన ఫలితాలు సాధనకు పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నామన్నారు. పీఎం శ్రీ పాఠశాలలో గర్ల్ చైల్డ్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టామని, తల్లిదండ్రుల ఫీడ్ బ్యాక్ స్వీకరిస్తూ ఎప్పటికప్పుడు ఇంప్రూవ్ చేసుకుంటున్నామని అన్నారు. పీఎం శ్రీ నిధులతో పిల్లలను ఇండస్ట్రియల్ టూర్ తీసుకొని వెళ్లడం ద్వారా క్షేత్ర స్థాయి పరిస్థితులను గమనించి పిల్లలు వేగంగా పరిజ్ఞానం పెంచుకుంటున్నారని కలెక్టర్ అన్నారు. పీఎం శ్రీ క్రింద జిల్లాకు కేటాయించిన కోటి 15 లక్షల నిధులలో ఇప్పటి వరకు కోటి 7 లక్షలు ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. పీఎం శ్రీ పాఠశాలల హెడ్ మాస్టర్ తమకు కేటాయించిన బడ్జెట్ ను పూర్తి స్థాయిలో వినియోగించి ఎప్పటికప్పుడు యూ.సి. సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. బడి బాట కార్యక్రమం ఆధారంగా దాదాపు 3 వేల మంది విద్యార్థుల సంఖ్య పెరిగిందని, పీఎం శ్రీ పాఠశాలలో స్కౌట్, గైడ్ వ్యవస్థ ఏర్పాటు చేశామని, ప్రతి పాఠశాలకు క్రీడా సామాగ్రి అందించి స్పోర్ట్స్ మీట్ నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. ఏక్ భారత్ శ్రేష్ట భారత్ కార్యక్రమం అమలు ద్వారా పిల్లలకు వివిధ సంస్కృతి అవగాహన కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో ఆడపిల్లలకు ప్రత్యేకంగా గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్స్ ఏర్పాటు చేసి గుడ్ టచ్, బ్యాడ్ టచ్, లీడర్షిప్, ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ప్రతి పీఎం శ్రీ పాఠశాలలో టీచర్స్ పోస్ట్ ఖాళీ ఉండకుండా భర్తీ చేశామని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు చర్యలు చేపట్టామని, పిల్లలు, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు సైతం ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా నమోదు చేస్తున్నా మని అన్నారు. పీఎం శ్రీ పాఠశాలలో గత ఏడాది జరిగిన 10వ తరగతి పరీక్ష ఫలితాలలో 95 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని అన్నారు. రాబోయే నెల రోజుల వ్యవధిలో జరిగే 10వ తరగతి పరీక్షలో 100 శాతం ఫలితాలు రాబట్టేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రాథమిక విద్యార్థులకు తప్పనిసరిగా రీడింగ్ స్కిల్స్ అందాలనే లక్ష్యంతో ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం ప్రత్యేకంగా చేపట్టామని అన్నారు. ప్రతిరోజు ఒక గంట సమయం ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం ద్వారా ఫొనెటిక్ తో పిల్లలకు కాంప్రెహెన్షన్ స్కిల్స్ పెంచేందుకు చర్యలు చేపట్టామని, దీని కోసం ప్రత్యేకంగా స్టడీ మెటీరియల్ తయారు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా క్రమ క్రమంగా పిల్లల పఠన సామర్థ్యాలు మెరుగవుతున్నాయని అన్నారు. పాఠశాలలో నెలకు ఒక శనివారం బ్యాగ్ లెస్ డే నిర్వహిస్తూ ఆ రోజు వివిధ సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలతో పిల్లల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. పిల్లలు టూరిస్ట్ స్థలాలు, పరిశ్రమల టూర్ రెగ్యులర్ గా విజిట్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని, పిల్లలకు యోగా, వ్యాయామంపై అవసరమైన శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూలి ప్రాథమిక దశ నుంచే పిల్లలు ప్రభుత్వ పాఠశాలల వైపు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రైవేట్ కు ధీటుగా పీఎం శ్రీ పాఠశాలలో కూడా ఏఐ లెర్నింగ్ పై శిక్షణ అందించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కడ కూడా ఉపాధ్యాయుల కొరత లేదని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ రంగంలో పూర్వ ప్రాథమిక విద్య లేకపోవడం వల్ల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను కొంత తక్కువగా నమోదు అయ్యేదని, ప్రస్తుత సంవత్సరం నుంచి జిల్లాలో 28 పూర్వ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేశామని అన్నారు. ఈ సమావేశంలో విద్యా శాఖ ఆర్జేడీ సత్యనారాయణ రెడ్డి, డిఈఓ చైతన్య జైనీ, విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, సీఎంఓ ప్రవీణ్, మండల విద్యాశాఖ అధికారులు, పిఎంశ్రీ పాఠశాలల ప్రిన్సిపాల్, హెడ్ మాస్టర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం లో గాయపడిన క్షతగాత్రుడి ని అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించిన జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



నల్లగొండ ఆర్ సి , ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర): గురువారం కొండమల్లేపల్లి లో నిర్వహించిన బత్తాయి రైతుల సమావేశంలో పాల్గొని నల్గొండకు తిరుగు ప్రయాణమైన జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ధర్వేశిపురం వద్దకు రాగానే అప్పుడే జరిగిన రోడ్డు ప్రమాదంలో కనగల్ కు చెందిన యువకుడు పరుశురాం రక్తపు మడుగులో పడి ఉండగా గమనించి వాహనం దిగి వసిచ్చి తక్షణమే అంబులెన్స్ కు, పోలీసులకు సమాచారం అందించి క్షతగాత్రున్ని అంబులెన్స్ లో జిల్లా కేంద్రానికి పంపించారు. అంతేకాక ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా వాహనాలను దగ్గరుండి క్లియర్ చేయించారు.రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రున్ని దగ్గరుండి అంబులెన్స్ లో ఆస్పత్రికి పంపించిన జిల్లా కలెక్టర్ మానవత్వానికి అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## ప్రతివారం ప్రత్యేక అధికారులు పాఠశాలలు సందర్శించాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర): కరీంనగర్ జిల్లాలో వచ్చే నెల 14 నుండి పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులపై ఉపాధ్యాయులు, ప్రత్యేక అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థుల సన్నద్ధతపై మండల విద్యాధికారులు, ప్రత్యేక అధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....రానున్న నెల రోజులు పదో తరగతి విద్యార్థులకు చాలా కీలకమని అన్నారు. అందువల్ల ప్రతి వారం ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన పాఠశాలలను విధిగా సందర్శించి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. రానున్న నెల రోజులపాటు ఉపాధ్యాయులకు, విద్యాశాఖ సిబ్బందికి సెలవులు రద్దు చేయాలని, అత్యవసరమైతే వారి స్థానంలో మరొకరికి బాధ్యతలు అప్పగించాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థులు తప్పనిసరిగా ప్రత్యేక తరగతులకు హాజరు అయ్యేలా, వారు పాఠశాలకు గైర్హాజరు కాకుండా చూడాలని అన్నారు. హాస్టల్లో ఉండే విద్యార్థులను అత్యవసరమైతే తప్ప ఇంటికి వెళ్లేందుకు అనుమతించకూడదని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందిస్తూ ప్రత్యేక తరగతులను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాధికారి అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ విద్యాశాఖ మార్గదర్శకాల ప్రకారం 10వ తరగతి పరీక్షలకు విద్యార్థులను ఎలా సిద్ధం చేస్తున్నారో ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. ఇప్పటికే రెండు మోడల్ పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఆ పరీక్షల ప్రగతి నివేదిక ప్రకారం వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి నూరు శాతం ఫలితాలు వచ్చేలా చూడాలని విద్యాధికారులను ఆదేశించారు.

"పీఎం శ్రీ" పెండింగ్ బిల్లులపై సమీక్ష : జిల్లాలో పీఎం శ్రీ కార్యక్రమం కింద ఎంపికైన పాఠశాలల్లో పెండింగ్ బిల్లుల అంశంపై విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ట్రెజరీ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడితో కలిసి సమీక్షించారు. వేతన బిల్లులు మినహా అన్ని రకాల చెల్లింపులు వెనువెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సబ్ ట్రెజరీ అధికారులు ప్రధానోపాధ్యాయులు సమర్పించిన బిల్లులను వెంటనే ఆడిట్ చేసి ఆమోదం కోసం పంపించాలని అన్నారు. వివిధ పాఠశాలల్లో వాననీటి సంరక్షణ గుంతల నిర్మాణాన్ని వేగవంతం చేసి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, ఆంజనేయులు, పాఠశాలల ప్రత్యేక అధికారులు, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

# ఫోటో, వీడియో గ్రాఫి వృత్తిలో రానిస్తున్న మరికంటి మహేష్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19,(విజన్ ఆంధ్ర): ఫోటో అండ్ వీడియో గ్రాఫి వృత్తిలో 30 ఏళ్ళు పూర్తిచేసుకుని తన ప్రతిభ నైపుణ్యాన్ని చాటుతున్న మరికంటి మహేష్ ను పలువురు అభినందిస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం లక్కారం కు చెందిన మరికంటి మహేష్ కు చిన్నతనం నుండి ఫోటో, వీడియో చిత్రికరణ పై ఎక్కువ ఆసక్తి ఉండేది. తనకు తెలిసిన వాళ్ళ దగ్గర ఫోటోలు తీయడం నేర్చుకున్నాడు. తధనంతరం డబ్బులు కూడబెట్టుకుంటూ తనకంటూ ఒక కెమెరా ఉండాలని ఫోటో కెమెరా కొనుగోలు చేసుకున్నాడు. మండలంలో తనకు తెలిసిన బంధువులు, స్నేహితుల కార్యక్రమాల్లో ఫోటోలు, వీడియో లు తీస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ఏంచేలంచేలుగా ఎదుగుతూ వివాహ శుభ కార్యాలు, పుట్టినరోజు, సారి ఫంక్షన్ తదితర వాటికీ ఫోటో, వెడ్డింగ్ షూటింగ్ లు చేస్తూ తన ఆశయాన్ని నెరవేర్చుకున్నాడు. అదేవిదంగా మండలం, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఫోటో, వీడియో సంఘంలో ప్రధాన పదవులు అధిరోహిస్తూ శభాష్ అనిపించుకున్నారు.ఫోటో, వీడియో సంక్షేమ సంఘం లో ఎవరైన అనుకోకుండా మృతి చెందితే వారి కుటుంబాలకు కుటుంబ భరోసా కింద రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం చేపట్టారు. 2024 మహేష్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆర్ట్, వైల్డ్ లైఫ్ అవార్డు అందుకున్నారు. 30 ఏళ్ళు ఫోటోగ్రఫీ వృత్తిలో రానిస్తూ, అందరి ఆధరాభిమానాలు పొందుతూ మండల,జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉన్నత పదవులు అధిరోహిస్తూ,ఆదర్శంగా ఉంటూ, ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ ల కుటుంభాలకు అండగా నిలుస్తున్న మరికంటి మహేష్ ను జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులుచిక్కాల దత్తు, ఉట్నూర్ రజక సంఘం అధ్యక్షులు మరికంటి నారాయణ,లక్కారం ఉపసర్పంచ్ రాజేశ్వర్, పూర్ణ చందర్, జగదీశ్, కాల్వ రవి, శేఖర్, జ్ఞానేశ్వర్ శాలువాతో ఘనంగా సన్మానించారు.


# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

## నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్



జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి19 (విజన్ ఆంధ్ర)కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామంలోని నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూమంజూరైనా ఇందిరమ్మ ఇండ్లను పూర్తిస్థాయిలో గ్రౌండింగ్ చేయాలని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం నిర్మించుకునే ప్రతి ఇంటికి తెలంగాణ ప్రభుత్వం 5 లక్షల రూపాయలు అందజేస్తుందని తెలిపారు. ఇటుక, కంకర, బేస్మెంట్ పై ధరల నియంత్రణ ఇండ్లు లబ్ధిదారులకు ధరలు అనుగుణంగా ఉండేలా అధికారులను కమిటీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వెనుకబడి ఉన్నట్లయితే వేగవంతం పెంచాలని అధికారులకు ఆదేశించారు.గడువులోపు వారికి కేటాయించిన టార్గెట్లను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భవనాలు ప్రభుత్వం నిర్దేశించిన పరిణామం కలిగి ఉండాలని లబ్ధిదారులకు మరియు నిర్మాణాన్ని సకాలంలో నిర్మించుకునేందుకు కావాల్సిన మేస్త్రీలు, కార్మికులను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.ఆర్థిక పరమైన సమస్యలుంటే ఐకెపి సహకార సంఘాల ద్వారా రుణాలు పొందాలని అన్నారు. దశలవారిగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపు నేరుగా ఆధార్ లింక్ చేయబడిన లబ్ధిదారుడి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పలు మార్కింగ్, బెస్మెంట్, స్లాబ్ లెవెల్ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి ఇళ్ల లబ్ధిదారులతో నేరుగా మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేసి గృహప్రవేశం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసీల్దార్, ఎంపిడివో, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కార్యాలయ రికార్డులను పక్కాగా క్రమ పద్ధతిలో నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖం



నల్లగొండ ఆర్ సి , ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర) : కార్యాలయ రికార్డులను పక్కాగా నిర్వహిం చాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.గురువారం అయన కొండమల్లేపల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.కార్యాలయ డిప్యూటీ తహసిల్దార్ తో సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. కంప్యూటర్ సెక్షన్, ఇతర విభాగాల సహాయకుల వద్దకు వెళ్లి రికార్డులు, ఫైళ్లు, తదితర వివరాలను అడిగారు. అంతేకాక భూ భారతిలో ఎన్ని ఫైల్స్ పెండింగ్ లో ఉన్నాయని ? సంబంధిత సెక్షన్ క్లర్క్ ను ఆరా తీశారు. సిబ్బంది కార్య స్థానంలో ఉండాలని చెప్పారు. కార్యాలయ రికార్డులు పక్కాగా నిర్వహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.కొత్త రేషన్ కార్డు నిమిత్తం పెళ్లిపాకలకు చెందిన పాక వెంకటయ్య కార్యాలయానికి రాగా, వివరాలను అడిగి తెలుసుకుని వెంకటయ్య దరఖాస్తు పరిశీలించి చర్యలు తీసుకోవాలని డి టి కి సూచించారు.

# కొత్త పార్టీపై కవిత కీలక ప్రకటన



హైదరాబాద్ బ్యూరో చీఫ్, ఫిబ్రవ 19 (విజన్ ఆంధ్ర)తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన కొత్త రాజకీయ పార్టీ ప్రకటనకు ముహూర్తం ఖరారు చేశారు. మే నెల మొదటి వారంలో మంచి రోజు చూసుకుని పార్టీని అధికారికంగా ప్రకటిస్తామని ఆమె వెల్లడించారు. పార్టీ పేరులో 'తెలంగాణ' అనే పదం తప్పనిసరిగా ఉంటుందని కవిత స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఎక్కడి నుంచైనా పోటీ చేయవచ్చని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తన మొదటి ఛాయిస్ సిద్దిపేట అని, రెండో ఛాయిస్ బోధన్ అని పేర్కొన్నారు.భవిష్యత్తులో తెలంగాణలో బీజేపీ ఉండదని, ప్రధాన ప్రతిపక్షంగా తామే అవుతామని కవిత ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి తామే వస్తామని, ప్రజల సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలతో పాటు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా పోటీ చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ దారిలోనే వెళ్తోందని, కొత్త తరహా రాజకీయం చేయడం లేదని విమర్శించారు. తన పార్టీ వ్యక్తుల మీద కాకుండా వ్యవస్థల మీద నడవాలన్నారు. ప్రాంతీయ పార్టీలు లీడర్ సెంట్రిక్గా ఉంటాయని.. కానీ వ్యవస్థ నిర్మాణం జరగాలని,సైద్ధాంతిక పునాది ఉండాలని అన్నారు. మహిళలను అవమానించవద్దన్నారు కవిత.వైఎస్ షర్మిలా రెడ్డి నేడు ఏపీలో ఒక జాతీయ పార్టీకి అధ్యక్షురాలిగా ఉన్నారని.. కానీ, షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టడం ప్రజలకు నచ్చలేదని తెలిపారు. చిరంజీవి పార్టీ పెట్టి మూసివేయలేదా అని ప్రశ్నించారు. 'నా లైన్లో నేను వెళ్తున్నా.. నా ప్రయత్నం నాది' అని అన్నారు. తెలంగాణ వాదమే తమ పార్టీ మొదటి లైన్ అని తేల్చిచెప్పారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు కింది స్థాయి నుంచి వచ్చినవారు కేంద్ర మంత్రులు అయ్యారని చెప్పుకొచ్చారు. కొత్త తరానికి తాను పెట్టబోయే పార్టీలో అవకాశాలు ఉంటాయని కవిత పేర్కొన్నారు..

# బాల్క సుమన్ దళిత మహిళలపై అత్యాచారం చేసినప్పుడు ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదా..!

### – మాజీ ఎస్ సి కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి



హైదరాబాద్, ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర) : ఈ మున్సిపల్ ఎన్నికల్లో కేతనపల్లి మున్సిపాలిటీ చేజారుతుందని భయంతో రాష్ట్ర మంత్రి వివేక్ పైన అతని కాన్వాయ్ పైన దాడి బాల్క సుమన్ దాడిని మాజీ ఎస్ సి కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బాల్క సుమన్ ను అరెస్ట్ చేస్తే ప్రజాస్వామ్యంలో అన్యాయం జరిగిందని అంటున్నాడు .., కానీ పోయిన ఎన్నికలకు 2018 ఎన్నికలకు ముందు ఇద్దరు దళిత మహిళలు అయిన అక్కాచెల్లెళ్లు వచ్చి.. బాల్క సుమన్ ఎన్నో ఏండ్లు గా తమ పై అత్యాచారం చేస్తున్నాడని పోలీస్ కంప్లైంట్ చేస్తే ఆ సీఐ పత్రిక విలేకరుల సమావేశం పెట్టి దళిత మహిళలు బాల్క సుమన్ లాంటి నిజాయితీపరుడ్ని అప్రతిష్టపాలు చేయడం కోసం కుట్రతో మాట్లాడుతున్నారని .. తిరిగి ఆ మహిళ ల పైనే కేసు పెట్టి, వారిని రిమాండ్ చేసిన విషయం బాల్క సుమన్ కు గుర్తులేదా..? అని ఏద్దెవా చేశారు.. ఒక మునిసిపాలిటీ పోతుందని ఇంత గా దిగజారిపోయావ్ కదా.., ఇద్దరు దళిత మహిళల జీవితాలతో ఆడుకున్న నువ్వా మాట్లాడేది ప్రజాస్వామ్యం గురించి అని సుమన్ పై విరుచుకుపడ్డారు.. మీ పార్టీ ప్రభుత్వము ఇసుక పైన కంప్లైంట్ చేసినందుకు మానకొండూరు నియోజకవర్గం లో దళిత యువకులని సంసారానికి పనికి రాకుండా కొట్టించింది మీ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. అప్పుడు నువ్వు ఏమైనా ప్రజాస్వామ్యం గురించి మాట్లాడినవా సుమన్..! ఇప్పుడు నీ కాడికి వచ్చేసరికి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్నావ్..! ఒకటొకటిగా మీ దౌర్జన్యాలు మొత్తం కూడా బయటపడతా ఉన్నాయి. అప్పుడు మీరు చేసినవి అన్ని సంసారాలు.. ఇప్పుడేమో అన్ని వ్యభిచారాలు గా కనిపిస్తున్నాయా? అని అన్నారు. చట్టం తన పని తాను చేసుకుంటు పోతది. ఎవరికి ఎవరు చుట్టం కాదు ఇక్కడ.. కచ్చితంగా పోలీసులు అప్పటి కేసుని మళ్లీ తిరిగి విచారణ ప్రారంభించాలని రాష్ట్ర పోలీసులకు విజ్ఞప్తి చేసారు. మంత్రి వివేక్ ఆ కేసుని ప్రభుత్వం మళ్లీ పునర్విచారణ జరిపేలా చూడాలని కోరారు. ఆ దళిత మహిళలు కూడా తిరిగి బయటికి వచ్చి, తమకు జరిగిన అన్యాయాన్ని మరోసారి సీఎంకు వివరించాలని విజ్ఞప్తి చేశారు. అప్పుడు ప్రజాస్వామ్యం గురించి పోలీసులు చర్చిస్తారని పిడమర్తి రవి పేర్కొన్నారు.

## తలసేమియా చిన్నారుల కోసం ఎన్ ఎస్ ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 ( విజన్ ఆంధ్ర ): తలసేమియా బాధిత చిన్నారులను ఆదుకునే ఉద్దేశంతో చీూా ఫౌండేషన్ వరంగల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించబడింది. ఛత్రపతి శివాజీ జయంతి మరియు దెంచనాల కివాన్ జన్మదినం సందర్భంగా ఫిబ్రవరి 19, 2026 గురువారం హనుమకొండ రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్‌లో ఈ రక్తదాన శిబిరాన్ని ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు నరేంద్ర నాగవెల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా రెడ్ క్రాస్ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, న్యాయవాది వద్దిరాజు గణేష్ హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, రక్తదానం ద్వారా తలసేమియా బాధితులకు పునర్జన్మను అందించవచ్చని తెలిపారు. తలసేమియా చిన్నారులకు నిరంతరం రక్తం అవసరమవుతుందని, ముఖ్యంగా వేసవి కాలంలో రక్త కొరత ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి తలసేమియా బాధితులను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు తమ రక్తాన్ని దానం చేసిన రక్తదాతలను అభినందించారు. ఈ శిబిరాన్ని నిర్వహించిన చీూా ఫౌండేషన్ అధ్యక్షుడు నరేంద్ర నాగవెల్లికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో దాదాపు 40 మంది రక్తదాతలు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ రెడ్ క్రాస్ జిల్లా కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణుగోపాల్, బిళ్ళ రమణారెడ్డి,

# సైబీరియా అతిథుల సంరక్షణ మనందరి బాధ్యత

## జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్,

ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర): సైబీరియా నుండి వేల మైళ్ల దూరం ప్రయాణించి చింతపల్లి గ్రామానికి వలస వచ్చిన అరుదైన పెయింటెడ్ స్టార్క్ (ఎర్రకాళ్ల కొంగల) సంరక్షణపై అటవీ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. ఈ మేరకు జిల్లా అటవీ అధికారి (DFO) సిద్ధార్థ విక్రమ్ సింగ్, IFS, ఎఫ్‌డీఓ కృష్ణ ప్రసాద్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరావులతో కలిసి నేడు చింతపల్లి గ్రామంలో క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. అధికారులు బైనాక్యులర్ల సహాయంతో పక్షుల ఆవాసాలను, గూళ్లు కట్టుకున్న తీరును మరియు ఆహార లభ్యతను నిశితంగా పరిశీలించారు. పక్షులు సురక్షితమైన వాతావరణంలో ఉన్నందుకు వారు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు గ్రామస్తులతో కలిసి పక్షుల వలస చరిత్ర, ప్రకృతి సమతుల్యతలో వాటి పాత్రపై చర్చించారు. ఈ సందర్భంగా డీఎఫ్ఓ మాట్లాడుతూ, పక్షుల రక్షణకు సంబంధించి గ్రామస్తులు ఈ క్రింది నియమాలను పాటించాలని కోరారు:చెట్ల నరికివేత నిషేధం: పక్షులు నివసించే చెట్లను నరకడం లేదా కొమ్మలు విరగ్గొట్టడం చట్టరీత్యా నేరం. శబ్ద కాలుష్యం వద్దు: పక్షులను భయపెట్టేలా రాళ్లు వేయడం, పెద్దగా అరవడం లేదా బాణసంచా కాల్చడం



చేయకూడదు. దూరం పాటించండి: గూళ్ల వద్ద సెల్ఫీలు దిగడం, పక్షులకు అతి సమీపంలోకి వెళ్లడం వంటివి చేయకూడదు.సమాచారం అందించండి: గాయపడిన పక్షులు లేదా నేల రాలిన గుడ్లు కనిపిస్తే వెంటనే అటవీ అధికారులకు తెలియజేయండి. చింతపల్లి చెరువు అభివృద్ధికి అటవీ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని డీఎఫ్ఓ తెలిపారు. ముఖ్యంగా చెరువు సమీపంలో ఉన్న సీఏ ల్యాండ్‌ను రాబోయే రోజుల్లో ఈ కొంగలకు మరింత అనువైన సహజ ఆవాస ప్రాంతంగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

కోతుల సమస్యను తగ్గించడంలో ప్రజల భాగస్వామ్యం కూడా కీలకమైనది: ఆహారం వేయకండి: రోడ్లపై లేదా ఇంటి ముందు కోతులకు ఆహారం వేయడం వల్ల అవి మనుషులపై ఆధారపడటం అలవాటు చేసుకుంటాయి. ఇది వాటిని మరింత దూకుడుగా మారుస్తుంది. చెత్త నిర్వహణలి : తిని పారేసిన ఆహార పదార్థాలను రోడ్లపై వేయకుండా, మూత ఉన్న డబ్బాల్లో ఉంచాలి. కోతులు రాకుండా గ్రిల్స్ వంటివి ఏర్పాటు చేసుకోవడం. ఈ సందర్భంగా డి ఎఫ్ ఓ మాట్లాడుతూ, పక్షుల ఆవాసాలకు ఎలాంటి ఆటంకం కలిగించకుండా గ్రామస్తులు సహకరించాలని కోరారు. అలాగే, స్థానిక సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ కోరిన విధంగా గ్రామంలోని కోతుల సమస్య పరిష్కారానికి అటవీ శాఖ తరపున ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, తక్షణ చర్యలు తీసుకుంటామని డీఎఫ్ఓ హామీ ఇచ్చారు. మన గ్రామాన్ని నమ్ముకుని వేల మైళ్ల దూరం నుండి వచ్చిన ఈ పెయింటెడ్ స్టార్క్ (ఎర్రకాళ్ల కొంగల) అతిథులను కంటికి రెప్పలా కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత.

# బత్తాయి సాగులో అధిక లాభాలకు మెలకువలు, మార్కెటింగ్ విధివిధానాలు ,అధ్యయనాలకు క్షేత్రస్థాయిలో సందర్శనలు చేయాలి : జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్లగొండ ఆర్ సి , ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర) : నల్గొండ జిల్లాలో బత్తాయి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించి బత్తాయి సాగు ద్వారా అధిక లాభాలు ఆర్జించేందుకు బత్తాయి సాగులో మెలకువలు, మార్కెటింగ్ విధివిధానాలు ,అధ్యయనాలు క్షేత్రస్థాయి సందర్శనలు చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. గురువారం జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా, కొండమల్లేపల్లి లోని ఉద్యాన పరిశోధన కేంద్రంలో బత్తాయి రైతుల తో నాబార్డు సహకారంతో ఏర్పాటు చేయనున్న రైతు ఉత్పాదక సంస్థల పై ఏర్పాటుచేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా బత్తాయి సాగుకు ఒకప్పుడు మంచి పేరు పొందిందని, అయితే కాలానుగుణంగా వివిధ కారణాలవల్ల జిల్లాలో బత్తాయి సాగు 41 వేలకు పడిపోయిందని అన్నారు. ఇందుకు గల కారణాలను తెలుసుకోవడమే కాకుండా ,బత్తాయి మార్కెటింగ్ విధానాలు ఎలా ముందుకు తీసుకువెళ్లాలో చర్చించాల్సిన అవసరం ఉందని అన్నారు. బత్తాయి ద్వారా మంచి దిగుబడులు సాధించి అధిక లాభాలు పొందుతున్న రైతుల క్షేత్రాలను సందర్శిం చాల్సిన అవసరం ఉందని, అంతేకాక బత్తాయిలో మంచి దిగుబడులు పొందే రైతుల సహకారం తీసుకోవాలని సూచించారు. ముందుగా జిల్లాలోని బత్తాయి రైతులందరూ భూసార పరీక్షలను చేయించుకోవాలని చెప్పారు. బత్తాయి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి సంఘటితంగా రైతు ఉత్పాదక సంస్థలు ఏర్పాటు చేయడం ద్వారా మార్కెటింగ్ అలాగే లాభాలు పొందేందుకు నాబార్డు సహకారం అందించేందుకు ముందుకు రావడంతో రైతు ఉత్పాదక సంస్థలు ఏర్పాటు చేసుకొని వాటిని సమర్థవంతంగా నిర్వహించుకోవాలని కోరారు. మండలాలలో రైతులు సంఘటితంగా ముందుకు వస్తే ఎఫ్ పి ఓ ఏర్పాటుకు నాబార్డు పరిశీలిస్తుందన్నారు.

కొండ లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సర్ రాజిరెడ్డి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో 2011 లో లక్ష పైగా ఎకరాలలో బత్తాయి పంటలు సాగయ్యాయని, ఇప్పుడది 41,000 ఎకరాలకు పడిపోయిందని,



మార్కెట్ సమస్యలు, దళారీల బెడద, తదితర కారణాలవల్ల బత్తాయి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అయితే మార్కెట్ సమస్యను తొలగించేందుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు. ఉద్యాన పరిశోధనలో భాగంగా భవిష్యత్తులో బత్తాయికి ఎదురయ్యే సమస్యలపై కూడా సైంటిస్టులు దృష్టి సారించాలని,బత్తాయి లో ఉత్తమ నిర్వహణ ఫలితాల పై రైతులకు శిక్షణ ఇవ్వాలని, విచక్షణారహితంగా పురుగు మందులు వాడకుండా అధిక దిగుబడులు సాధిస్తున్న రైతులతో ప్రదర్శన క్షేత్రాలు ఏర్పాటు చేయించి శిక్షణ ఇప్పించాలని, ఎప్పటికప్పుడు బత్తాయి రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వాలని ,సమిష్టిగా బత్తాయి సాగులో ఎదురయ్యే సమస్యలు ఎదుర్కునేందుకు లాభాలు అర్జించేందుకు రైతు ఉత్పాదక సంస్థలను ఏర్పాటు చేయడం, కోల్డ్ స్టోరేజ్ వంటి సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని, అన్నారు. జిల్లాలో బత్తాయి రైతుల సమస్యలపై పూర్తిస్థాయిలో విపులణాత్మక నివేదిక రూపొందించాల్సిందని తెలిపారు. కొండమల్లేపల్లి లోని ఉద్యాన పరిశోధన కేంద్రంలో నీటిపారుదల సౌకర్యాన్ని కల్పించాలని, అలాగే ఇతర సమస్యలను పరిష్కరించి రైతులకు ఉపయోగపడేలా చూడాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర ఉద్యాన శాఖ డైరెక్టర్ యాస్మిన్ భాష మాట్లాడుతూ నల్గొండ జిల్లాలోని బత్తాయి రైతులకు సరైన మొక్కలు లేకపోవడం, మొక్కలకు అందించే ఎరువులు సరిగా వాడకపోవడం, పంట అమ్ముకోవడంలో ఇబ్బంది వాటి వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. రైతులు సంఘటితంగా రైతు ఉత్పత్తి సంస్థగా ఏర్పడితే దానికి లైసెన్స్ వస్తుందని, అలాగే సేంద్రీయ వ్యవసాయం వల్ల లాభాలు వస్తాయని, రైతులు సేంద్రియ వ్యవసాయం, జీవ ఎరువులను వినియోగించాలని అన్నారు . జిల్లాలో బత్తాయి తోటలను పరిశీలించి రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చేందుకు ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేసే విషయం ఆలోచిస్తామని, బత్తాయిలో అభ్యుదయ రైతులను గుర్తించి ఇతర రైతులకు శిక్షణ ఇప్పించాలని అన్నారు. రాష్ట్రంలో ఎం ఐ డి హెచ్ పథకం కింద రెండు సంవత్సరాల నుండి ఉద్యాన రైతులకు సహకారం అందిస్తున్నామని, ఈ సంవత్సరం 145 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నామని తెలిపారు. బత్తాయిలో గ్రేడింగ్ పద్ధతి పాటించాలని, బత్తాయి రైతులు రైతు ఉత్పాదక సంస్థలను ఏర్పాటు చేసుకోవడంలో ఉద్యాన శాఖ తరపున సహకరిస్తామని తెలిపారు. భవిష్యత్తులో వినియోగదారులు రైతుల వద్దకే వచ్చి ఉద్యాన పంటలు కొనే విధంగా టీజీ ఆర్గానిక్ పోర్టల్ ను ఏర్పాటు చేయనున్నామని దీనిని దృష్టిలో ఉంచుకొని రైతులందరూ సేంద్రియ వ్యవసాయానికి మల్లాల్సిన అవసరం ఉందని, దీని ద్వారా భవిష్యత్తులో బత్తాయి సాగు పెరుగుతుందన్నారు. లాల్‌ఆర్గానిక్ ఫర్టిలైజింగ్ సర్టిఫికేషన్ డైరెక్టర్ కిరణ్ కుమార్, నాబార్డ్ సిజిఎం గణపతి, ప్రొఫెసర్ ఆరీఫ్ ఖాన్, తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా బత్తాయి రైతులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి పద్మా రెడ్డి వాసుదేవ రెడ్డి తదితరులు మాట్లాడుతూ బత్తాయి అమ్ముకోవడానికి ఉన్న సమస్యలను తొలగించాలని, మార్కెట్లో స్వేచ్ఛగా బత్తాయి అమ్ముకునేలా చూడాలని, బత్తాయికి ప్రత్యేకంగా సూచనలు, సలహాలు ఇచ్చేందుకు ప్రత్యేకంగా అధికారులను ఏర్పాటు చేయాలని కోరారు. నాబార్డ్ డీడీఎం వినయ్ కుమార్, ఉద్యాన శాఖ శాస్త్రవేత్తలు రాజా గౌడ్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సుభాషిని, ఉద్యాన శాఖ అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి పోచంపల్లి పట్టు వస్త్రాల సమర్పణ

### మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అందజేత

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 18 యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో అమ్మవారి కళ్యాణోత్సవం సందర్భంగా సమర్పించేందుకు పోచంపల్లి పట్టు చీరలను పద్మశాలి వృత్తిదారులు గత నెల రోజులుగా నిష్ఠా నియమాలతో ప్రత్యేక మగ్గాలపై నేసి సిద్ధం చేశారు. బుధవారం భూదాన్ పోచంపల్లి పద్మశాలి మహాజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక మార్కండేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మేళతాళాల నడుమ ఊరేగింపుగా పట్టు వస్త్రాలను యాదాద్రి దేవాలయం ఈవో భాస్కరరావుకు మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు పట్టు వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మహాజన సంఘం ఉపాధ్యక్షులు భోగ నరసింహ, అంకం మురళి, ప్రధాన కార్యదర్శి భారతరత్నం, సహాయ కార్యదర్శి కడివేరు చంద్రమౌళి, సభ్యులు గంజి అంజయ్య, కర్నాటి అంజమ్మ, గుండు పాండు, సురపల్లి రవీందర్, మార్కండేయ స్వామి దేవాలయం మాజీ అధ్యక్షుడు బడుగు చండికేశ్వర్, యాదాద్రి భువనగిరి జిల్లా ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ జిల్లా అధ్యక్షుడు భోగ చంద్రశేఖర్, పద్మశాలి కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, ప్రధాన కార్యదర్శి అంకం యాదగిరి, సహాయ కార్యదర్శి గుర్రం కృష్ణ, కోశాధికారి ఇంజమూరి యాదగిరి, మాజీ కోశాధికారి మంగళపల్లి రాజ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న గోపాల్ నాయక్

### పేద మహిళకు ఇంటి పైకప్పు కోసం ఆర్థిక సాయం



రంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 19(విజన్ ఆంధ్ర):గెలుపోటములతో సంబంధం లేకుండా నిరుపేదలకు సాయం చేయడమే తన లక్ష్యమని దాత రాత్లావత్ గోపాల్ నాయక్ మరోసారి నిరూపించుకున్నారు. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం పోల్కొని గుట్ట తండాకు చెందిన రమావత్ రూక బాయి అనే మహిళ తన ఇంటి పైకప్పు నిర్మించుకోలేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఆయన, తక్షణమే స్పందించి ఆమెకు అవసరమైన సిమెంట్ బస్తాలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా రాత్లావత్ గోపాల్ నాయక్ మాట్లాడుతూ.. రాజకీయాల్లో గెలిచినా ఓడినా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం నాలో ఎప్పుడూ ఉంటుందని, నా వంతు సహాయంగా రూక బాయి కుటుంబానికి ఈ చిన్న తోడ్పాటును అందించాను అన్నారు. భవిష్యత్తులో కూడా తండా ప్రజల కష్టాల్లో పాలుపంచుకుంటాను అని ఆయన తెలియజేశారు. తమ కష్టాన్ని గుర్తించి ఆదుకున్న రాత్లావత్ గోపాల్ నాయక్ కు రమావత్ రూక బాయి కుటుంబ సభ్యులు, తండా వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# పశువికాస్ డే ద్వారా 'సర్వోత్తం సేవ'లో ముందంజ

## -ఎస్.ఎం.ఎఫ్.జి ఇండియా క్రెడిట్ సీఈఓ రవి నారాయణన్

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర) : దేశంలోని ప్రముఖ ఎన్.బి.ఎఫ్.సిలలో ఒకటైన ఎస్ఎంఎఫ్ జి ఇండియా క్రెడిట్, దాని ప్రధాన పశువుల సంక్షేమం, గ్రామీణ జీవనోపాధి కార్యక్రమం అయిన పశు వికాస్ దినోత్సవం(పీవీడి) యొక్క 8వ ఎడిషన్‌ను విజయవంతంగా నిర్వహించినట్లు ఎస్.ఎం.ఎఫ్.జి ఇండియా క్రెడిట్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ రవి నారాయణన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో పశు వికాస్ దినోత్సవం 47 ప్రదేశాలలో నిర్వహించామని తెలిపారు. మొత్తం 8,350 కి పైగా పశువులకు అవసరమైన ఆరోగ్య సంరక్షణ సేవలను ఉచితంగా అందించిన ఈ కార్యక్రమం 2,300కి పైగా గృహాలకు ప్రయోజనం చేకూర్చిందన్నారు. 'సర్వోత్తమ సేవ, పశు, పరివార్ ఔర్ ప్రగతి' అనే ఇతివృత్తంతో ప్రారంభించబడిన ఈ కార్యక్రమం, పశువుల ఆరోగ్యం, కుటుంబ శ్రేయస్సు, స్థిరమైన పురోగతిని బలోపేతం చేయడం ద్వారా సమగ్ర గ్రామీణ అభివృద్ధికి సంస్థ యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించిందని తెలిపారు. 2014లో



ప్రారంభించి 1.55 లక్షలకు పైగా గ్రామీణ జీవితాలను సానుకూలంగా ప్రభావితం చేసిందని చెప్పారు. వీటిలో సుమారు 1.4 లక్షల పశువులకు ఉచిత చికిత్స, 14 వేల మందికి పైగా వ్యక్తులకు ఆరోగ్య సంరక్షణ సహాయం అందించినట్లు చెప్పారు.

# ఆపదలో ఆదుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ..

సూర్యాపేట ఫిబ్రవరి 19:(విజన్ ఆంధ్ర)ఆపదలో ఆదుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రం పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో వారి ముఖ్య అనుచరుడు ధర్మ నాయక్ భార్య చిన్న వయస్సులో మరణించారు. వారికి సొంతంగా లక్ష రూపాయల విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపిన సూర్యపేట ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. గ్రూప్ లకు తావు లేకుండా అందరూ కలసి సమిష్టి గా పని చేసి 48 వార్డులలో 31 వార్డుల్లో కాంగ్రెస్ అద్భుతమైన విజయాన్ని అందుకుందన్నారు. మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఎన్ని ఎత్తులు వేసిన కేవలం బిఆర్ఎస్ 11 సీట్లలను మాత్రమే గెలుచుకుందని తెలిపారు. త్వరలో మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ,బీసీలకు పదవులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, అధికార ప్రతినిధి ధరావత్ వెంకన్న నాయక్, ముదిరెడ్డి రమణారెడ్డి, కౌన్సిలర్స్ భైరబోయిన శ్రీనివాస్, పిల్లల భవాని రమేష్, నామ అరుణ ప్రవీణ్, జ్యోతి కరుణాకర్, గుణగంటి హేమ వంశీ, నాయకులు తండూ శ్రీనివాస్, వల్దాస్ దేవేందర్, నిమ్మల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# యువతి పై సుత్తితో ప్రేమోన్మాది దాడి..

సూర్యాపేట ఫిబ్రవరి 19:(విజన్ ఆంధ్ర)సూర్యాపేట జిల్లా కేంద్రంలో దారుణ ఘటన చోటు చేసుకుంది. పట్టణంలో ప్రేమోన్మాది రెచ్చిపోయాడు.ప్రియురాలు దూరం పెడుతోందని ఆగ్రహంతో యువకుడు ఆమెపై సుత్తితో దాడి చేసిన సంఘటన సంచలనం రేపుతుంది.యువతి తనతో మాట్లాడడం మానేసిందనే కారణంతో కోపంతో ఉన్మాదంగా మారిన నిందితుడు.గురువారం స్నేహనగర్ లో యువతి నివాసం ఉంటుండగా ఆమె ఇంట్లోకి దూరి తలపై సుత్తితో దాడి చేశాడు. యువతి తీవ్రంగా గాయపడగా స్థానికులు వెంటనే స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అయితే పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడ నుండి హైదరాబాద్ వెళ్తున్న మధ్య లో మరణించినట్లు తెలిపారు. దాడి చేసిన అనంతరం స్థానికులు నిందితుడిని పట్టుకుని స్థంభానికి కట్టి దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు.ఇదిలా ఉంటే అలుగునూరు గ్రామానికి చెందిన యువతి,లింగంపల్లి గ్రామానికి చెందిన యువకుడు ఇద్దరూ పక్కపక్కన గ్రామాలకు చెందినవారేనని తెలుస్తోంది. ఎనిమిదేళ్లుగా ఇద్దరూ ప్రేమించుకుంటున్నట్టు సమాచారం.యువతి తల్లీదండ్రులు వారి పెళ్లికి నిరాకరించారు.ఈ విషయంపై పెద్ద మనుషులలో పంచాయతీ కూడ నిర్వహించారు.గత కొంతకాలంగా యువతి ఒంటరిగా



సూర్యాపేటలోనే ఉంటున్నట్టు తెలుస్తోంది. ప్రేమోన్మాది దాడితో సూర్యాపేటలో ఒక్కసారిగా భయాందోళనకర వాతావరణం నెలకొంది. ఇక నిన్న హైదరాబాద్ వనస్థలిపురంలోనూ ఇలాంటి దారుణమే చోటు చేసుకుంది. విడాకులు ఇచ్చి మరో పెళ్లి చేసుకుందని మాజీ భర్త మహిళ నివాసానికి వచ్చి దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన మహిళ అక్కడిక్కడే మరణించింది. ఈ ఘటన మర్చిపోకముందే రాష్ట్రంలో మరో దారుణం చోటు చేసుకుంది.సంఘటన జరిగిన స్థలానికి వెళ్లిన పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో భరోసా ఆధ్వర్యంలో కన్వర్జెన్స్ సమావేశం

కొత్తగూడెం టౌన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంలో భరోసా ఆధ్వర్యంలో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు , డిఎల్ఎస్ఏ కార్యదర్శి బి . రాజేందర్ , అదనపు ఎస్పీ మల్లయ్య స్వామి , డీఎస్పీ కొత్తగూడెం ఆది నారాయణ , ఆర్ఎంఓ డా. రమేష్ , డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రసాద్ , జిల్లా ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ అధికారి స్వర్ణ లత , డీఈఓ నాగ లక్ష్మీ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, చైల్డ్‌లైన్, సఖి, స్వధార్ సెంటర్లు, ఉమెన్ హబ్ ప్రతినిధులు, భరోసా సెంటర్ బృందం మరియు ఇతర సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.సమావేశంలో అధికారులు తమ సూచనలు, అభిప్రాయాలు వెల్లడించారు. ముఖ్యంగా పోక్సో కేసుల దర్యాప్తు మరియు విచారణలో శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడం, బాధితులకు సమగ్ర సహాయ సేవలు అందించడం, వైద్య పరీక్షలను వేగవంతం చేయడం, మరియు మొత్తం ప్రక్రియను బాలల అనుకూలంగా నిర్వహించడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఇటీవలి కాలంలో ప్రేమ పేరుతో ఇంటి నుండి వెళ్లిపోతున్న ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో, పోక్సో మరియు అత్యాచార చట్టాలపై, వాటి శిక్షలు మరియు భవిష్యత్ జీవితంపై వాటి ప్రభావం గురించి విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని అధికారులు ప్రస్తావించారు. ముఖ్యంగా పాఠశాలలు మరియు కళాశాలల్లో బాలురకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు.అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తే ఇలాంటి కేసులను తగ్గించడం మాత్రమే కాకుండా, బాధితులకు త్వరితగతిన న్యాయం అందించవచ్చని సమావేశంలో వెల్లడించారు

# రైతు బజారులో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర) : రైతుల సౌకర్యార్థం రైతు బజారులో మౌలిక సదుపాయాలు కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. గురువారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని రైతు బజారును ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు, విక్రయదారులతో రైతు బజారులోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వేసవి, వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని కనీస వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. రైతు బజారులో టాయిలెట్లు, షెడ్ల ఏర్పాటుతోపాటు నీటి సౌకర్యం కల్పించాలని అధికారులకు సూచించారు. వర్షపు నీరు రైతు బజార్ లోకి రాకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. కలెక్టర్



తో పాటు అదనపు కలెక్టర్ సుధీర్, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య, వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమేష్, మార్కెటింగ్ అధికారి సారంగపాణి, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# లాంగ్వేజ్ ప్రొఫిషియన్సీ ఎక్సలెన్స్ అవార్డ్స్-26కు ప్రొ.మొసరథ్ జహాన్




హైదరాబాద్, ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర) : ప్రపంచ మాతృభాష దినోత్సవ సందర్భంగా లాంగ్వేజ్ ప్రొఫిషియన్సీ ఎక్స లెన్స్ అవార్డ్స్-2026 కు ప్రొ.మొసరథ్ జహాన్ ఉర్దూ శాఖ అధిపతి మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ నుండి ఉర్దూలో ఎంపిక చేసినట్లు తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫోరం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 21న ఉదయం 10 గంటలకు నాంపల్లిలోని ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాల సెమినార్ హాలులో ఈ అవార్డ్స్-2026 తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ అయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొ.వి.బాలకిష్టా రెడ్డి, ప్రముఖ విద్యావేత్త లయన్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, డైరెక్టర్ లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పన్ లయన్ ప్రేమ్ చెంద్ మునోత్ జైన్ చేతుల మీదుగా అందజేయనున్నట్లు తెలిపారు.

# జిల్లా కేంద్ర గ్రంథాలయానికి రేణుక చౌదరి రూ.10 లక్షల విరాళం



ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర)కొత్తగూడెం జిల్లా కేంద్ర గ్రంథాలయ ప్రహరీ గోడ నిర్మాణం నిమిత్తం రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి రూ.10 లక్షలను విరాళాన్ని అందజేశారు చేశారు. గ్రంథాలయ అభివృద్ధి కోసం సహాయం కోరగా, ఆమె వెంటనే స్పందించి ఈ మొత్తాన్ని అందజేయడం పట్ల గ్రంథాలయ వర్గాలు కృతజ్ఞతలు తెలియజేశాయి. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ విద్యాభివృద్ధి పట్ల ఉన్న ఆసక్తి, నిరుద్యోగ యువత మరియు విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తన వంతు బాధ్యతగా ఈ సహకారం అందించారని తెలిపారు. ప్రహరీ గోడ నిర్మాణంతో గ్రంథాలయానికి భద్రత పెరిగి, పాఠకులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. అనంతరం కార్యదర్శి కే. కరుణ కుమారి హర్షం వ్యక్తం చేస్తూ రేణుకా చౌదరి ఉదారతకు కొత్తగూడెం ప్రజలు, పాఠకులు రుణపడి ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ ఇంచార్జ్ ఎం. నవీన్ కుమార్, గ్రంథపాలకురాలు జీ. మణి మృదుల,విద్యార్థినీ విద్యార్థులు కూడా ఈ సహాయంపై ఆనందం వ్యక్తం చేశారు.

# 122 ఏండ్ల తర్వాత తెరుచుకోనున్న 'కోణార్క్' గర్భ గుడి



కోణార్క్ : ఒడిశాలోని 13వ శతాబ్దపు కోణార్క్ సూర్య దేవాలయ గర్భ గుడిలోకి త్వరలో భక్తులు ప్రవేశించే అవకాశం రానున్నది. ప్రస్తుతం ఆ స్థలం ఇసుకతో నిండి ఉంది. దాన్ని ఇప్పుడు తొలగిస్తున్నారు. ఆలయం వెనుక ఉన్న 15 అడుగుల ఎత్తయిన గోడ కూలిపో కుండా నిరోధించడానికి బ్రిటిష్ పాలకులు 1903-04లో గర్భ గుడిని వేల టన్నుల ఇసుకతో నింపారు. జగ్‌మోహన్ హాల్‌గా పిలిచే ఈ ప్రాంతంలోకి శతాబ్దం పాటు ఎవరూ ప్రవేశించలేదు. తాజాగా భారత పురావస్తు శాఖ, ఐఐటీ మద్రాస్ నిపుణులతో కూడిన బృందం ఈ ఇసుకను తొలగించే పని చేపట్టింది. మొత్తం ఇసుకను తరలించడానికి మూడు నెలలు పడుతుందని ఓ పురావస్తు శాఖ అధికారి తెలిపారు. ఇసుకను తరలించిన తర్వాత లోపలి గోడల పటిష్ఠతను పరిశీలించి గుడి పునర్ నిర్మాణంపై ఓ నిర్ణయం తీసుకోనున్నారు.

# బానుక నర్మాదాను సన్మానించిన ఎంపి ఈటల

సికింద్రాబాద్: కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ గా మరోసారి పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న, బానుక నర్మదా మల్లికార్జున్ కు, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ హాజరై ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడు తూ... సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతంలో తక్షణమే ఎన్నికలు నిర్వహించిప్రజల చేత ఎన్నుకోబడినపాలక మండలిఏర్పాటు చేయా లని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించాలంటే ప్రజాప్రతినిధులు ఉండాలన్నారు. కేవలం సికింద్రాబాద్ కంటోన్మెంట్ లోనే మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న అన్ని కంటోన్మెంట్లలో ఎన్నికలు పెండింగ్ ఉన్నాయని, దేశవ్యాప్తం గా కంటోన్మెంట్ ప్రాంతాల్లో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించి పారదర్శక పరిపాలనను అమలు చేయాలని బీజేపీ పునరు ద్ఘాటించిందాని, ఈటల రాజేందర్ స్పష్టంచేశారు. బోర్డు నామినేటెడ్ మెంబర్ భానుక నర్మదా మల్లికార్జున్ మాట్లాడుతూ... మరోసారి తనకు నామినేటెడ్ పదవిని అప్పజెప్పిన ఎంపీ ఈటల రాజేందర్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బిజెపి అధిష్టానానికి ఆమె ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే ద్వేయంగా ముందుకు వెళ్తానని ఆమె తెలిపారు.

# భవన నిర్మాణం పనులు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 ( విజన్ ఆంధ్ర ) : పాఠశాలలు, స్వయం సహాయక సంఘాల భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారము వీడియో కాన్ఫరెన్సు హాలు నుండి అన్ని మండలాల ఏం పి డి ఓ లతో సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో కంపౌండ్ వాల్ నిర్మాణ పనులు , పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధి, మహిళల సాధికారతకు తోడ్పడే స్వయం సహాయక సంఘాల భవన నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగాలని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మన ఊరు "మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో తరగతి గదులు, శౌచాలయాలు, తాగునీటి సదుపాయాలు, కాంపౌండ్ వాల్స్ వంటి మౌలిక వసతుల పనులు త్వరగా పూర్తి చేయాలనీ ఆదేశించారు. పాఠశాల ప్రాంగణాన్ని సురక్షితంగా ఉంచడం, అనధికార ప్రవేశాలను నిరోధించడం, విద్యార్థులకు సురక్షితమైన వాతావరణం కల్పించడం ప్రధాన లక్ష్యంగా ఈ నిర్మాణాలు చేపట్టాలని, అన్ని సౌకర్యాలు కలిపించడం వల్ల పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెరగడంతో పాటు, తల్లిదండ్రుల్లో విశ్వాసం మరింత బలపడుతుందని అన్నారు. అదేవిధంగా మహిళల ఆర్థిక స్వావలంబనను పెంపొందించేందుకు స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక భవనాల నిర్మాణం చేపట్టబడిందని, ఈ భవనాలలో సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, ఆదాయోపాధి కార్యకలాపాలకు ఉపయోగపడనున్నాయని, గ్రామీణ ప్రాంతాల్లో మహిళల భాగస్వామ్యం మరింత బలపడుతుందని, నిధులు మంజూరై మొదలు పెట్టని భవన నిర్మాణ పనులను ప్రారంబించాలని అన్నారు. అధికారుల సమన్వయంతో నిర్మాణ పనులు నిర్దిష్ట గడువులో పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని , పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించి, పారదర్శకతతో అమలు చేయాలని అన్నారు. పనుల పురోగతి పై మండలం వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్, జిల్లా పంచాయతి అధికారి జయసుధ, జిల్లా విద్యా శాఖాదికారి రేణుకా దేవి, పంచాయతి రాజ్ ఇ ఇ ఉమేష్ కుమార్, అన్ని మండలాల ఎం పి డి ఓ లు, ఎం పి ఓ లు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ మరియు ఇండస్ట్రియల్ పార్క్ ప్రాజెక్టులపై ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం

## - పాల్గొన్న ఎమ్మెల్యే,ఎంపీ



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19, (విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తో ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ మరియు ఇండస్ట్రియల్ పార్క్ ప్రాజెక్టులపై ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్ , ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడెం నగేష్ పాల్గొన్నారు. సమీక్షలో భాగంగా ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ మాస్టర్ ప్లాన్, రైతుల భూముల సేకరణ ప్రక్రియ, ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి పనుల పురోగతి తదితర అంశాలపై విస్తృతంగా చర్చించబడింది. ఈ ప్రాజెక్టుల అమలుతో జిల్లాలో ఆర్థికాభివృద్ధి, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొని అవసరమైన వివరాలను సమర్పించారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వేగవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.

# భారతమాత ముద్దుబిడ్డ మరాఠా సామ్రాజ్య స్థాపకులు శ్రీశ్రీశ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ చేసిన

## బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ..!!

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామంలో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీశ్రీశ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని గ్రామస్థులతో కలిసి ఆవిష్కరించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అనంతరం ఆయన మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ చేసిన పోరాటం యావత్ ప్రపంచానికే ఒక మార్గదర్శనం అని అన్నారు చత్రపతి శివాజీ మహారాజ్ వీరత్వాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని సమ సమాజా నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాల అరికట్టుకు కట్టుదిట్ట చర్యలు

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర):జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి రహదారుల భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్ష నిర్వహించి, ప్రమాదాలకు గల కారణాలు నివారణ చర్యలపై విస్తృతంగా చర్చించారు. జిల్లా వ్యాప్తంగా 38 బ్లాక్ స్పాట్లు 62 ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రదేశాలను గుర్తించినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ాతీయ రహదారి 30లో చంద్రుగొండ మండలం తిప్పనపల్లి యూ-టర్న్ వద్ద ఐదు ప్రమాదాలు నమోదైన నేపథ్యంలో వాటి కారణాలను సమగ్రంగా పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. త్రీ ఇంక్లైన్ అశ్వరావుపేట నారావారిగూడెం ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపం సుజాతనగర్ చుంచుపల్లి అశ్వాపురం, మణుగూరు దుమ్ముగూడెం తదితర ప్రాంతాల్లో జరిగిన ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి నెలలో ఇప్పటివరకు 24 ప్రమాదాలు నమోదైనట్లు వెల్లడిస్తూ వాటి కారణాలను విశ్లేషించి తక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. మణుగూరు ఇల్లందు అశ్వరావుపేట కొత్తగూడెం భద్రాచలం ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ కోసం ఆటోమేటిక్ ట్రాఫిక్ సిగ్నల్స్, జీబ్రా లైన్స్ సైన్ బోర్డులు సూచికల ఏర్పాటు కోసం అవసరమైన నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రతి నెల జిల్లాలో నమోదవుతున్న ప్రమాదాల వివరాలను పోలీస్ రవాణా మరియు వైద్యశాఖల సమన్వయంతో సేకరించి నేషనల్ హైవే ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రమాదాలలో మృతిచెందిన వారి వివరాల ఆధారంగా అత్యవసర వైద్యసేవలను బలోపేతం చేయాలని సూచించారు. అశ్వరావుపేట పరిధిలో అంబులెన్స్ ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దమ్మపేట అల్లపల్లి అన్నపురెడ్డిపల్లి రహదారులపై బోలార్డుల ఏర్పాటు, రోడ్డు ఇరువైపులా పిచ్చి మొక్కల తొలగింపు చేపట్టాలని సూచించారు. వర్షాకాలానికి ముందు జిల్లా వ్యాప్తంగా రహదారుల మరమ్మత్తులు పూర్తి చేయాలని, మణుగూరు ప్రధాన రహదారిపై గుంతలు పూడ్చే పనులు తక్షణం చేపట్టాలని ఆదేశించారు. ఎన్‌సిసి విద్యార్థులతో నెలలో రెండుసార్లు రహదారి భద్రతపై అవగాహన ర్యాలీలు నిర్వహించాలని, పాఠశాలలు, కళాశాలలో ఓవర్ స్పీడ్ వల్ల జరిగే ప్రమాదాలపై వీడియో ఆధారిత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. రహదారి నిర్మాణాలకు పెండింగ్‌లో ఉన్న అటవీ శాఖ అనుమతులపై నివేదిక అందించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా స్థాయి మాదకద్రవ్య నియంత్రణ కమిటీ సమావేశం నిర్వహించారు. మాదకద్రవ్యాల నియంత్రణ అక్రమ రవాణా సాగు వినియోగాన్ని అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. చెక్‌పోస్టుల వద్ద అత్యాధునిక సాంకేతిక పరికరాలతో నిశిత తనిఖీలు నిర్వహించేందుకు అవసరమైన యంత్రాల ఏర్పాటుపై నివేదికలు సమర్పించాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగదారులను గుర్తించి డి-అడిక్షన్ సెంటర్లకు తరలించి తగిన కౌన్సిలింగ్ అందించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏరియా ఆసుపత్రుల్లో డి-అడిక్షన్ సెంటర్ల ఏర్పాటు చర్యలు చేపట్టాలని తొలి దశలో కొత్తగూడెం ఏరియా ఆసుపత్రిలో డి-అడిక్షన్ సెంటర్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. పోలీస్ శాఖ నిర్వహిస్తున్న చైతన్యం కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో చేపట్టి ప్రజలను భాగస్వామ్యం చేసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో గుడుంబా తయారీ, వినియోగాన్ని అరికట్టేందుకు కట్టుదిట్టమైన తనిఖీలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, సిపిఓ సంజీవరావు,ఎక్సైజ్ సూపరింటెంట్ జానయ్య, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా,ఆర్ అండ్ బి ఈఈ నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ శాఖ ఈఈ శ్రీనివాస్ వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, మిషన్ భగీరథ ఈ ఈ లు తిరుమలేష్, నళిని జిల్లా రవాణా శాఖ అధికారి, పోలీస్ శాఖ అధికారులు అటవీశాఖ అధికారులు మున్సిపల్ కమిషనర్లు నేషనల్ హైవేస్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ బోర్డు భేటిని బహిష్కరించిన ఎమ్మెల్యే శ్రీగణేష్

సికింద్రాబాద్: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కంటోన్మెంట్ బ్రిగేడియర్ రాజీవ్ , మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్,సి ఈ వో అరవింద్ కుమార్ ద్వివేది హాజరయ్యారు. ఈ సమావేశంలో కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలుగా రెండవసారి భానుక నర్మద ప్రమాణస్వీకారం చేశారు. ఇటీవల నామినేటెడ్ సభ్యురాలు పదవీకాలం ముగిసిన నేపథ్యంలో తిరిగి రెండోసారి గెజిట్ విడుదల కావడంతో మరోసారి నామినేటెడ్ సభ్యురాలుగా ప్రమాణస్వీకారం చేశారు. కంటోన్మెంట్లో ప్రజాస్వామ్యం ఖూనీ చేస్తూ ఎన్నికల నిర్వహించకుండా నామినేటెడ్ పద్ధతిని కొనసాగిస్తున్న కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ కంటోన్మెంట్ బోర్డ్ సమావేశాన్ని బహిష్కరించారు. కంటోన్మెంట్ ప్రాంతాన్ని జిహెచ్ఎంసి లో విలీనం చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని ఇచ్చి సమావేశం బహిష్కరించినట్లు శ్రీ గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ మాట్లాడుతూ కంటోన్మెంటు బోర్డుకు ఎన్నికలు నిర్వహించాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. బోర్డుకు ఎన్నికలు జరిగితే ప్రజలకు పరిపాలన సౌలభ్యంగా మారుతుందని అన్నారు. దేశంలోనే ఉన్న వివిధ కంటోన్మెంట్లలో భిన్నమైన పరిస్థితులు ఉన్నాయని ఎన్నికలు తాత్సారం కావడానికి పలు కారణాలు ఉన్నాయని అన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు దేశంలోనే అత్యధికంగా పౌరులు ఉన్న ప్రాంతంగా ఉన్నప్పటికీ ఇప్పటికీ మౌలిక వసతుల కల్పనలో వెనుకబడిందన్నారు. అత్యధిక జనాభా ఉన్న కంటోన్మెంట్‌ను మిలిటరీ ప్రాంతం గాపరిగణించకుండా అధికారులుప్రజల అవసరాలనుతీర్చాలని అన్నారు.

# శాలిగౌరారం మండల కేంద్రంలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి



శాలిగౌరారం, ఫిబ్రవరి 19(విజన్ ఆంధ్ర): శాలిగౌరారం మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు బీజేపీ జిల్లా నాయకులు జమ్ము రమేష్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశభక్తి గీతాల మధ్య కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ మేరకు నేతలు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలు యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. సమాజ అభ్యున్నతికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోడ రాజు, గోని గణేష్, ఆకుల రవి, రెబ్బ ఉమేష్, పడాల ఆదిత్య, గుడాపురి భాస్కర్, నూతి హరి, చిత్తలూరి సాయి, గణేష్, అరుణ్, శివ, వినయ్, ఉపేందర్, అరవింద్, లోకేష్, రాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎస్సీ సెల్ అట్రాసిటీ కమిటీ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించిన.. ఎస్సీ సెల్ జిల్లా నాయకులు



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19, (విజన్ ఆంధ్ర) హైదరాబాదులో రాష్ట్ర ఎస్సీ సెల్ అట్రాసిటీ కమిటీ చైర్మన్ దబ్బేట రమేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన అదిలాబాద్ జిల్లా ఎస్సీ సెల్ నాయకులు.. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు లింగంపల్లి చంద్రయ్య, ఎస్సీ సెల్ అట్రాసిటీ కమిటీ చైర్మన్ మల్యాల అంజయ్య , ఆర్టిఏ నెంబర్ దూట రాజేశ్వర్, జైనథ్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బిక్కి గంగన్న , సీనియర్ నాయకులు ప్రభాకర్ తదితరులు పాల్గొనడం జరిగింది

# జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక నిఖీలు

## నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై కేసులు నమోదు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని హెచ్చరిక




కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర): ట్రాఫిక్ నిబంధనల అమలులో భాగంగా జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. నంబర్ ప్లేట్లు లేకుండా, తప్పుడు నంబర్ ప్లేట్లతో రోడ్లపై సంచరిస్తున్న వాహనాలను గుర్తించి పలు ద్విచక్ర వాహనాలపై కేసులు నమోదు చేశారు. మోటార్ వాహనాల చట్టం ప్రకారం సరైన రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని పోలీసులు స్పష్టం చేశారు. ముఖ్యంగా హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్లు (హెచ్ఎస్ఆర్పీ) తప్పనిసరిగా అమర్చుకోవాలని వాహనదారులకు సూచించారు. నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు లేదా నేరాల సమయంలో వాహనాలను గుర్తించడం కష్టమవుతుందని అధికారులు తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా ప్రతి వాహనదారుడు చట్ట నిబంధనలు కచ్చితంగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జీడిమెట్ల టాపిక్ సిఐ వి. నర్సింహా రావు మాట్లాడుతూ, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించే వారిపై ఇలాంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని హెచ్చరించారు. రోడ్డు భద్రత కోసం పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు.

# మీ - సేవ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి

## -జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర):వివిధ రకాల ధ్రువపత్రాల కొరకు మీ - సేవ ద్వారా వచ్చిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి క్షుణ్ణంగా పరిశీలించాలని కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో మండల గిర్దవార్ల కు , గ్రామ పాలన అధికారులకు మీ - సేవా మొబైల్ వెరిఫికేషన్ యాప్ నిర్వహణపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మీసేవ ద్వారా వచ్చే ఆదాయ ధ్రువీకరణ పత్రం దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. మీ సేవ మొబైల్ వెరిఫికేషన్ యాప్ ఈ నెల 25వ తేదీ నుండి అమలులోకి రానుందని, వ్యవస్థలో వస్తున్న మార్పులకు అనుగుణంగా సంసిద్ధంగా ఉండాలని తెలిపారు. గ్రామ పాలన అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని, పాలనలో పారదర్శకంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ గౌతమ్ రాజు, జిల్లా మేనేజర్, సమన్వయకర్తలు పాల్గొన్నారు.

## శివాజీ జయంతి సందర్భంగావిద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల బ్రాహ్మణ వాడ లో బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో శివాజీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.. అనంతరం స్కూల్ విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అబ్దుల్ అజీజ్, ఉపాధ్యక్షుడు పాలకొండ శ్రీకాంత్ ధమ్మ కీర్తి ఆసిఫ్ అలీ, గోపి, ముఖ్య అతిథి సంతోష్ మహమ్మద్ షఫీ పాల్గొనగా.....పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. అపర్ణ . మాట్లాడుతూ... బెస్ట్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు ఇప్పటివరకు పాఠశాలలో పుస్తకాలు పెన్నులు కంపక్షులు బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది శివాజీ జయంతి సందర్భంగా కూడా పాఠశాలలో వందకు పైగా విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు అన్నారు... ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వనజ, వాణి, సుప్రియ, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు


## కోర్టుకు నకిలీ పత్రాలు సమర్పించిన డీసీ రాజుపై విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలి

### మల్కాజిగిరి జోనల్ కమిషనర్‌కు...బాధితుడు రాజు ఫిర్యాదు



మల్కాజిగిరి, ఫిబ్రవరి 19, (విజన్ ఆంధ్ర) : మల్కాజ్‌గిరి జోన్ పరిధిలోని యాప్రాల్ ప్రాంతంలో భవన నియమావళి (బీపీఎస్) సంబంధిత వ్యవహారంలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ జి. రాజు నిర్వాకంపై ఓ బాధితుడు గురువారం ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు. ఈ విషయమైఅప్పటి మల్కాజిగిరి డీసీ రాజు, కోర్టుకు నకిలీ పత్రాలు సమర్పించి, కోర్టును తప్పుదారి పట్టించారని ఆయనపై తగిన చర్యలు తీసుకోవాలని బాధితుడు ,జోనల్ కమిషనర్‌కు అందజేసిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. బాధితుడు యాప్రాల్‌లోని రాఘవ కళ్యాణ ఎస్టేట్స్ నివాసి రాజు (47) తెలిపిన వివరాలిలా ఉన్నాయి, హౌస్ నంబర్ 5-9-48/3 భవనానికి సంబంధించిన వివాదంలో తాను హైకోర్టులో డబ్ల్యూ.పి. నం. 33667/2023 దాఖలు చేశానని తెలిపారు. ఈ కేసులో ప్రతివాదుల తరఫున 14-02-2024న దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్‌లో భవన స్థితిగతులపై తప్పుడు సమాచారం ఇచ్చి, ఇతర భవనం (హెచ్.నెం. 3-110/3)కు సంబంధించిన బిపిఎస్ ప్రొసీడింగ్స్ (చీఫ్. బీపీఎస్/3727/సీఐఆర్.నెం.16/ఎన్ జెడ్/జీహెచ్ ఎంసీ/2008)ను ఉద్దేశపూర్వకంగా చూపించారని ఆరోపించారు.అలాగే, 2, 3వ అంతస్తుల యజమానులతో కలిసి అధికారులు కుమ్మక్కై వాస్తవాలకు విరుద్ధంగా రికార్డులు రూపొందించారని తన ఫిర్యాదులో ఆయన తెలిపాడు. 18 ఏళ్ల తర్వాత మొదటిసారి మరమ్మతులు, పెయింటింగ్ చేసిన భవనాన్ని వేరే విధంగా చూపిస్తూ కోర్టును తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరిగిందని బాధితుడు ఆరోపించాడు. ప్లానింగ్ కాపీలో కూడా అక్రమ ముద్రణలు ఉన్నాయని, బిపిఎస్ వివరాలను తారుమారు చేసి ఉపయోగించినట్లు తన వద్ద ఆధారాలు ఉన్నాయన్నారు.ఇదే విషయమై గతంలో పలుమార్లు జీహెచ్ఎంసీ అధికారులకు తాను ఫిర్యాదులు చేసినప్పటికీ, ఎలాంటి చర్యలు తీసుకో లేదని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులపై ఆర్టీఐ ద్వారా కూడా సమాచారం కోరినట్లు తెలిపారు. అయినప్పటికీ అధికారులు నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారని ఆరోపిం చారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ కమిషనర్ జి. రాజు పాత్రపై సమగ్ర విచారణ జరిపి, నకిలీ పత్రాలు కోర్టుకు సమర్పించిన అంశంపై కఠిన చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్‌కు వినతిపత్రంతో పాటు కౌంటర్ కాపీ, అక్రమంగా ముద్రించిన ప్లానింగ్ కాపీ, బిపిఎస్ వివరాలు, ఆర్టీఐ అంగీకార పత్రాలను జతపరిచి సమర్పించినట్లు తెలిపారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద వివాదంగా మారే అవకాశం ఉందని బాధితుడు హెచ్చరించారు.

## మండల స్థాయి భౌతిక శాస్త్ర ప్రతిభా పరీక్షలో ఆరెంద ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి ప్రతిభ



మంథని ఫిబ్రవరి 19 : మంథని మండలంలో నిర్వహించిన మండల స్థాయి భౌతిక శాస్త్ర ప్రతిభా పరీక్షకు మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో శాస్త్ర విజ్ఞానంపై ఆసక్తి పెంపొందించడం, ప్రతిభావంతులను గుర్తించడం లక్ష్యంగా ఈ పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్షలో ఆరెంద ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి (ఇంగ్లీష్ మీడియం) చదువుతున్న తిప్పని ఆకాశ్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. మొత్తం 50 మార్కులకు గాను 44 మార్కులు సాధించి మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చాడు. ఆకాశ్ సాధించిన విజయంపై పాఠశాల హెచ్‌ఎం ఈదులపల్లి నరసింహారావు,

## గోప్లాపూర్ గ్రామంలో భవాని సంఘం యూత్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ

కొల్లాపూర్ ఫిబ్రవరి 19 : (విజన్ ఆంధ్ర)మొఘల్ సామ్రాజ్యంపై ఉక్కు పాదం మోపి భారతదేశానికి విముక్తిని ప్రసాదించిన పోరాట యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని పెంట్లవెల్లి భరత్ చంద్ర బజరంగ్దళ్ సభ్యులు అన్నారు. ఫిబ్రవరి 19 చత్రపతి శివాజీ 396 వ జయంతి సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి పట్టణ కేంద్రంలో చత్రపతి శివాజీ విగ్రహం వద్ద బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ప్రముఖులు వివిధ పార్టీల నాయకులు ప్రజలు పాల్గొని చత్రపతి శివాజీకి ఘన నివాళు లర్పించారు. పెంట్లవెల్లి మండలం గోప్లాపూర్ గ్రామంలో భవాని యూత్ సంగం నాయకులు గ్రామస్తులతో కలిసి నూతన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా బజరంగ్దళ్ నాయకుడు మాట్లాడుతూ, ఆ రోజుల్లో భారతదేశంపై మొఘల్ సామ్రాజ వ్యక్తులు దౌర్జన్యంగా దండయాత్ర చేస్తూ భారతదేశంలో ఉన్న దేవాలయాలను ధ్వంసం చేస్తు భారత స్త్రీలపై దాడులను చేసిన మొగల్ సామ్రాజ్యంపై భారతదేశానికి రాజుగా ఉంటూ మొగల్ సామ్రాజ్యంపై దండయాత్ర చేసిన మరాఠీ వీరుడైన చత్రపతి శివాజీ మహారాజ్ పోరాటం మనకు ఎంతో స్ఫూర్తిదాయకమని ఆయన గుర్తు చేశారు. అలాగే ఆరోజు చేసిన ఉద్యమం 396 సంవత్సరాలు అయినా నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా



నిలిచిపోయిందని ఆయన అన్నారు. ఔరంగజేబు లాంటి ఒక నీచున్ని మట్టుకలిపి భారతదేశానికి విముక్తిని ప్రసాదించిన వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని ఆయన పోరాటాన్ని భారతదేశ యువత స్ఫూర్తిదాయకంగా తీసుకొని ముందుకు సావగాల్సిన అవసరం భారతదేశ యువతకు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గోప్లాపూర్ చత్రపతి శివాజీ విగ్రహవిష్కరణ చేసిన భవాని సంఘం సభ్యులు పెంట్లవెల్లి మండల వివిధ గ్రామ ప్రజలు వివిధ పార్టీల నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలి

### పదవ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్...

జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి19 (విజన్ ఆంధ్ర)జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం కల్లూరు లోని తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.గురువారం రోజున జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం కల్లూరు లోని తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాల పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అధికారులకు ఆదేశించారు. తప్పనిసరిగా పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగించాలని, పాఠశాల ఆవరణలో పరిశుభ్రంగా ఉంచాలని అదేవిధంగా విద్యార్థులకు వండుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, వంటలు గ్యాస్ పొయ్యి మీదనే వండాలని, కూరగాయలు తాజాగా ఉండాలని వంట సరుకుల నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు.అదేవిధంగా కిచెన్ గార్డెన్ వెంటనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. పాఠశాల తరగతిలో పాఠాలు బోధించే ఉపాధ్యాయుల విధానము విద్యార్థులకు బోధించే విధానంను, భోజన వసతుల గురించి విద్యార్థులతో నేరుగా అడిగి తెలుసుకున్నారు.



అలాగే ఉన్నత లక్ష్యాలు సాధించాలంటే క్రమశిక్షణ గల విద్య అవసరమని విద్యార్థులు అనుకున్న ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు.అదేవిధంగా కిచెన్ గార్డెన్ లో కూరగాయల మొక్కలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు.అనంతరం కోరుట్ల పట్టణ కేంద్రంలోని జెడ్పి హెచ్ ఎస్ (గర్ల్స్) పాఠశాలలో నిర్మాణంలో ఉన్న సైన్స్ ల్యాబ్ ను పరిశీలన చేసి అక్కడి ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ , కాంట్రాక్టర్లతో మాట్లాడి త్వరగా ఇట్టి సైన్స్ ల్యాబ్ పూర్తి చేయాలని త్వరగా విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని సూచించారు. తదుపరి టీజీ ఎంఎస్ కల్లూరులో పీఎం శ్రీ పథకంలోలో భాగంగా జరుగుచున్న మేజర్ అండ్ మైనర్ పనుల ప్రగతిని పరిశీలించి అక్కడి కాంట్రాక్టర్ తో మాట్లాడి వారంలోగా పనులు పూర్తి కావాలని ఆదేశించారు. అలాగే పాఠశాలలో ఎస్ఎస్సి విద్యార్థులు రాస్తున్నటువంటి ప్రీ ఫైనల్ ఎగ్జామ్స్ నిర్వహణ తీరును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, డి.ఈ.ఓ రాము, తహసీల్దార్, ఎంపిడివో, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డాగ్ స్క్వాడ్‌కు కొత్త ట్రాకర్ శునకం "మాయ" చేరిక

### జిల్లా ఎస్పీ సునిత రెడ్డి
### నేరస్థుల అడుగుజాడల ఆధారాలు గుర్తింపులో ట్రాకర్ "మాయ " ప్రత్యేక ప్రావీణ్యం
### 8 నెలల కఠోర శిక్షణ పూర్తి ఫీల్డ్ విధులకు "మాయ" సిద్ధం
### నేరదర్యాప్తులో కీలక దిశానిర్దేశం అందించనున్న శునక దళం

వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :వనపర్తి జిల్లా పోలీసు విభాగానికి భద్రతా పరంగా మరింత బలాన్ని చేకూర్చే దిశగా, దొంగతనాలు, హత్య కేసుల విచారణలో కీలక ఆధారాలను వెలికితీయగల ట్రాకర్ శునకం "మాయ" నూతనంగా వనపర్తి పోలీసులో చేరినట్లు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి తెలిపారు. నెలలపాటు ప్రత్యేక మరియు కఠిన శిక్షణను పూర్తి చేసుకున్న డాగ్ హ్యాండ్లర్ కానిస్టేబుల్ దేవ్యానాయక్, గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునీత రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ సమీపంలోని పోలీస్ డాగ్ ట్రైనింగ్ సెంటర్, ఐఐటీఏ మోహినాబాద్‌లో నిర్వహించిన శిక్షణలో ట్రాకర్ శునకం "మాయ" ప్రదర్శించిన సామర్థ్యాలు, ఫీల్డ్‌లో దాని పనితీరు తదితర అంశాలను ఎస్పీకి శిక్షణ కాలంలో "మాయ" అనుమానాస్పద వస్తువుల గుర్తింపు, నేరస్థుల అడుగుజాడల పసిగట్టడం, క్లిష్ట పరిస్థితుల్లో సమర్థవంతమైన



విధి నిర్వహణలో విశేష ప్రావీణ్యం సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలో జరిగే దొంగతనాలు, హత్య కేసుల దర్యాప్తులో ట్రాకర్ శునకం మాయ కీలక పాత్ర పోషిస్తుందని నేరస్థలంలో నేరస్థుల అడుగుజాడలను పసిగట్టి, దర్యాప్తుకు స్పష్టమైన దిశానిర్దేశం అందించడంలో ట్రాకర్ సమర్థవంతంగా పనిచేస్తుందని నేరాన్ని కేవలం విచారణతోనే కాదు, ఆధారాలతోనే చేదించాలి. ఆ ఆధారాలను పసిగట్టే నిశ్శబ్ద యోధులే ఈ ట్రాకర్ శునకం " అని ఎస్పీ గారు స్పష్టం చేశారు. జిల్లాలో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సీసీటీవీ నిఘా వ్యవస్థలతో పాటు శునక దళం సేవలను సమన్వయంతో వినియోగించనున్నట్లు తెలిపారు.ప్రజల ప్రాణాలు మరియు ఆస్తుల రక్షణే పోలీసుశాఖ యొక్క ప్రధాన బాధ్యతని ప్రజలు కూడా పోలీసులకు సహకరించి, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలను వెంటనే సమీప పోలీసు అధికారులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. నూతనంగా చేరిన ట్రాకర్ శునకం మాయతో వనపర్తి జిల్లా పోలీసు విభాగం మరింత అప్రమత్తంగా, సమర్థవంతంగా సేవలు అందించేందుకు సిద్ధంగా ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు,ఎస్పీ, వీరారెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్, అప్పలనాయుడు, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సిద్దిపేట జిల్లా సమీకృత కార్యాలయంలో వ్యవసాయ ఉద్యాన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ హైమావతి

సిద్ధిపేట జిల్లా ప్రతినిధి ఆంధ్ర. 19 ఫిబ్రవరి 2026గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హల్ లో జిల్లా వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ అధికారులతో పలు అంశాలపై జిల్లా కలెక్టర్ కె హైమావతి జూమ్ సమావేశం ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...పిఎం కిషన్, ఫార్మసీ రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చెయ్యాలని డివిజన్ వారిగా ఏడిఏ లు క్లస్టర్ వారిగా ఏఓ, ఏఈఓ లను తరుచు ఒక ప్రణాళిక ప్రకారం మానిటర్ చేస్తూ పూర్తి చేయించాలని ఆదేశించారు.రైతు బీమా కి రైతు మరణించిన తరవాత 3 రోజుల్లో డెత్ రికార్డు, 7 రోజుల్లో క్లైమ్ అప్లోడ్ చెయ్యాలని తెలిపారు. ఆలస్యం చేయవద్దని విధులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.రైతునేస్తాం కార్యక్రమానికి రైతువేదికల నుండి ఏఈఓ లు లాగ్ ఇన్ లో హాజరు కావాలని తెలిపారు.ఈ సంవత్సరం 6000 ఎకరాల లక్ష్యానికి గాను 3259 ఎకరాలు గుర్తించడం, 1366 ఎకరాలు డ్రిప్ డిడి పెండింగ్ 1893 ఎకరాలు ప్లాంటింగ్ పెట్టినట్లు తెలిపారు.ఆయిల్ ఫామ్ సాగు ఖరీఫ్ సాగులో అనుకున్నంత వేగంగా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీకు కేటాయించిన లక్ష్యాన్ని అనుగుణంగా రైతులను గుర్తించి వారితో డిడి కట్టించడం, ఫిట్టింగ్, ప్లాంటింగ్ వెంట వెంటనే చేయించాలనిఅధికారులనుఆదేశించారు. క్లస్టర్ వారిగా పెద్ద, చిన్న, సన్నకారు రైతులతో సమావేశం నిర్వహించి ఆయిల్ ఫామ్ వైపు మళ్లించాలని, వారికి ఉన్న అపోహలు తొలగిస్తూ ఆయిల్ ఫామ్ సాగు అత్యంత లాభదాయకం అనివారిని ప్రోత్సహించాలని తెలిపారు. ఖమ్మం జిల్లాలోని ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మరియు పలువురు రైతుల ఆయిల్ ఫామ్ పంటలను క్షేత్రస్థాయిలో చూపించే విధంగా చర్యలు తీసుకోవాలనిఅధికారులనుఆదేశించారు.ఆయిల్ ఫామ్ సాగులో మొదటి 3, 4 సంవత్సరాల పాటు ఆదాయం కోసం వివిధ అంతర పంటలు వేసుకోవచ్చునని ఎలాంటి చీడ పీడా ఆయిల్ ఫామ్ సాగులో వ్యవసాయ, ఉద్యానవన, ఆయిల్ ఫైడ్ అధికారులందరూ సమన్వయంతో అనుకున్నంత లక్ష్యాన్ని చేరుకోవాలని విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమీక్షలోజిల్లావ్యవసాయశాఖ అధికారి స్వరూప రాణి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, తదితరులు ఉన్నారు.

## ప్రజల సౌకర్యార్థం పొదలు తొలగింపు

కమాన్ పూర్ ఫిబ్రవరి 19.: ప్రజల సౌకర్యార్థం సిద్దిపల్లి గ్రామపంచాయతీ దారి మార్గం చెట్ల పొదలు తొలగింపు చేయడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ బంగారు కళ్యాణి మహేష్, ఉప సర్పంచ్ కొత్తపల్లి సతీష్ అన్నారు. బుధవారం సిద్దిపల్లి గ్రామ గ్రామపంచాయతీ లోని రొంపికుంట వెళ్లే దారి మార్గంలో రోడ్డుకి ఇరువైపులా చెట్ల పొదలు ఉండడంతో వాహనదారులకు రాకపోకలు ఇబ్బంది కలగడం వలన తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బంగారు కళ్యాణి మహేష్ ఉపసర్పంచ్ కొత్తపల్లి సతీష్ దగ్గర ఉండి తొలగించడం జరిగింది. రాత్రివేళ పాములు మీ పొదల నుండి బయటికి రావడంతో ప్రజల విజ్ఞాపన మేరకు పొదలను తొలగించడం జరిగిందని సర్పంచ్ కళ్యాణి ఉపసర్పంచ్ సతీష్ తెలిపారు.

## గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర కీలకం

### జిల్లా కలెక్టర్ కె.హరిత



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర):గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల మైనారిటీ సంక్షేమ పాఠశాలలో ఆసిఫాబాద్, కెరమెరి, తిర్యాణి మండలాల నూతన సర్పంచ్ లకు పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ లదే కీలక భూమిక ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టే పలు సంక్షేమ పథకాల అమలులో అర్హులకు అందేలా గ్రామ ప్రథమ పౌరుడిగా కృషి చేయాలని తెలిపారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు, ఇంటి పన్నుల బస్సులు అంశాలను పర్యవేక్షించాలని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి పనులు వేగంగా జరిగేలా చర్యలు చేసుకోవాలని, పలు అభివృద్ధి పనులు త్వరగా పూర్తి అయ్యేలా సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. వేసవిలో త్రాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా కార్యచరణ రూపొందించుకోవాలని, గ్రామాలలో జరిగే సంక్షేమ పథకాలు, పంచాయతీరాజ్ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించి అతనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల పురోగతిపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వేసవికాలంలో పనులు పూర్తి చేసి వచ్చే విద్య సంవత్సరానికి వినియోగంలోకి వచ్చే విధంగా పనులు వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, డివిజనల్ పంచాయతీ అధికారులు ఉమర్ హుస్సేన్, హరి ప్రసాద్, రిసోర్స్ పర్సన్లు, సర్పంచ్ లు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పియులో పిహెచ్‌డి పూర్తి అమ్తుల్ ఫాతిర్ పర్వీన్



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో19 ఫిబ్రవరి విజన్ ఆంధ్ర అమ్తుల్ ఫాతిర్ ఫర్వీన్ మహబూబ్ నగర్ జిల్లా పాలమూరు విశ్వవిద్యాలయంలో పిహెచ్.డి.ని విజయవంతంగా పూర్తి చేశారు. ఆమె పిహెచ్.డి పరిశోధన తెలంగాణలోని మైనారిటీ రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో ఇంగ్లీష్ భాష నేర్చుకోవడంలో హైస్కూల్ స్థాయిలో నాన్-ఇంగ్లీషు మీడియం ముస్లిం మైనారిటీ విద్యార్థుల సమస్యలపై అధ్యాయం చేశారు. ఈ పరిశోధన సమ్మిళిత భాషా విద్య పట్ల ఆమె నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఫర్వీన్ తార్నాకలోని సెయింట్ ఆన్స్ హై స్కూల్‌లో గూజ, ఇంటర్మీడియట్, సరోజినీ నాయుడు వనితా మహావిద్యాలయంలో డిగ్రీ , ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యలో మాస్టర్స్ పూర్తి చేసింది. ఆమె ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి దూరవిద్య నుండి మనస్తత్వశాస్త్రం మరియు ఆంగ్లంలో వీ:గూ డిగ్రీని కూడా పొందారు. ఇంగ్లీష్ విద్య రెండింటిలోనూ గూజు అర్హత సాధించారు.తన అమూల్యమైన మార్గదర్శకత్వం కోసం తన పరిశోధన పర్యవేక్షకురాలు ప్రొఫెసర్ జి. మనోజ ఆమె నిరంతర ప్రోత్సాహానికి ఆమె ఱూణ ప్రొఫెసర్ మాళవికి ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తన తల్లిదండ్రులు, కుటుంబం, మార్గదర్శకులు ప్రయాణంలో తనకు మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

### నోబెల్ వరల్డ్ రికార్డ్, ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ 'సూపర్ టాలెంటెడ్ కిడ్' అవార్డులు అందుకున్న బాలుడికి జిల్లా కలెక్టర్ అభినందనలు



నిర్మల్, ఫిబ్రవరి 19,(విజన్ ఆంధ్రా); జిల్లాకు చెందిన సౌజన్య, రాకేశ్ దంపతుల కుమారుడు కేవలం 19 నెలల వయసులోనే 50 మీటర్ల దూరాన్ని 36 సెకన్లలో పూర్తి చేసి అరుదైన ప్రతిభను చాటుకున్నాడు. ఈ అసాధారణ ప్రతిభకు గాను బాలుడు చీశీఎశ్రీవ ఔశీతీశ్రీఎ రికార్డ్స్, ×తీవతీఅఫ్‌ఆశీఖ్రీ దీశీశీని శీట =వఱశీతీసం సంస్థల నుండి 'సూపర్ టాలెంటెడ్ కిడ్' అవార్డులు అందుకున్నాడు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం తన ఛాంబర్‌లో బాలుడిని, (కనిగిరి ఆదిత్య)అతని తల్లిదండ్రులను అభినందించారు. శాలువాతో సన్మానించి, మెడల్స్, సర్టిఫికెట్లు సాధించడం జిల్లాకు గర్వకారణమని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేలా బాలుడిని ప్రోత్సహించాలని కుటుంబ సభ్యులకు సూచించారు. అనంతరం, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తన ఛాంబర్‌లో బాలుడికి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బతినేలా కథనాలు

### సాక్షి మీడియాకు రఘురామరాజు లీగల్ నోటీసులు

అమరావతి,ఫిబ్రవరి 19 : సాక్షి మీడియాకు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు లీగల్ నోటీసులు జారీ చేశారు. తనకు వ్యతిరేకంగాకథనాలు రాయడంతోపాటు తన వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా కథనాలు ఉంటున్నాయంటూ నోటీసులు పంపారు. గురువారం ఇందిరా టెలివిజన్ ఎండీ వైఎస్ భారతి రెడ్డి, ఎడిటర్, బ్యూరో చీఫ్, బోర్డు డైరెక్టర్లతో సహా సాక్షి మీడియా ప్రతినిధులకు లీగల్ నోటీసులు పంపించారు.

## బీబీనగర్ ఎయిమ్స్ లో ఇన్స్టిట్యూట్ బాడీ సమావేశం లో పాల్గొన్న బోర్డు మెంబెర్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



బీబీనగర్ ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర) బీబీనగర్ మండల కేంద్రంలో ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ , బీబీనగర్ 6వ ఇన్స్టిట్యూట్ బాడీ సమావేశంలో ఎయిమ్స్ బోర్డు మెంబెర్ భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు . ఈ సమావేశంలో గవర్నింగ్ బాడీ, స్టాండింగ్ ఫైనాన్స్ కమిటీ, స్టాండింగ్ అకడమిక్ కమిటీ, స్టాండింగ్ సెలెక్షన్ కమిటీ, స్టాండింగ్ ఎస్టేట్ కమిటీ మరియు హ్యూమన్ రిసోర్స్ సబ్ కమిటీ ఏర్పాటు అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశం ఇన్స్టిట్యూట్ బాడీ అధ్యక్షులు చంద్రశేఖర్ మహాదేర మేశ్రం అధ్యక్షతన జరిగింది. రాజ్యసభ సభ్యులు కే లక్ష్మణ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమితా అగగర్వాల్ సభ్యులు త్రితంకర్ దేబ్ పోస్టుగ్రాడ్యుయేట్ ఇన్స్టిట్యూట్ అఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ లో ఇంటర్నల్ మెడిసిన్ విభాగాధిపతి సంజయ్ జైన్ , అలాగే కేమ్ హాస్పిటల్ రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ సి ఎస్ యజనిక్ పాల్గొన్నారు. ఈ కమిటీల ఏర్పాటు ద్వారా సంస్థ పరిపాలన బలోపేతం కావడం, ఆర్థిక పారదర్శకత పెరగడం, విద్యా ప్రమాణాలు మెరుగుపడడం, నియామక ప్రక్రియ సక్రమీకరణ మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు తెలంగాణలో అత్యున్నత వైద్య సేవలు, విద్య మరియు పరిశోధన రంగాలలో ఎయిమ్స్ బిబినగర్ మరింత పురోగమించేందుకు ఈ చర్యలు కీలకంగా నిలుస్తాయని తెలిపారు

## మేయర్ డిప్యూటీ మేయర్ లకు అభినందనల వెల్లువ



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 19 విజన్ ఆంధ్ర మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్ డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి లకు అభినందనలు వెలువెత్తుతున్నాయి. గురువారం టి పి సి సి కార్యదర్శులు ఏపీ మిథున్ రెడ్డి, వినోద్ కుమార్, మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కార్పొరేటర్లు కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మహబూబ్నగర్ అభివృద్ధికి పార్టీలకు సంబంధం లేకుండా కృషి చేయాలని కోరారు. అదేవిధంగా మహబూబ్నగర్ కొత్త కార్పొరేషన్లు ప్రస్తుతం ఎన్నికైన మేయర్ డిప్యూటీ మేయర్లు అభివృద్ధిలో మార్పు కనబరచుకోవాలని కోరారు. సీనియర్ న్యాయవాది, టి పిసిసి అధికార ప్రతినిధి ఎన్ పి వెంకటేష్ సన్మానించారు. మేయర్ డిప్యూటీ మేయర్లను అన్ని సామాజిక వర్గాలకు చెందిన నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు సన్మానిస్తూ అభినందనలు తెలుపుతున్నారు.

## యువకులు ప్రతి ఒక్కళ్ళు చత్రపతి శివాజీ అడుగుజాడలో నడవాలి



బాసర:ఫిబ్రవరి 19:విజన్ ఆంధ్ర. నిర్మల్ జిల్లా: బాసర మండలంలోని గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సర్పంచ్ తీగల వెంకటేష్ గౌడ్,గ్రామ యువకుల ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు మంగళ హారతులతో శివాజీ మహారాజ్ విగ్రహం రథంకు ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు. భాజా భజంత్రీలతో చిన్నారుల ఆటపాటల నృత్యాలతో వీధుల గుండా రథయాత్రను తీసుకెళ్లి బోర్ర గణేష్ ఆలయం నుండి శివాజీ చౌక్ వరకు గ్రామస్తులు పాదయాత్రగా వెళ్లారు. మండల కేంద్రంలోని శివాజీ చౌరస్తాలో ఉన్న శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేష్ గౌడ్, మరాఠా సంఘం నాయకులు ఓంకార్ దేశాయ్ మాట్లాడుతూ హిందూ సామ్రాజ్య స్థాపన కోసం కృషిచేసిన,పోరాడిన యోధుడు శివాజీ ఆశయాల సాధనకు యువత కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత యువత శివాజీ అడుగుజాడల్లో నడవాలని సూచించారు.

## ఇంటర్ విద్యార్ధుల పరీక్ష ఫీజులకు అవకాశం ఇవ్వాలి

హైదరాబాద్: ఇంటర్ బోర్డ్ విద్యార్థుల పరీక్ష ఫీజులకు అవకాశం కల్పించాలి. విద్యార్థులకు న్యాయం చేయకుండా బోర్డ్ కార్యదర్శి ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి సమస్యను పరిష్కరించాలని కళాశాలల యాజమాన్యాల మెరుపు నిరసనకు దిగారు. ):ఇంటర్ బోర్డ్ విద్యార్థుల పరీక్ష ఫీజులకు అవకాశం కల్పించాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని, ఇంటర్ బోర్డ్ కార్యదర్శి పనితీరు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నదని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి మరియు ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాల సంఘం సంయుక్తంగా నాంపల్లి లోని బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కార్యదర్శి కార్యాలయంలో బైఠాయించి నిరసన ధర్నా నిర్వహించారు.

## ఖమ్మంలో ఘనంగా చత్రపతి జయంతి వేడుకలు



ఖమ్మం, ఫిబ్రవరి 19.( విజన్ ఆంధ్రా)ఛత్రపతి శివాజీ మహారాజు కనబరిచిన అసమాన శౌర్యం, హిందూ ధర్మ రక్షణ కోసం ఆయన చేసిన అలుపెరగని పోరాటం నేటి యువతకు, ప్రతి హిందువుకూ ఆదర్శప్రాయమని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఉద్ఘాటించారు. రాబోయే రోజుల్లో ఖమ్మం ఖిల్లా పైన కాషాయ జెండా ఎగురవేసేందుకు ప్రతి ఒక్కరూ శివాజీ మహారాజును స్ఫూర్తిగా తీసుకొని సమరశంఖం పూరించాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం ఖమ్మం ఒకటో పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలను అత్యంత ఘనంగా, ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. అదేవిధంగా ఖమ్మం గాంధీచౌక్ లో మరాఠీ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శివాజీ జయంతి వేడుకల్లో కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ.. గతంలో విదేశీ మొఘలాయిలు భరతమాతపై దండెత్తి మన సనాతన సంస్కృతి సంప్రదాయాలను నాశనం చేస్తూ, హిందూ సోదరుల మీద, మహిళల మీద దారుణమైన మారణహోమానికి పాల్పడుతున్న కష్టకాలంలో ఆనాటి మాతృమూర్తి జిజియాబాయి ఒక మహా వీరుడికి జన్మనిచ్చారని ఉద్వేగంగా కొనియాడారు. మొఘలులను ఎదిరించే శక్తి మనకు లేదన్న భర్త మాటలను సైతం కాదని, ఈ గడ్డపై హిందూ రాజ్యాన్ని స్థాపించాలనే అత్యంత బలమైన సంకల్పంతోనే ఆమె శివాజీకి జన్మనిచ్చారని నాయకులు గుర్తుచేశారు. చిన్ననాటి నుంచే శివాజీకి ధర్మాన్ని, పౌరుషాన్ని, యుద్ధ తంత్రాలను నూరిపోసి ఒక అజేయ యోధుడిగా జిజియాబాయి తీర్చిదిద్దారని ప్రశంసించారు. శివాజీ తన జీవితకాలంలో ఏనాడూ శత్రువులను చూసి వెన్నుచూపలేదని, అద్భుతమైన గెరిల్లా యుద్ధ తంత్రంతో బలమైన శత్రు మూకలను మట్టికరిపించి హిందూ సామ్రాజ్యాన్ని కాపాడారని వారు గర్జించారు. మహిళలను మాతృమూర్తులుగా గౌరవించే అత్యున్నత వ్యక్తిత్వం ఛత్రపతి సొంతమని కీర్తించారు. దేశం కోసం, ధర్మం కోసం మనం ఏం చేయగలమనే దానిపై ప్రతి ఒక్కరూ నిత్యం మథనపడాలని ఆకాంక్షించారు. ఒకటో పట్టణ అధ్యక్షుడు గడిల నరేష్ అధ్యక్షత వహించిన ఈ జయంతి వేడుకలలో ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వరరావుతో పాటు పలువురు పార్టీ పెద్దలు, హిందూ దళాల నాయకులు, మహిళా మోర్చా సభ్యులు ఎంతో ఉత్సాహంగా పాలుపంచుకున్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డులు

నారాయణపేట మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 విజన్ ఆంధ్ర శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డ్-2026 కోసం చేనేత కళాకారుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా చేనేత,జౌళి శాఖ సహాయ సంచాలకులు బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ పేరిట నైపుణ్యం కలిగిన చేనేత కళాకారులకు పురస్కారాలను అందించడం జరుగుతుందని తెలిపారు. పోచంపల్లి ఇక్కత్,డర్రిస్,జనరల్ వెరైటీస్,నారాయణపేట,గద్వాల చీరల నేత పని రకాల్లో నైపుణ్యం కలిగిన కళాకారులు ఈ పురస్కారాలకు అర్హులని చెప్పారు. వీవింగ్ కేటగిరీలో 2025 డిసెంబర్ 31 నాటికి 30 సంవత్సరాల వయస్సు నిండి,వృత్తిలో పదేళ్ల అనుభవం కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. డిజైనింగ్ కేటగిరీలో 2025 డిసెంబర్ 31 నాటికి 25 సంవత్సరాల వయస్సు నిండి, వృత్తిలో ఐదేళ్ల కనీసం అనుభవం ఉండాలన్నారు. దరఖాస్తుతో పాటు,కళాకారులు తయారు చేసిన పూర్తి వస్త్రమును శాంపిల్ గా చేనేత మరియు జౌళి శాఖ కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఇందులో విజేతలైన చేనేత కళాకారులకు రూ. 25,000/- ల నగదు పురస్కారము మరియు ప్రశంశా పత్రము మరియు మెమెంటోతో పాటుగా శాలువాతో సత్కారం మొదలగునవి బహుకరించబడుతాయని తెలిపారు. ఎంపికకు దరఖాస్తు చేసుకున్న డిజైన్ ను గతములో ఎవరూ కూడా తయారు చేసి ఉండకూడదని స్పష్టం చేశారు. నమూనా కొరకు పంపించు వస్త్రము పూర్తిగా ఉండాలనన్నారు. నమూనాగా పంపే వస్త్రము అమ్మకం చేయరాదని,తయారు చేసిన వస్త్రము లేదా డిజైన్ తానే స్వయంగా రూపొందించినట్లుగా స్వీయ దృవీకరణ పత్రము సమర్పించాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తు ఫారాలు తమ కార్యాలయంలో లభిస్తాయని, మార్చి 31 లోగా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో నియమించబడ్డ అవార్డు ఎంపిక కమిటీకి ప్రతిపాదనలుగా పంపించడం జరుగుతుందన్నారు. పురస్కారాలకు ఎంపికైన నమూనాలు అవార్డు ప్రధానం చేసిన తర్వాత సంబంధిత చేనేత కళాకారులకు పోస్టు ద్వారా తిరిగి పంపించనున్నట్లు వివరించారు.

## పీఎండీడీకే వై పథకం అమలు పురోగతి పై సమీక్షించిన ఆయిల్ సీడ్ పరిశోధన డైరెక్టం



నారాయణపేట మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 విజన్ ఆంధ్ర ప్రధాన మంత్రి ధన్ ధన్య యోజన(గ్రావీణణఖ్) ప్రత్యేక అధికారి భారత ప్రభుత్వ ఆయిల్‌సీడ్స్ పరిశోధన డైరెక్టర్ డా. పొన్నుస్వామి గురువారం నారాయణపేట జిల్లాను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో పీఎండీడీకే వై పథకం అమలు పురోగతిని సమగ్రంగా పరిశీలించారు. జిల్లా స్థాయి అధికారులు పథకం అమలుపై వివరాలను శాఖల వారీగా నివేదించగా డా. పొన్నుస్వామి కార్యక్రమం మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచనలు చేశారు. పథకం మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి అవసరమైన ప్రతిపాదనలను శాఖల వారీగా పంపించాలని ఆదేశించారు. ఆ పథకం పరిధిలోని వ్యవసాయ, మత్స్య, పాడి పరిశ్రమ, కో-ఆపరేటివ్, గ్రామీణాభివృద్ధి, ఉద్యాన శాఖల అధికారులతో సుదీర్ఘంగా చర్చించి, అమలు కు అవసరమైన సలహాలు ఇచ్చారు. అంతకు ముందు డా. పొన్ను స్వామి మరికల్ మండలంలోని కూరగాయలు, ఆయిల్ పామ్, మొక్క జొన్న పంట పొలాలను సందర్శించి, రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. పంటల స్థితిగతులు, సాగు పద్ధతులు, ఉత్పాదకత, ఎదురవుతున్న సమస్యలు వంటి అంశాలపై రైతుల అభిప్రాయాలు తెలుసుకుని, అధికారులతో చర్చించి సూచనలు అందించారు. పథకం అమలుపై జిల్లా అధికారులు, రైతుల నుంచి అభిప్రాయాలు, సూచనలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానశాఖ అధికారి సాయిబాబా, డిఆర్డిఓ మొగులప్ప, జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, కోపరేటివ్ జిల్లా అధికారి ప్రసాద్ రావు, జిల్లా వెటర్నరీ & పశుసంవర్ధక అధికారి ఈశ్వర్ రెడ్డి, నాబార్డ్ ఏజీఎం షణ్ముఖ చారి, ఎల్డీఎం విజయకుమార్, డిపిఓ సుధాకర్ రెడ్డి, సైంటిస్ట్ రాజేంద్ర కుమార్, సమితి సభ్యులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్క సుమన్ ను వెంటనే విడుదల చేయాలి

### బి ఆర్ ఎస్ వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్




బీబీనగర్ ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర) మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ ను అక్రమంగా అరెస్టు చేయడాన్ని బి ఆర్ ఎస్ వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్ తీవ్రంగా ఖండించారుబడుగు బలహీన వర్గాల గొంతుకగా ఉన్న ఒక దళితుడిని ముందస్తు నోటీసులు లేకుండా అరెస్టు చేయడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ పిరికిపంద చర్య అని గురువారం రోజున ఒక ప్రకటనలో తెలిపారుక్యాతనపల్లిలో మంత్రి వివేక్ నేరుగా ఎన్నికల ప్రక్రియను శాసిస్తూ అధికారులపై ఒత్తిడి తేవడం రాజ్యాంగ విరుద్ధమని, నిష్పక్షపాతం గా ఉండాల్సిన రిటర్నింగ్ ఆఫీసర్లు, పోలీసులు కాంగ్రెస్ నాయకుల కనుసైగలకు తలొగ్గి పని చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థల పతనానికి సంకేతమన్నారు శాంతిభద్రతలను కాపాడా ల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిపోయిందని, క్యాతనపల్లిలో ప్రజలు బీఆర్ఎస్ కు స్పష్టమైన తీర్పు ఇచ్చిన, ఆ తీర్పును అపహాస్యం చేస్తూ అభ్య ర్థులను కిడ్నాప్ చేయడం, అడ్డుకున్న వారిపై కేసులు పెట్టడం సిగ్గుచేటన్నారు. వందలమంది పోలీసులను పెట్టి క్యాతనపల్లిలో మంత్రి వివేక్ చేస్తున్న అరాచకాలను, ఎన్నికల అక్రమాలను ప్రశ్నించినందుకు బాల్క సుమన్ అక్రమ కేసులుపెట్టి అరెస్టు చేయడం దారుణ మన్నారు. బాల్క సుమన్ పాటు పార్టీ సీనియర్ నేతలను కార్యకర్తలను పోలీసులు వేధిం చడం ఆపాలని, లేకుంటే ఇప్పుడు అధికార పార్టీకి, మం త్రికి అడుగులకు మడుగు లొత్తుతూ అక్రమాలకు పాల్ప డుతున్న ప్రతి ఒక్క పోలీస్ అధికారి భవి ష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ మార్కు కబ్జా రాజకీయం నడుస్తోందనిన్నారు. పశువుల కంటే హీనంగా కొనుగోలు చేస్తూ, దొరకని వారిని పోలీసులతో కిడ్నాప్ చేయి స్తున్న తీరు అమానుషంగా ఉందన్నారు. బాల్క సుమన్, బీఆర్ఎస్ కార్యకర్తలను వెంటనే బేష రతుగా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బాల్క సుమన్ వెంటనే విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారుచేసుఅధికార పార్టీ మెప్పు కోసం చట్టాన్ని అతిక్రమిస్తున్న పోలీసు అధికారుల పైన వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు

## నర్వ మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్



నారాయణపేట మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 విజన్ ఆంధ్ర నర్వ (యాస్పరేషన్ బ్లాక్) మండలంలో గురువారం జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ఈ నెల 24 న నర్వ యాస్పిరేషన్ బ్లాక్ మండలాన్ని నీతి అయోగ్ అదనపు మిషన్ డైరెక్టర్ సందర్శిస్తున్నందున ఆ సందర్శన సన్నాహాలను గురువారం కలెక్టర్ పర్యవేక్షించారు. ముందుగా నర్వ మండలంలోని పెద్ద కడుమూర్ గ్రామ పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ను కలెక్టర్ సందర్శించారు. అటల్ టింకరింగ్ ల్యాబ్, సౌకర్యాలు, పరికరాలు, విద్యార్థుల పురోగతి, మధ్యాహ్న భోజనం నాణ్యత, పీఎం శ్రీ స్కూల్ పథకం కింద వార్షిక బడ్జెట్ వ్యయం,కొనసాగుతున్న పాఠశాల కార్యక్రమాలు, టాయిలెట్ సౌకర్యాలు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏ ఎక్స్ ఎల్ ల్యాబ్, లైబ్రరీ గదులను పరిశీలించారు. వాటి వినియోగం గురించి ఆయా పాఠశాలల హెచ్ఎం లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాయికోడ్ గ్రామంలోని మోడల్ అంగన్‌వాడీ కేంద్రాన్ని కూడా సందర్శించారు, ప్రీ-స్కూల్ పిల్లలు అంగన్‌వాడీ ఉపాధ్యాయులతో సంభాషించారు. చిన్నారులతో కరచాలనం చేసి ఉత్సాహ పరిచారు. అంగన్‌వాడీ కేంద్రాలలోశ్యామ్ (తీవ్రంగా తీవ్రమైన పోషకాహార లోపం)మ్యామ్ (మధ్యస్థంగా తీవ్రమైన పోషకాహార లోపం) పిల్లల స్థితిని సమీక్షించారు. చివరగా నర్వ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి సౌకర్యాలు, సేవలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో శిక్షణా కలెక్టర్ ప్రణయ్ కుమార్, డిఆర్డిఓ మొగులప్ప, ఎంపీడీవో శ్రీనివాస్, యాస్పరేషన్ బ్లాక్ సమన్వయకర్త బాలాజీ, ఎంఈఓ, సిడిపిఓ పాల్గొన్నారు.

## శివాజీ జయంతి శోభాయాత్ర, ర్యాలీలను కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్




నారాయణపేట మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 విజన్ ఆంధ్ర చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా నారాయణపేట జిల్లా పరిధిలో నిర్వహించిన శోభాయాత్రలు, బైక్ ర్యాలీలను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి సీసీ కెమెరాల ద్వారా ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. జిల్లా వ్యాప్తంగా నారాయణపేట, కోస్గి, మద్దూర్ ,మక్తల్, ఉట్కూర్, మరికల్ వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన ర్యాలీలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత పోలీస్ అధికారులకు ఎఖీ సెట్ ద్వారా భద్రతాపరమైన సూచనలు చేశారు. ర్యాలీల మార్గాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి అలసత్వం వహించవద్దని ఆదేశించారు. అదనంగా సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక బందోబస్తు, పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేయడం, సీసీ కెమెరాలతో నిరంతర నిఘా పెట్టాలని సూచించారు. ప్రజలు శాంతియుతంగా వేడుకలు జరుపుకోవాలని, చట్టాన్ని గౌరవించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. కంట్రోల్ రూమ్ 24ి7 నిరంతరం సీసీ కెమెరాలను పరవేక్షిస్తూ ఏక్కడ ఎలాంటి సంఘటనలు జరిగినా వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు. ఎస్పీ తో పాటు ాదీ ఎస్ఐ నరేష్, ఐటీ కోర్ టీమ్ శ్రీనివాసులు ఉన్నారు.

## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్, ఫిబ్రవరి 19,(విజన్ ఆంధ్రా); కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని గురువారం, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను, సీసీ కెమెరాల పనితీరు పరిశీలించారు. పోలీసు సిబ్బంది నిరంతరం మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు. ఎల్లప్పుడు అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అధికారులు సర్ఫరాజ్, రాజశ్రీ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్లో ప్రైవేట్ హాస్పిటల్స్, నర్సింగ్ హోమ్ లు, అల్ట్రా సౌండ్ కేంద్రాల లను తనిఖీలు



కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర)కరీంనగర్ జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్ రిజిస్ట్రేషన్ అథారిటీ తనఖీ బృంద సభ్యులతో కలిసి గురువారం కరీంనగర్ పట్టణంలోని పలు" ప్రైవేట్ హాస్పిటల్స్, నర్సింగ్ హోమ్ లు, అల్ట్రా సౌండ్ కేంద్రాల " లను తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో వారు నిర్వహించే రిజిస్టర్లు, పేషెంట్ అనుమతి పత్రాలు, మరియు కేస్ రికార్డ్స్, సంబంధిత డాక్యుమెంట్స్ అన్ని తనిఖీలు చేశారు. డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ అథారిటీ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ రిజిస్ట్రేషన్ మరియు నియంత్రణ చట్టం-2010 మరియు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ లింగ ఎంపిక నిషేధం చట్టం-1994, నిబంధనలు-1996 ప్రకారము మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని ఉల్లంఘించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లాలోని అన్ని ప్రైవేటు హాస్పిటల్స్ మరియు నర్సింగ్ హోమ్ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ రిజిస్ట్రేషన్ మరియు నియంత్రణ చట్టం -2010 ప్రకారము రిజిస్ట్రేషన్ చేసుకుని ఉండాలన్నారు. లేనిచో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అట్టి ఆస్పత్రులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ప్రైవేట్ ఆసుపత్రులను బృంద సభ్యుల తనిఖీ సమయంలో ఆయా ఆసుపత్రులకు సంబంధించిన డాక్టర్ల క్వాలిఫికేషన్ల ఒరిజినల్ సర్టిఫికెట్లను మరియు ప్రత్యేక వైద్య నిపుణులైన గైనకాలజిస్టులు, రేడియాలజిస్టులు,ఇతర క్వాలిఫైడ్ స్పెషలిస్టు ల ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు హాస్పిటల్ రిజిస్ట్రేషన్ డాకుమెంట్స్ ను పరిశుభ్రతలను వెరిఫై చేయడం జరిగిందన్నారు. శస్త్ర చికిత్స చేసిన కాన్పు కేసుల కేస్ షీట్ లను ఆడిట్ చేస్తూ నర్సింగ్ హోమ్లలో మొదటి కాన్పుకు వస్తున్న గర్భవతులందరిని సాధారణ డెలివరీకి ప్రోత్సహించాలన్నారు. ఎంపిక చేసిన కేసులకు అవసరం లేకున్నా శస్త్ర చికిత్సలు చేయవద్దన్నారు. శస్త్ర చికిత్స కాన్పులను తగ్గించాలన్నారు. ఈ తనిఖీలు నిరంతరాయంగా కొనసాగుతాయన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధ,పిఓ డిటిటి డాక్టర్ ఉమాశ్రీ, పిఓ ఎంహెచ్ఎన్ డాక్టర్ సనజవేరియా, బాలయ్య, ఇజాక్ పాల్గొన్నారు.

## జిల్లాకు కొత్త పోలీస్ డాగ్ స్క్వాడ్‌కు శునకం సింధు రాకా

## మర్యాదపూర్వకంగా జిల్లా ఎస్పీని కలిసిన డాగ్ స్క్వాడ్స్



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 19 విజన్ ఆంధ్ర మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ డాగ్ స్క్వాడ్‌కు ప్రత్యేక శిక్షణ పొందిన ఎక్స్‌ప్లోసివ్ గుర్తింపు శునకం సింధును కేటాయించిన సందర్భంగా, డాగ్ హ్యాండ్లర్ పీసీ 2752 కిషోర్ జిల్లా ఎస్పీ డి.జానకిని మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు.మొయినాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీ లో 8 నెలల కఠిన శిక్షణ పూర్తి చేసిన "సింధు" పేలుడు పదార్థాల గుర్తింపులో ప్రత్యేక నైపుణ్యం సాధించి జిల్లా భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేయనుంది. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, ఆర్ఐ అడ్మిన్ కృష్ణయ్య పాల్గొన్నారు. జిల్లా పోలీస్ బలగాల సామర్థ్యాన్ని పెంపొందించే దిశగా డాగ్ స్క్వాడ్ బలోపేతం కీలకమని అధికారులు పేర్కొన్నారు."సింధు" చేరికతో భద్రతా చర్యలు మరింత సమర్థవంతంగా అమలవుతూ ప్రజల రక్షణలో పోలీస్ శాఖకు అదనపు బలం చేకూరనుంది.

## హిందుత్వానికి, దేశభక్తికి, దైవభక్తికి, ధీరత్వానికి మారుపేరు నవతరానికి ఒక స్ఫూర్తి చత్రపతి శివాజీ మహారాజ్

### -ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగన మోని బంగారు బాబు



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఫిబ్రవరి 19అఖిల భారత విద్యార్థి పరిషత్ నాగర్ కర్నూల్ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ సైన్స్ కళాశాలలో చత్రపతి శివాజీ 396వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మదన్మోహన్ హాజరయ్యా అనంతరం ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగన మోని బంగారు బాబు మాట్లాడుతూ...ఛత్రపతి శివాజీ మహారాజు భారతదేశ చరిత్రలో అపారమైన గౌరవం పొందిన మహానుభావుడు మరియు మరాఠా సామ్రాజ్య స్థాపకుడు. ఆయన( 1630 ఫిబ్రవరి 19న) మహారాష్ట్రలోని శివనేరి కోటలో జన్మించారు. (నేటితో ఆయన జయంతి 396 జయంతి) తండ్రి షాజీ భోంసలే ఒక ధైర్యవంతుడైన సేనానిగా ప్రసిద్ధి పొందగా, తల్లి జీజాబాయి ధార్మికత, దేశభక్తి మరియు నీతిమంతమైన విలువలను శివాజీకి చిన్ననాటి నుంచే బోధించారు. బాల్యంలోనే ఆయనకు స్వరాజ్య స్థాపన అనే మహత్తర సంకల్పం కలిగింది. అప్పటి భారతదేశంలో మొఘల్ సామ్రాజ్యం మరియు బీజాపూర్ సుల్తానులు శక్తివంతంగా ఉన్నప్పటికీ, శివాజీ మహారాజు ధైర్యసాహసాలతో అనేక కోటలను స్వాధీనం చేసుకున్నారు. తొర్నా కోటను జయించడం ఆయన తొలి విజయంగా గుర్తించబడింది. తరువాత రాజగఢ్, సింహగఢ్ వంటి అనేక కోటలను అధీనంలోకి తెచ్చుకున్నారు. గెరిల్లా యుద్ధ విధానం ద్వారా శత్రువులను ఆశ్చర్యపరిచేలా యుద్ధాలు చేసి విజయాలు సాధించారు. 1659లో అఫ్జల్ ఖాన్‌పై సాధించిన విజయం ఆయన పరాక్రమాన్ని ప్రపంచానికి తెలియజేసింది. మొఘల్ సేనాధిపతి షాయిస్తా ఖాన్‌పై చేసిన దాడి కూడా ఆయన సాహసాన్ని చాటింది. 1674 జూన్ 6న రాయగఢ్ కోటలో పట్టాభిషేకం జరిగి "ఛత్రపతి" బిరుదు పొందారు. ఆయన పరిపాలనలో అష్టప్రధాన్ మండలి అనే మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసి రాజ్యాన్ని సమర్థవంతంగా నడిపించారు. ప్రజలపై అన్యాయ పన్నులు విధించకుండా, రైతులను రక్షిస్తూ, మహిళల గౌరవాన్ని కాపాడుతూ న్యాయపాలన అందించారు. బలమైన నౌకాదళాన్ని నిర్మించి తీరప్రాంత రక్షణను బలోపేతం చేశారు. ఆయన పరిపాలనలో ప్రజలు సుఖసంతోషాలతో జీవించారు. 1680 ఏప్రిల్ 3న ఆయన మరణించినప్పటికీ, ఆయన ధైర్యం, వ్యూహశక్తి, దేశభక్తి నేటికీ కోట్లాది భారతీయులకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయి. చత్రపతి శివాజీని మనమందరం ఆదర్శంగా తీసుకోవాలి ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ప్రసాద్ కుమార్, నగర సంయుక్త కార్యదర్శి శివ,మల్లేష్ యాదవ్, శివ, రమేష్,జీవన్, భరత్, దేవిక, కీర్తన ఏబీవీపీ నాయకులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజినపల్లి మండల కేంద్రంలో ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు.



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఫిబ్రవరి 19బిజినపల్లి మండల కేంద్రంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ సమాజసేవకుఅంకితభావంతోపనిచేసినమహానుభావులనికొనియాడారు. వారి బోధనలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు.సమాజంలో ఐక్యత,సేవాభావం పెంపొందించుకోవాలని, యువత సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రమణ రావు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, బంజారా సంఘం సభ్యులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.


## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**ఆసుపత్రిలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి రోగులకు మందుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి రోగులకు నాణ్యమైన ఆహారం అందించాలి, అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్.**



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 19 విజన్ ఆంధ్ర ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు.గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వివిధ మెడికల్ వార్డులను సందర్శించి, రోగులు , వైద్య అధికారుల తో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత తదితర విషయాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని. జనరల్ ఆసుపత్రిని రాష్ట్రం లోనే అత్యుత్తమ ఆసుపత్రిగా తీర్చి దిద్దాలని అధికారులను ఆదేశించారు.తనిఖీలో భాగంగా కలెక్టర్ ముందుగా ఎమర్జెన్సీ మెడికల్ వార్డును సందర్శించారు. అక్కడ రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఒకే పడకపై ఇద్దరు రోగులు ఉండటాన్ని గమనించి, వారికి ఎందుకు వేరు వేరు బెడ్లు ఇవ్వలేదని సిబ్బందిని ప్రశ్నించారు. ఎమర్జెన్సీ వార్డులో 24 గంటలు ఎంత మంది వైద్యులు విధులు నిర్వర్తిస్తున్నారని అడగగా, ఇద్దరు చీఫ్ మెడికల్ ఆఫీసర్లు సేవలందిస్తున్నారని అధికారులు తెలిపారు.తదుపరి ఐసీయూ విభాగాన్ని సందర్శించి రోగుల ఆరోగ్య పరిస్థితి, అందుతున్న చికిత్సపై ఆరా తీశారు. ఆర్థోపెడిక్ విభాగంలో రోజుకు ఎన్ని శస్త్రచికిత్సలు జరుగుతున్నాయని ప్రశ్నించగా, రోజుకు 3 నుంచి 5 వరకు శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నామని అధికారులు తెలిపారు. మోకాలి సంధి మార్పిడి శస్త్రచికిత్సలు జరిగాయా అని అడగగా, ఇప్పటివరకు ఒకటి మాత్రమే నిర్వహించామని వైద్యులు తెలిపారు.మరమ్మత్తులలో ఉన్న చెల్లింపు గదులను పరిశీలించిన కలెక్టర్, వినియోగంలో లేని పడకలను గదుల్లో కుప్పగా పెట్టిన దానిని గమనించి వాటిని కండెం చేసికొత్త పడకలు తెప్పించాలని సూచించారు. ఏడాది నుంచి మరమ్మత్తులు పెండింగ్‌లో ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఫ్యాన్లు, లైట్లు ఎందుకు పనిచేయడం లేదని, టాయిలెట్లు ఎన్ని మరమ్మత్తుల్లో ఉన్నాయని, నీటి నల్లాల కనెక్షన్లు ఎందుకు ఇవ్వలేదని, ఎలక్ట్రికల్ , ప్లంబింగ్ పనులు ఎందుకు పూర్తికాలేదని ప్రశ్నించారు. 18 టాయిలెట్లు మరమ్మత్తుల్లో ఉన్నాయని, నిధుల లేమి కారణంగా 32 చెల్లింపు గదుల మరమ్మత్తులు పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు తెలిపారు. వెంటనే ఎలక్ట్రికల్, ప్లంబింగ్, డ్రైనేజీ పనులను పూర్తి చేసి వచ్చే వారంలోగా చెల్లింపు గదులను వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు.ఆసుపత్రి లోని జనరల్ మెడిసిన్ కారిడార్‌లో పాడైన కుర్చీలు, చెత్తను ఎలక్ట్రికల్ గదిలో కుప్పగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్, వెంటనే వాటిని తొలగించి, ఆసుపత్రిలో ప్రతి మూల కూడా శుభ్రంగా ఉంచాలని సూచించారు.ఆసుపత్రిలో మహిళా మెడికల్ వార్డును సందర్శించిన కలెక్టర్, ఆత్మహత్యాయత్నం చేసిన రోగులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి నిర్ణయాలు తీసుకోకూడదని సూచించారు. లక్ష్మి అనే వికలాంగురాలితో మాట్లాడగా, తనకు , తన భర్తకు వికలాంగ పింఛన్ నిలిపివేశారని తెలిపింది. దీనిపై వెంటనే సంబంధిత అధికారులను చర్యలు తీసుకుని వారికి పింఛన్ పునరుద్ధరించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో ఉన్న మైత్రి ట్రాన్స్‌జెండర్ క్లినిక్‌ను సందర్శించి ట్రాన్స్‌జెండర్‌లకు అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు.ప్రసూతి విభాగం కారిడార్‌లో పావురాల విసర్జన కనిపించడంతో పైకప్పుకు నెట్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి పావురాలు లోపలికి రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రి ప్రతి మూల పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం ఆసుపత్రి వంటశాలను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం రోగులకు ఆహారం అందిస్తున్నారా అని అడిగారు. రోజూ సుమారు 450 మంది రోగులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం అందిస్తున్నామని పోషకాహార నిపుణురాలు తెలిపారు. ఆహార నాణ్యతపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని, తరచుగా ఆహార నాణ్యత పై రోగుల నుండి అభిప్రాయాలను సేకరించి సేవలను మెరుగుపరచాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఆసుపత్రి డిప్యూటి సూపరింటెండెంట్ డా. సునీల్ కుమార్, సీనియర్ వైద్యురాలు డా. మాధవి, ఇతర డాక్టర్లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవో కార్యాలయం ఆకస్మిక తనిఖీ



జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి19 (విజన్ ఆంధ్ర)జగిత్యాల జిల్లా కోరుట్ల ఆర్డీవో కార్యాలయంను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ జాతీయ రహదారి పనులకు సంబంధించిన అవార్డు కాపీలను త్వరగా ఇవ్వాలని, పెండింగ్ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తును శూన్యంగా పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని మరియు మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ ను మరింత వేగవంతం చేస్తూ అలాగే మ్యాపింగ్ లో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా, తప్పు ఎంట్రీ లు జరగకుండా ప్రతి ఓటరు మ్యాప్ అయ్యేవిధంగా ప్రతి ఇంటినుండి ఖచ్చితమైన మరియు నిర్దిష్టమైన వివరాలు సేకరించేలా అన్ని స్థాయి ల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జీవాకర్ రెడ్డి, తహసీల్దార్ లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నాగులవంచ విద్యార్థుల ప్రతిభ



చింతకాని ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర)ఖమ్మం జిల్లాస్థాయి యువజన ఉత్సవాల్లో నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ ఉత్సవాల్లో పాల్గొన్న అన్ని అంశాల్లో నాగులవంచ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి, కళాశాలకు ప్రతిష్ఠాత్మకమైన ఘనతను తెచ్చారు.ఈ వ్యాసరచనలో డి. హాసిని, పోస్టర్ పెయింటింగ్‌లో బి. ఇందు, రంగోలిలో బి. ఇందుమతి, క్విజ్‌లో ఎం. రాకేష్, జి. గణేష్, ఏ. గంగోత్రి, గ్రూప్ డాన్స్‌లో నాగవేణి, నివేదిత, అఖిల, శ్రీవిద్య, కార్తిక, వెన్నెల ప్రథమ స్థానం సాధించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్, షీల్డ్‌ను కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ బాబు బహుకరించారు. ఈ సందర్భంగా స్టూడెంట్ కౌన్సిలర్ వెంకట్ రెడ్డి నవీన్ బాబు ఎన్ఎస్ఎస్ పిఒ జి. మల్లయ్య.మాట్లాడుతూ, విద్యార్థులు కళాశాలలో క్రమశిక్షణ, సామాజిక సేవ దృక్పథాన్ని అలవాటు చేసుకున్నారని, అదేవిధంగా కళాశాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని కోరారు అదేవిధంగా, శీతాకాల ప్రత్యేక శిబిరంలో పాల్గొన్న 50 మంది విద్యార్థులకు క్యాంపు సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది.ఈకార్యక్రమంలో అధ్యాపకులు ఆళ్ల వరప్రసాద్, ఎస్.కె. అయూబ్, ఐ. కృష్ణార్జున రావు, సిహెచ్. శ్రీనివాస్ రావు, ఎం. రాంబాబు, బి. నాగేశ్వరరావు, ఎం. వీరాంజనేయులు, కే. ఐలేశ్వర్, ఉష, యశోద, వేణుగోపాల్, సాయిచరణ్, సూరా రెడ్డి పాల్గొన్నారు..

## ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా భారీ ర్యాలీ

### చర్లపల్లి గ్రామంలో శివాజీ మహరాజ్ విగ్రహ ఆవిష్కరణ



జన్నారం, ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర) : శ్రీ ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి సందర్భంగా భారీ ర్యాలీ తీసి చర్లపల్లి గ్రామంలో శివాజీ మహరాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతిని పురస్క రించుకుని గురువారంరోజున జన్నారం మండలం లోని రేండ్లగూడ గ్రామంలో వున్న రామాలయంలో నుండి హిందూ వాహిని కార్యకర్తలు, శివాజీ మహ రాజ్ అభిమానులు, ధర్మవీర్ శంబాజి మహరాజ్ వారసులు మండలకేంద్రంలో భారీ ర్యాలీ తీసి మం డలంలోని చర్లపల్లి గ్రామంవెళ్లి అక్కడ హిందూ వా హిని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా హిందూ వాహిని తెలంగాణ ప్రాంత ప్రముక్ ఆ దర్శ్ బారతీయన్, హిందూ ఉత్సవ కమిటీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు చుంచు రాజ్ కిరణ్ లు ఛత్రపతి విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం వా రు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ దేశభక్తి, పరా క్రమం, ధైర్యసాహసాలు యువతకు ఆదర్శమని ఆ యన స్వరాజ్య స్థాపన కోసం చేసిన పోరాటం చిర స్మరణీయమని కొనియాడుతూ ప్రతి ఒక్కరు ఆయ నను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్య క్రమంలో హిందూ వాహిని జిల్లా అధ్యక్షులు గణేష్ జి, ఉపాధ్యక్షులు దండవేణి శ్రీధర్, మండల అధ్య క్షులు, చెరుకు ప్రణయ్, ఉ పాధ్యక్షులు రంగు రాకేష్ గౌడ్, హిందూ ఉత్సవ కమిటీ మండల అధ్యక్షులు అత్తె రఘు, దేవేందర్, మగ్గిడి తిరుపతి, ఎరుకల రమేష్ గౌడ్, శివాజీ మండల క మిటీ అధ్యక్షులు ఒడిపల్లి రాజేష్, ఎంబడి సత్యం, కమిటీ కార్యకర్త లు గ్రామ ప్రజలు రాజకీయ నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

## అరె కటిక సంఘం అధ్వర్యంలో ఘనంగా శివాజీ జయంతి వేడుకలు మహబూబ్ నగర్



మరాఠా సామ్రాట్ చత్రపతి శివాజీ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.మహబూబ్ నగర్ జిల్లా హాన్వాడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన శివాజీ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా తహసిల్దార్ కిష్ట నాయక్ హాజరయ్యారు. ఈ కార్యక్రమం ఆరెకటిక మండల సంఘం నాయకులు నిర్వహించారు. సందర్భంగా శివాజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ. శివాజీ జయంతి వేడుకలు నిర్వహించడం యువతకు స్ఫూర్తి ఇస్తుందని తెలిపారు. హన్వాడ మండల కేంద్రంలో శివాజీ విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వపరంగా స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. మాజీ మండల ఉపాధ్యక్షులు కొండ లక్ష్మయ్య మాట్లాడుతూ .శివాజీ విగ్రహం కోసం తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. శివాజీ ని యువకులు స్ఫూర్తిగా తీసుకొని హిందూ ధర్మం పాటించాలని సూచించారు .ప్రపంచానికి హిందూ ధర్మం గురించి ప్రచారం చేసిన వ్యక్తి శివాజీ అన్నారు. ఆయన ధైర్య సాహసాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తినిస్తాయన్నారు. ఆరెకటిక సంఘం అధ్యక్షులు జమాల్పూర్ రవీందర్ మాట్లాడుతూ హిందూ ధర్మం కోసం సంస్కృతి సంప్రదాయాలను కాపాడడం కోసం శివాజీ చేసిన త్యాగం భావితరాలకు అందించాలని, ప్రతి ఒకరు పాటించాలని కోరారు. హిందూ ధర్మం పై దాడి చేసిన వ్యక్తులపైనే గొరిల్లా యుద్ధంతో దాడి చేసి ఓటమి చెందిన చోటే తిరిగి విజయం సాధించి హిందువుల ధర్మాన్ని హిందూ ధైర్యసహసాలను చూపించి శత్రువు రాజ్యాలను జయించారన్నారు. సొంత కుటుంబ సభ్యుల కుట్రపూరితంగానే ఆయన అంతం జరిగారని ఇది చరిత్ర కు తీరని మచ్చా అన్నారు. ఆయన వారసులుగా వచ్చిన శంబాజీని కూడా మతోన్మాద రాజులు కుట్రలతో అదుపులోకి తీసుకుని అంతం చేసిన ఆయన సతీమణి కూడా వారి మతంమోద ఆజ్ఞలను ధిక్కరించి వారిపై తిరుగుబాటు చేసి పోగొట్టుకున్న రాజ్యాన్ని తిరిగి సాధించుకున్నారన్నారు. నాటి నుంచి నేటి వరకు హిందూ ధర్మం గురించి ఆ కుటుంబం ఇప్పటికీ పాటుపడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వేముల కృష్ణయ్య మాజీ ఎంపిటిసి నాగయ్య, బిజెపి మండల అధ్యక్షులు లింగయ్య ,టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు మాధవులు టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఖాసిం, నెత్తి కొప్పుల శ్రీనివాసులు, ఆరెకటిక సంఘం నాయకులు నరేష్ ,టంకర నరేష్ ,నారంజి మహేందర్,బాల ప్రసాద్, నరేందర్ నర్సింలు ,మహబూబ్, నరేష్, రాజేందర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర)ఫిబ్రవరి 25 నుండి మార్చి18 వరకు ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని 66 పరీక్ష కేంద్రాలలో నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు సెక్షన్ 163 దీబీూా యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించనునట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## నాన్యత డొల్లలక్షలు గుల్ల

### మున్నాల ముచ్చటేనా ఈ బీటి రోడ్డు

**నాన్యత లేని నాసిరకంతో నిర్మించిన తార్రోడ్డు కనుకే గుంతలమయం అయ్యింది ఖీ మూడు నెలలు కూడా కాలేదు అప్పుడే కంకర తెలడం మొదలైంది....**

**నెలలు గడుస్తున్నా సైడ్ బర్మ్స్ నింపని కాంట్రాక్టర్....**



సిద్దిపేట పిబ్రవరి (విజన్ ఆంధ్ర) :గ్రామీణ ప్రాంతా ల్లోహాహారం ాదారుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎమ్ ఆర్ ఆర్హాహానిధులను మంజూరు చేసి రవాణా వ్యవస్థను మెరుగు పరచాలని చూస్తుంటే కాంట్రాక్టర్ మాత్రం కాసులకు కక్కుర్తి పడి నాసిరకం రోడ్లను పోసి చేతులు దులుపుకున్నాడు. ఇదంతా ఎక్కడో కాదు సిద్దిపేట జిల్లా గజ్వేల్హాహానియోజకవర్గంలోని కొండపాక, కుకునూర్ పల్లిహాహామండలాల్ల పరిధిలో ఉన్న జప్తి నాచారం, తిప్పారం గ్రామాలకు (మీనింగ్- మెంటానేన్స్ ఆఫ్ రూరల్ ) రోడ్ల పనులను అభివృద్ధిలోకి తేవడానికి,ఎనిమిది లక్షల రూపాయల నిధులతో జప్తి నాచారం నుండి కొండపాక వరకు, పది లక్షల రూపాయలహాహానిధులతో కుకునూర్ పల్లి నుండి తిప్పారం వరకు ఎమ్ ఆర్ ఆర్ నిధులను మంజూరు చేసి (జె ఎస్ ఆర్ ) కంపనికి కాంట్రాక్టర్ కు అప్పగిస్తే వారు నాన్యత ప్రమాణాలు పాటించకుండా తార్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టిహాహాసైడ్ బర్మ్స్ ను నింపకుండానే బిల్లులను చేజిక్కించుకున్నాడు అంటు ఆయన గ్రామస్థుల ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. సైడ్ బర్మ్స్ నింపకపోవడంతో అక్కడక్కడా తరచూ ప్రమాదలు జరగడమేకాకుండా రోడంత గుంతలమయమై మూడు నెల్లకే ఛిద్రమైపోయింది. ఇది అధికారుల పర్యవేక్షణ లోపమా లేకహాహాకాంట్రాక్టర్ కక్కుర్థో తెలువది కాని దీచక్ర వాహన దారులైతే ప్రాణాలు అరిచేతులో పెట్టుకొని వెళ్లవలసిన దుస్థితి ఏర్పడింది. ఏదేమైనా అధికారులు స్పందించి సైడ్ బర్మ్స్ పనులను పూర్తిగావిచే విదంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు ప్రజలు.

## సుల్తాన్ చంద్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నగదు, బహుమతి ప్రధానం..



కోరుట్ల ఆర్సీ ఫిబ్రవరి19 (విజన్ ఆంధ్ర)కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోరుట్లలో పేద విద్యార్థులు, అనాధ పిల్లలకు సుల్తాన్ చాంద్ ట్రస్ట్ న్యూఢిల్లీ వారు మంజూరు చేసిన నగదు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమం లో ప్రతిభ పరీక్షలో విజేతలు అయినటువంటి వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాల విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.సందీప్ మాట్లాడుతూ విద్యార్థులకు నగదు బహుమతి ప్రదానం చేసిన సుల్తాన్ చంద్ ట్రస్ట్ వారికి ధన్యవాదాలు తెలిపారు. కళాశాల ప్రణాళిక, అభివృద్ధి సభ్యులు వివిధ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ , విద్యార్థులు,ఉపాధ్యాయలు బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## భారత నావికా దళంలో అగ్నివీర్ ఉద్యోగాల దరఖాస్తులకు అవకాశం

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్, ఫిబ్రవరి 19,(విజన్ ఆంధ్రా); దేశసేవ చేయాలనుకునే యువతకు భారత నావికా దళంలో చేరేందుకు అగ్నివీర్ నియామకాలు మంచి అవకాశమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అగ్నివీర్ వాయు ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీ - 2026 కింద, పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైందన్నారు. కావున అర్హులైన యువత ఎటువంటి ఆన్ లైన్ దరఖాస్తుల చేసుకోకుండానే, నేరుగా ఈ రిక్యూట్మెంట్ ర్యాలీలో పాల్గొనవచ్చు అని అన్నారు. ఈ రిక్రూట్మెంట్ ర్యాలీలో పాల్గొనే వారు, అన్ని ధృవీకరణ, విద్యార్హత పత్రాల ఒరిజినల్ కాపీలతో పాటు, ఆరు సెట్ల జిరాక్స్ కాపీలు, పది పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు వెంట తీసుకెళ్లాలి అని సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరులో గల ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లో మహిళా అభ్యర్థులకు మార్చి తొమ్మిదో తేదీన, అలాగే.. పదిహేనో తేదీన పురుష అభ్యర్థులకు ఎంపిక నిర్వహిస్తారు అని వివరించారు. అర్హతలు, మరిన్ని స్పష్టమైన వివరాలకై అధికారిక వెబ్సైట్ https://agnipathpayu.cdac.in ను సందర్శించాలని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లా యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19,(విజన్ ఆంధ్ర)విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈ క్రమంలో చేపట్టిన భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బెల్లంపల్లి పట్టణంలోని రామ్ నగర్ ప్రాంతంలో చేపట్టిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులను సందర్శించి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను సందర్శించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా విద్యార్థులకు ఒకే చోట సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో పనులు వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ తో రహస్య ఒప్పందం పెట్టుకుని కాంగ్రెస్ పై నిందలా

**డైవర్ట్ పాలిటిక్స్,డ్రామా పాలిటిక్స్ బండికి వెన్నతో పెట్టిన విద్య**

**ఇండిపెండెంట్ లకు ఆగమేఘాల మీద కండువాలు కప్పింది మీరే కదా**

**బీజేపీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజలు ఎక్కడికక్కడ నిలదీయాలి**


**విలేకరుల సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్**



కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 (విజన్ ఆంధ్ర)డైవర్ట్ పాలిటిక్స్,డ్రామా పాలిటిక్స్ కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు వెన్న తో పెట్టిన విద్య అని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ మరియు నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు మల్లికార్జున రాజేందర్,గంట శ్రీనివాస్,వరాల నర్సింగం,పర్వతం మల్లేశం,కాంతాల జగన్ రెడ్డి లతో కలిసి ఆర్ అయిండ్ బి గెస్ట్ హౌజ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ బీఆర్ఎస్ తో రహస్య ఒప్పందం చేసుకొని ప్రజల దృష్టి మళ్లించడానికి కాంగ్రెస్ పార్టీ పై బురుద జల్లే ప్రయత్నం చేస్తున్నారని మా సందాన మేము కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లతో క్యాంపు పెట్టుకుంటే ఆగమేఘాల మీద ఇండిపెండెంట్ లకు బీజేపీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీని బదనాం చేసే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని నరేందర్ రెడ్డి విమర్శించారు. కరీంనగర్ ప్రజలు బీజేపీ ఎంపి ని బీజేపీ ఎమ్మెల్సీని బీజేపీ మేయర్ ను గెలిపించారని ఇప్పటివరకు బండి సంజయ్ కుమార్ కరీంనగర్ ప్రజలకు చేసిందేమీ లేదని ఇప్పటికైనా మొన్న కేంద్ర ప్రభుత్వం ద్వారా చేస్తామని అనేక హామీలు ఇచ్చారని వాటన్నిటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా చిత్తశుద్ధితో పని చేస్తుందని అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు పరస్తుందని ఇంకా మిగిలిపోయిన పథకాలు అమలు చేస్తామని అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని మీ చిత్తశుద్ధిని ప్రదర్శించమని నరేందర్ రెడ్డి కోరారు.ఇప్పటికైనా విజ్ఞులైన ప్రజలు బీజేపీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోతే ఎక్కడికక్కడ నిలదీయాలని పిలుపునిచ్చారు.ఈ విలేకరుల సమావేశంలో ఎండి చాంద్,ఎండి లయక్,ముల్కల కవిత,జ్యోతిరెడ్డి,వీర దేవేందర్,బషీర్,ఖారీ,కీర్తి కుమార్,హనీఫ్,ఫజల్,జమీల్,యోనా,నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ ప్రాజెక్టులపై సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష

### గడువులోగా ఎయిర్పోర్ట్, ఇండస్ట్రియల్ పార్క్ పనులు పూర్తి చేయాలి: వికాస్ రాజ్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి దిశానిర్దేశం చేసే ప్రతిష్టాత్మక ప్రాజెక్టులైన ఎయిర్పోర్ట్, ఇండస్ట్రియల్ పార్క్ పురోగతిపై రాష్ట్ర సచివాలయంలో గురువారం ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం జరిగింది. రవాణా, రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రాజెక్టుల ప్రస్తుత స్థితి, తదుపరి కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. పార్లమెంట్ సభ్యుడు జి. నగేష్, శాసనసభ్యుడు పాయల్ శంకర్ ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. ఈ రెండు ప్రాజెక్టులు జిల్లా అభివృద్ధికి తోడ్పడటమే కాకుండా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాయని వారు పేర్కొన్నారు. సమావేశంలో ఉన్నతాధికారులు శ్రీనివాసరాజ్, భరత్ రెడ్డి ప్రాజెక్టులకు సంబంధించిన సాంకేతిక అంశాలు, పరిపాలనా అనుమతుల పురోగతిని వివరించారు ఈ సందర్భంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ మాట్లాడుతూ, ఆదిలాబాద్ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. భూసేకరణ పారదర్శకంగా, రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా పూర్తి చేయాలని సూచించారు. రెవెన్యూ, పరిశ్రమలు, విమానయాన శాఖల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయాలని ఆదేశించారు. ఆదిలాబాద్ ఎయిర్పోర్ట్, ఇండస్ట్రియల్ పార్క్ కార్యరూపం దాల్చితే ఉత్తర తెలంగాణలో పారిశ్రామిక విప్లవానికి నాంది పడుతుందని, రవాణా వ్యవస్థ మెరుగుపడితే అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే అవకాశముందని వికాస్ రాజ్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో భూసేకరణ, పరిహారం పంపిణీ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, ప్రభుత్వ ఆదేశాల మేరకు పనులను వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాడిని వదిలేసిన రాకేష్ రెడ్డి

నిజామాబాద్, ఫిబ్రవరి 19,: నిజామాబాద్ జిల్లా ఆర్మూర్లో.. బీజేపీకి పట్టుంది. కాషాయం కంచుకోటల్లో.. ఆర్మూర్ పట్టణం ఒకటని నమ్ముతారు ఆ పార్టీ పెద్దలు. అందుకు తగ్గట్టే గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి 18వేల మెజార్టీతో గెలిచారు. అలాగే? లోక్సభ ఎన్నికల్లోనూ.. ఆర్మూర్ టౌన్లో ఆ పార్టీకి చెప్పుకోతగ్గ ఓట్లు పడ్డాయి. పటిష్టమైన క్యాడర్, బలమైన సంఘ్ పరివార్ నేతలు ఉండటం ఇక్కడ మనకు ప్లస్ అంటూ లెక్కలేసుకుంటూ ఉంటారు కమలం లీడర్స్. అందుకే మున్సిపల్ ఎన్నికల్లో.. ఆర్మూర్ పీఠం మనదేనని గట్టిగా నమ్మారు. బయట కూడా ఈ టౌన్ బీజేపీదే అనేలా.. టాక్ నడిచింది. కానీ? తీరా చూస్తే?. యాంటీ క్లైమాక్స్ కనిపించింది. ఫలితాలు తలకిందులై ఆ పార్టీకి ఊహించని షాక్ ఇచ్చాయి. స్థానికంగా బీజేపీ ఎమ్మెల్యే ప్రాతినిథ్యం వహిస్తున్నప్పటికీ.. కేవలం 8 వార్డులనే గెల్చుకోవడం ఏంటో అర్ధంగాక పార్టీ నాయకులు తలలు పట్టుకుంటున్నారట. అసలు ఎక్కడ తేడా కొట్టిందంటూ ఎవరికి వారు ఆరా తీయడం మొదలుపెట్టారు. ఈ మున్సిపాలిటీలో 36 వార్డులు ఉండగా.. 19 చోట్ల గెలిచి ఛైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. కానీ? అంత హైప్ ఉన్న బీజేపీ మాత్రం సింగిల్ డిజిట్కే పరిమితమై కొత్త సందేహాలకు లేవనెత్తిందంటున్నారు పరిశీలకులు. ఇక్కడ బీఆర్ఎస్ ఐదు, స్వతంత్రులు ముగ్గురు గెలవగా.. ఎంఐఎం అభ్యర్థి ఒక చోట విజయం సాధించారు. గెలుపు మాదేనని ధీమాగా ఉన్న బీజేపీ కేడర్ ఫలితాల షాక్ నుచి ఇంకా కోలుకోలేకపోతోందట. దీంతో అట్టర్ ఫ్లాప్ షోకు.. కారణం ఎవరన్న చర్చ పార్టీలో జోరుగా జరుగుతోంది.ఆర్మూర్ ఫలితాలపై విశ్లేషణ చేస్తామని పార్టీ ఎంపీ సైతం అనడం, లోకల్ కేడర్కు ఎంపీ అర్వింద్ క్షమాపణ చెప్పడం లాంటి పరిణామాల్ని చూస్తుంటే?. ఇదేం యాదృచ్చికంగా జరిగింది కాదన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయంటున్నారు కొందరు. పట్టణంలో బలమైన క్యాడర్ ఉండటం, స్థానికంగా పార్టీ ఎమ్మెల్యే ఉండటం లాంటి బలమైన కారణాలు చాలానే కనిపిస్తున్నా? గెలుపునకు బదులు సింగిల్ డిజిట్కే పరిమితం కావడం వెనకున్న కథల్ని వెలికితీసే పనిలో పార్టీ పెద్దలున్నట్టు సమాచారం. ఆల్రెడీ రంగంలోకి దిగి విశ్లేషణలు మొదలుపెట్టినట్టు సమాచారం. సీనియర్ లీడర్స్ మధ్య అంతర్గత విబేధాలు, పట్టణంలో ముఖ్య నేతలు పోటీకి దూరంగా ఉండాల్సిన పరిస్థితి ఎందుకొచ్చింది..? ఎలక్షన్ టైంలో సీనియర్స్ ఇళ్ళకే ఎందుకు పరిమితం కావాల్సి వచ్చింది లాంటి అనేక అంశాలపై చర్చ జరుగుతోందట. వాటన్నిటికీ మించి కాంగ్రెస్ మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా ప్రచారంలో ఉన్న నాయకుడు పోటీ చేసిన వార్డులో బీజేపీ తన అభ్యర్థిని ఎందుకు నిలపలేదన్నది బిగ్ క్వశ్చన్.ఈ విషయంలో తెర వెనుక ఏం జరిగిందంటూ?. అన్ని అంశాలపై పార్టీ బాధ్యులు ఆరా తీస్తున్నట్టు సమాచారం. ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మాట తీరు, వాడే భాష సైతం ఫలితాలపై ప్రభావం చూపిందనే చర్చ ఉంది. ఆయన దూకుడు తత్వం అసెంబ్లీ ఎన్నికల్లో సక్సెస్కు కారణం కాగా.. మున్సిపల్ ఎన్నికలకు వచ్చేసరికి అదే మైనస్ అయిందన్న మాటలు సైతం వినిపిస్తున్నాయి ఆర్మూర్లో. ఎమ్మెల్యే వైఖరి పార్టీని కూడా బలహీనపరుస్తోందని అంటున్నారు. సాధారణంగా?.ఎన్నిక ఏదైనా దగ్గరుండి పర్యవేక్షించే ఎంపీ అర్వింద్.. ఆర్మూర్ మున్సిపాలిటీని ఎమ్మెల్యేకే వదిలేశారట. ఆయన పర్యవేక్షణ లేకపోవడం కూడా మెరుగైన ఫలితాలు రాకపోవడానికి ఓ కారణంగా చర్చ జరుగుతోంది. అందుకే? రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పర్యవేక్షణ బాధ్యతను ఎంపీనే తీసుకోవాలన్న డిమాండ్ పెరుగుతోంది. ఆర్మూర్ ఫలితాల్లో లెక్క ఎక్కడ తప్పిందో?.అది కాకతాళీయమా లేక కావాలనే జరిగిందా? తెర వెనక సంగతులేంటో? పార్టీ పెద్దలు తేల్చాలన్న డిమాండ్ గట్టిగా వినిపిస్తోంది.

## వస్త్రాల సమర్పణ మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అందజేత

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 18 యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో అమ్మవారి కళ్యాణోత్సవం సందర్భంగా సమర్పించేందుకు పోచంపల్లి పట్టు చీరలను పద్మశాలి వృత్తిదారులు గత నెల రోజులుగా నిష్ఠా నియమాలతో ప్రత్యేక మగ్గాలపై నేసి సిద్ధం చేశారు. బుధవారం భూదాన్ పోచంపల్లి పద్మశాలి మహాజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక మార్కండేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మేళతాళాల నడుమ ఊరేగింపుగా పట్టు వస్త్రాలను యాదాద్రి దేవాలయం ఈవో భాస్కరరావుకు మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు పట్టు వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మహాజన సంఘం ఉపాధ్యక్షులు భోగ నరసింహ, అంకం మురళి, ప్రధాన కార్యదర్శి భారతరత్నం, సహాయ కార్యదర్శి కడివేరు చంద్రమౌళి, సభ్యులు గంజి అంజయ్య, కర్నాటి అంజమ్మ, గుండు పాండు, సురపల్లి రవీందర్, మార్కండేయ స్వామి దేవాలయం మాజీ అధ్యక్షుడు బడుగు చండికేశ్వర్, యాదాద్రి భువనగిరి జిల్లా ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ జిల్లా అధ్యక్షుడు భోగ చంద్రశేఖర్, పద్మశాలి కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, ప్రధాన కార్యదర్శి అంకం యాదగిరి, సహాయ కార్యదర్శి గుర్రం కృష్ణ, కోశాధికారి ఇంజమూరి యాదగిరి, మాజీ కోశాధికారి మంగళపల్లి రాజ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులు పూర్తి చేయాలి మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



మల్కాజిగిరి ,ఫిబ్రవరి 19,(విజన్ ఆంధ్ర): అల్వాల్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని,పెండింగ్ పనులు పూర్తి చేయాలని మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి కోరారు. గురువారం ఆమె, మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ , ఎస్ ఈ లక్ష్మణ్ లను కలిశారు. ఈ సందర్భంగా గత స్టాండింగ్ కమిటీ సమావేశం లో మంజూరైన బాక్స్ డ్రెయిన్ పనులు, వీధిలైట్లు, సీసీ రోడ్డు పనులు, ఫాగింగ్, రాజీవ్ వీకర్ సెక్షన్ కాలనీలో ల కమ్యూనిటీ హాల్ పనులకు సంబంధించిన పలు పెండింగ్ పనులు పూర్తి చేయాలని కోరారు.

## అక్రమ కేసుల ద్వారా ప్రజా తీర్పును కాలరాయలేరు: హరీశ్ రావు



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19, (విజన్ ఆంధ్ర) కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసుల ద్వారా ప్రజా తీర్పును కాలరాస్తోందని మాజీ మంత్రి హరీశ్ రావు... ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో మండిపడ్డారు. రాష్ట్రంలో పట్టపగలే రాజ్యాంగం ఖూనీ జరుగుతుంటే గాంధేయవాదిగా చెప్పే కాంగ్రెస్ రాష్ట్ర ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, రాజ్యాంగం గురించి చెప్పే రాహుల్ గాంధీ ఎందుకు స్పందించడం లేదన్నారు. క్యాతన్పల్లిలో ఓటర్ల తీర్పును కాదని పోలీసు లాఠీని నమ్ముకొని మంత్రి వివేక్ రాజకీయం నడుపుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు హరీశ్ రావుఅన్యాయంగా మాజీ మీూా బాల్క సుమన్ను అరెస్టు చేశారని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. అదిలాబాద్ జైలులో ఉన్న సుమన్ను కలిసిన ఆయన మీడియాతో మాట్లాడారు. క్యాతన్పల్లిలో దీ=ాకు స్పష్టమైన మెజార్టీ వచ్చినా పారదర్శకంగా ఎన్నిక నిర్వహించకుండా కాంగ్రెస్ అడ్డుకుంటోందని ఆరోపించారు. ప్రజా తీర్పును ప్రభుత్వం పట్టించుకోకుండా వాయిదా వేస్తుందని, మహిళా కౌన్సిలర్లపై కాంగ్రెస్ నేతలు అనుచితంగా ప్రవర్తించారని మండిపడ్డారు.

## వన్నారం గ్రామం లో త్వరలో ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు చేస్తాం

**-ఛత్రపతి శివాజీ జయంతి నిర్వాహకులు**



కొత్తపల్లి మండలం 19: వన్నారం గ్రామంలో హోటల్ సర్కిల్ వద్ద జరిగిన శివాజీ జయంతి వేడుకలను గ్రామ సర్పంచ్ గుంట ఓదెలు, ఉప సర్పంచ్ బండారి లక్ష్మణ్ లు పూల మాల వేసి ఘనంగా వేడుకలు చేశారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ జయంతి కార్యక్రమం నిర్వాహకులు మాట్లాడుతూ... వన్నారం గ్రామం లోని హోటల్ సర్కిల్ వద్ద ఛత్రపతి శివాజీ విగ్రహం త్వరలో ఏర్పాటు చేసి హోటల్ సర్కిల్ ని ఛత్రపతి శివాజీ సర్కిల్ గా చేస్తామని తెలిపారు. అదేవిధంగా ఛత్రపతి శివాజీ జీవితన్ని ప్రతి యువకుడు ఆదర్శంగా తీసుకోవాలని తల్లిని, మహిళలను గౌరవించాలని,దేశానికి హాని చేసే తీవ్రవాధులను గుర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో కొండ్రా శ్రీనివాస్, గుంట అశోక్, వరాల శ్రీనివాస్, శేవాళ్ళ అక్షయ్, బత్తిని సాయికృష్ణ, బత్తిని జనార్ధన్ గౌడ్, కొక్కుల శ్రీనివాస్, సుధాగోని శంకరయ్య, దర్శనలా రామ్మూర్తి, వరాల అనిల్, కొత్తూరి చంద్ర శేఖర్, శివరామ కృష్ణ శాస్త్రి,జాడి వంశీ, పూసల రాము, గుంట సంజీవ్,గోళ్ళే వినయ్, వేముండ్ల రాజకుమార్, సుంచు రాజుకుమార్,కొండ్రా తరుణ్, పులి అక్షయ్,తదితరులు పాల్గొన్నారు

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.